సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మాప్రత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 134 వెల : 4 మంగళవారం 29 ఏప్రిల్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## రేవంత్ రెడ్డితో కొత్త సిఎస్ మర్యాదపూర్వక భేటి

**హైదరాబాద్:** హైదరాబాద్ -తెలంగాణ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కె. రామకృష్ణ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నేడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయనకు రేవంత్ పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు%ా% కాగా, ప్రస్తుత సిఎస్ శాంతికుమారి ఈ నెల 30వ తేదిన పదవీ విరమణ చేయనున్నారు.. ఆమె స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం రామ కృష్ణారావును చీఫ్ సెక్రటరీగా నియమించింది.. ఆయన వచ్చే నెల ఒకటో తేదిన పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు..



## పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ

☛ రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది.

వివరాలు 2లో

●అక్కసు వెళ్లగక్కేలా కెసిఆర్ ఎల్కతుర్తి ప్రసంగం ●ఎమ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ●నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి జానారెడ్డి నివాసంలో సిఎం రేవంత్ చర్చలు



### నేను సిఎం అయిన రెండోరోజే

# గుండెపగిలిన కెసిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్28:**

తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళు పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ

వివరాలు 2లో

### కాశ్మీర్‌లో కొనసాగుతున్న

## ఉగ్రవాదుల వేట

☛నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
☛దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
☛ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్



**శ్రీనగర్,ఏప్రిల్ 28:** ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్ర మిత కాశ్మీర్‌లో ఉగ్ర స్థావరాలను, పాక్ తరలి స్తోందని సమాచారం అందుతోంది. ఇక పహ ల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయ గా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి

వివరాలు 2లో

### పహల్గాం దాడి నేపథ్యంలో

## కాంగ్రెస్ మార్గదర్శకాలు

●పార్టీ లైన్ దాటి మాట్లాడ వద్దని నేతలకు సూచన



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:**

పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో విపక్ష కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతోన్నాయి. ఆ నాయకుల వ్యాఖ్యల కారణంగా.. ఆ పార్టీ తీవ్ర విమర్శల ఎదుర్కొవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పందించింది. పార్టీ మార్గదర్శకాలను కట్టుబడి ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అందుకు భిన్నంగా వ్యాఖ్యలు చేయవద్దంటూ పార్టీ నేతలకు

వివరాలు 2లో

## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

●పైసా ఖర్చు లేకుండా రైతులకు సాయం
●భూభారతి సదస్సులో మంత్రి పొంగులేటి



**భద్రాచలం,ఏప్రిల్28:** ఆనాటి ధరణితో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూ భారతితో పరిష్కారం దక్కుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం - 2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్కాచెల్లెళ్లుగా జీవిస్తుంటే మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డ మాట వాస్తవం అని అన్నారు. దాని వల్ల గత ఎన్నికల్లో

వివరాలు 2లో



### రేవంత్‌కు కెసిఆర్

## అండదండలు

- ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్28** :రేవంత్‌కు కెసిఆర్ అండదండలు ఉన్నాయని, రేవంత్ ఐదేళ్లు కొనసాగాలని అనడమే నిదర్శనం అని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు చేశారు. ఇద్దరి మధ్య అవగాహన ఉందని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. ఉరితీసిన తప్పులేదని మాజీ సీఎం కేసీఆర్ మాట్లాడినా.. రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

### తెలంగాణ ఇచ్చిన సోనియాను

## దేవత అనలేదా..?

●తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు
●అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించిన కెసిఆర్
●కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్,కోమటిరెడ్డి



**నల్గొండ,ఏప్రిల్28:** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## గ్రూప్-1 స్టేపై టీజీపీఎస్సీ అప్పీల్

**హైదరాబాద్,ఏప్రిల్28:** గ్రూప్-1 అభ్యర్థుల నియామకంపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో అంశంపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 పరీక్షపై టీజీపీఎస్సీ అప్పీల్ దాఖలు చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. హైకోర్టు ఉత్తర్వులతో తెలంగాణలో గ్రూప్ 1న నియామకాలు సందిగ్ధంలో పడ్డాయి. గ్రూప్1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. 19మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యోగ అభ్యర్థి పరీక్షల్లో అక్రమాలపై హైకోర్టును ఆశ్రయించారు. రెండు సెంటర్లలో పరీక్షలు రాసిన వారే ఎక్కువగా ఎంపిక కావడంపై 20మంది అభ్యర్థులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు అర్హత సాధించిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరపాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించింది. వారికి నియామక పత్రాలను మాత్రం తుది తీర్పు తర్వాత అందించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై టీ-జీపీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది.

## పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ

(మొదటి పేజీ తరువాయి)

భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## పహల్గాం దాడి నేపథ్యంలో కాంగ్రెస్ మార్గదర్శకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని నేతలకు స్పష్టం చేసింది. అంతేకానీ.. ఎవరి నిర్ణయాలు వారు బాహాటంగా చెప్పకూడదని సూచించింది. పహల్గాం దాడి ఘటనపై భవిష్యత్తులో పార్టీ చేసే ప్రకటనకు నిబద్ధతో కట్టు-బడి ఉండాలని నాయకులను ఆదేశించింది. ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఐదు నుంచి ఆరుగురు తీవ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ ఉగ్రదాడితో దేశం యావత్తు ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు ఉప్పు నిప్పుగా మారాయి. పాకిస్తాన్‌తో యుద్ధం అవసరం లేదని, దీనికి బదులుగా భద్రతా వ్యవస్థను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కోరారు. ఈ వాఖ్యలు వివాదానికి దారి తీశాయి. దీంతో ఆయన స్పందించారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆరోపించారు. అనివార్యమైతే..పాకిస్థాన్‌పై భారత్ యుద్ధం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు.

## రేవంత్‌కు కెసిఆర్ అండదండలు

(మొదటి పేజీ తరువాయి)

ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనిప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి కేసీఆర్ వెన్నంటి ఉన్నారని స్పష్టం అవుతుందని.. రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సపోర్ట్ చేస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు.. 5 సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగాలని కేసీఆర్ అంటున్నారని.. అంటే ఆ రెండు పార్టీలు ఒకటే నని స్పష్టం అవుతుందన్నారు. వరంగల్ రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత స్పందించారు. కేసీఆర్ సభ కొండంత రాగం తీసి దిక్కుమాలిన పాట పాడినట్టుగా ఉందని విమర్శించారు. తెలంగాణ విధ్వంసానికి కారణం కేసీఆర్ అన్నారు. సభకోసం రూ.150 కోట్లు ఖర్చు చేసి కనీసం లక్ష మందిని కూడా జమ చేయలేక పోయారని ఆరోపించారు. సభ అట్టర్ ఫ్లాప్ అయింది. తెలంగాణ కు కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చింది కేసీఆర్ నీకు తెలియదా? అన్ని తెలిసి 11 రూపాయలు కూడా ఇవ్వలేదని పచ్చి అబద్ధాలు ఆడుతున్నారు. మీరు పాలివ్వలేదని తెలిసే మిమ్మల్ని ప్రజలు ఓడించారు. మావోయిస్టులను చర్చలకు పిలువలేదు కేసీఆర్... మీ ప్రభుత్వంలో ఎన్కౌంటర్ లు

## నేను సిఎం అయిన రెండోరోజే గుండెపగిలిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు. 'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

(మొదటి పేజీ తరువాయి)

అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్‌వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుద్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచి వెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

## ధరణి కష్టాలకు భూభారతితో చెల్లు

(మొదటి పేజీ తరువాయి)

ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని భూ భారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5 లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కరించామని అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తహశీల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తారని అన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని అన్నారు. గిరిజన ప్రాంతంలో 1/70 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ- గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేట శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి రోహిత్ రాజ్, తెలుపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్‌డిఒ మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత తదితరులు పాల్గొన్నారు. పటిష్టమైన భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తయారు చేసిందని, రైతులను ఇబ్బంది పెట్టకుండా సక్రమంగా అమలు చేసే బాధ్యత అధికారులదేనని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి అధికారి కూడా రైతు కుటుంబం నుంచే వచ్చినవారే ఉంటారు. వారి కష్టాలు తెలుసు కాబట్టి వాళ్లను ఇబ్బంది పెట్టకుండా సమస్య పరిష్కరించాలి. ఈ ప్రభుత్వం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టు-కుంది. తొలి విడతలో అత్యంత పేదవారికి ప్రాధాన్యత ఇస్తున్నాం. విడతల వారీగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు.


## తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా..?

(మొదటి పేజీ తరువాయి)

అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్ధం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్‌ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్‌ఆర్‌ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థం తగ్గింది. ఎస్‌ఆర్‌ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమీషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు

## అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

- నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పనిచేయాలి
- అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క స్పష్టీకరణ



**హైదరాబాద్,ఏప్రిల్28** మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశిరచుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశిరచుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టు-కున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత పక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు- చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటు-ంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, మరింత రుచి కరంగా మార్చేందుకు ఎన్‌ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ- వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ-, చిరుధాన్యాల పట్టీ-లు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు-చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు- చేస్తున్నాం.

## చరిత్రలో నిలిచిపోయ్యేలా బిఆర్ఎస్ రజతోత్సవ సభ

**రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ఏప్రిల్ 28 :** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కుంభమేళ తరహాలో జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ సభ చరిత్ర లో నిలిచిపోతుందని సభను విజయవంతం చేసినవారందరికి కృతజ్ఞతలు రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా కేసీఆర్ వెంట ఉన్నారని, మొన్నటి ఎన్నికల్లో మోసపోయామని , నిన్న ఎల్కతుర్తిలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ నిరూపించిందన్నారు. రామగుండం నియోజకవర్గం ఒక ఉద్యమాల పురిటిగడ్డగా పేరొందిందని, ఉద్యమ సమయంలో ఏ పిలుపిచ్చిన ప్రభంజనంలా తరలివచ్చిన ప్రజానీకం నిన్నటి రజతోత్సవ సభకు 5 వేల మంది జనం ఈ ప్రాంతం నుండి తరలివచ్చి విజయవంతం చేసినందుకు, వారిని సభకు తరలించడంలో కష్టించిన మాజీ ప్రజా ప్రతినిధులకు, గులాబీ సైనికులకు కృతజ్ఞతలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగురవేసే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడగడానికి వస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీసి అడగాలన్నారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజే కేసీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పుచేసామన్న భావనలో తెలంగాణ ప్రజానీకం ఉందని, మళ్ళీ కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.. ఈ విలేఖరుల సమావేశం లో నాయకులు నడిపెల్లి మురళీ ధర్ రావు,గోపు ఐలయ్య యాదవ్, శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కృష్ణవేణి, రవీందర్, సంధ్యారెడ్డి, శ్రీనివాస్, మారుతి, అచ్చే వేణు, దేవరాజు, తిరుపతి, శ్రీనివాస్, వెంకన్న , వెంకటేష్ ,ఓదేలు పాల్గొన్నారు.

## జనయేత్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పహల్ గామ్ మృతులకు ఘన నివాళి

**మిర్యాలగూడ 28 ఏప్రిల్,( న్యూస్ : 9 )** కాశ్మీర్ లో జరిగిన పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసనగా మృతులకు నివాళులు అర్పించిన జనయేత్రి ఫౌండేషన్, టెర్రరిస్టుల దాడిలో మృతి చెందిన భారతీయులకు ఘన నివాళులు అర్పిస్తూ నిరసన కార్యక్రమాన్ని సోమవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఉదయం 6 గంటలకు చైతన్య నగర్ లోని చౌదరి ఫంక్షన్ హాల్ లో జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగింది. ఈ కార్యక్రమంలో పతంజలి నిత్య యోగా సభ్యుల భాగస్వామ్యంతో జాతీయ జెండాలను చేతబూని,భారత్ మాతకి జై అనే నినాదాలతో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నిర్మాత సామాజిక వేత్త డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ పర్యాటకలపై దాడికి దిగి నిరాయుదువులైన వారిని హతమార్చడం పిరికిపంద చర్యని దమ్ముంటే పాకిస్తాన్ టెర్రరిస్టులు మరియు సైన్యం నేరుగా భారత్ తో ప్రత్యక్ష యుద్ధం



చేయాలని,అమాయకుల ప్రాణాలు తీయడం అల్లా కూడా క్షమించదని అలాగే అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ చెబుతుందని తెలియజేస్తూ ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయులమైన రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న జనయేత్రీ ఫౌండేషన్ సైనికులు భారత ప్రభుత్వం తీసుకునే ఏ కఠినమైన నిర్ణయానికి మేము మద్దతుగా నిలుస్తామని, అవసరమైతే పాకిస్తాన్ తో యుద్ధానికి సైతం వెనకాడబోమని, తాము ప్రాణ త్యాగాలకైనా వెనకాడ బోమని అన్నారు. భారత మాత ముద్దు బిడ్డలమైన మా హిందూ,ముస్లిం సోదరులు అలాగే జనేయత్రి సభ్యులు ఈ దేశం కోసం,ఈ మట్టి కోసం తమ ప్రాణాలను అర్పించడానికైనా సిద్ధమని తెలియజేస్తూ... అలాంటిది కేవలం మతాల కోసం,కులాల కోసం ఇలాంటి చర్యలకు దిగటం సరి కాదని తీవ్రంగా విమర్శిస్తూ భారత్ మాతాకీ జై.. భారత్ మాతాకీ జై జై.. అనే నినాదాలతో నినాదించారు. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు అహ్మద్,జిల్లా సెక్రెటరీ తాజ్ బాబా,మరియు జనయేత్రీ ఫౌండేషన్ కుటుంబ సభ్యులు అమీర్ అలీ,హుస్సేన్, ప్రవీణ్, శ్రీనివాస్, యాదగిరి,మన్సూర్అలీ,పోల సందీప్, షాహీర్,జాకీర్, కొత్తపలి సైదులు, నాగేందర్,సుజాత,జ్యోతి, రమ ,అలివేలు, కుమారి, బిబి,వరలక్ష్మి,మదీహా,పద్మ,అఖిల్ తో పాటుగా పాల్గొన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో అగ్ని ప్రమాదం.

**ప్రమాద సమయం తెల్లవారుజామున కావడంతో తప్పిన పెను ప్రాణ ముప్పు**

**దామరచర్ల 28 ఏప్రిల్,( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం వద్ద గల యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఆదివారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రాణ నష్టం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్న ఉన్నతాధికారులు. ఈ ప్రమాదానికి గల ప్రధాన కారణాలు ఫేస్ వన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభించుట కొరకు ట్రైల్ రన్ నిర్వహించాలని దాని ప్రక్రియలో భాగంగా ఆయిల్ నింపి దానిని మండించే క్రమంలో అనుకోకుండా ఇతర ప్రదేశంలో లీక్ సంభవించడంతో ఈ అగ్ని ప్రమాదం చోటు చేసుకుందని స్థానికంగా విధులు నిర్వర్తించే వారి ద్వారా



సమాచారం తెలియజేయడం జరిగింది. ఈ ప్రమాద సంఘటన జరిగిన సమయంలో కార్మికులు విధులు నిర్వర్తించే సమయం కానందున పెద్ద ప్రమాదము నుండి ప్రాణాపాయం తప్పిందని తెలియజేయడం జరిగింది. ఇదే విద్యుత్ కర్మాగారంలో ఇటీవల ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క్ ద్వారా ఫేస్ టు ట్రైల్ రన్ ను విజయవంతంగా పరీక్షించి దాని ద్వారా 800 మెగావాట్స్ విద్యుత్ ఉత్పత్తి కొనసాగించడం జరుగుతుందని తెలియజేస్తూ... ప్రస్తుత ఈ అగ్ని ప్రమాద పరిణామాల వల్ల తాత్కాలికంగా ఈ విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినట్లు సంబంధిత పరిశ్రమ యొక్క ఉన్నతాధికారులు తెలియజేయడం జరిగింది. వీలైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరించి అంతరాయం లేకుండా తిరిగి విద్యుత్ ను పునఃప్రారంభిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న మిర్యాలగూడ స్థానిక శాసన సభ్యులు వెంటనే పరిశ్రమను సందర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్న తదనంతరం పరిస్థితిని క్షుణ్ణంగా సమీక్షించడం జరిగింది.

## ఇందు జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భగవద్గీత గ్రంథము ఇంటింటికి ప్రచారం





**28 ఏప్రిల్ న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** సోమవారం ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధా సేవాసమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు 100 మంది ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారు రచించినటు వంటి 101 త్రైత సిద్ధాంత భగవద్గీత అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథములు ఇంటింటా పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమం 28-04-2025 నుండి 06-05-2025 వరకు తొమ్మిది రోజులు గోదావరిఖని మండల కేంద్రంలో ప్రజలకు త్రైత సిద్ధాంత భగవద్గీత పైన అవగాహన కల్పిస్తూ గ్రంథ పరిచయం చేయడం జరుగుతున్నది ఇట్టి నిర్వాహణ భగవద్గీత భక్తియోగం పదవ శ్లోక ఆధారంగా త్రైతసిద్ధాంత ఆదికర్త ప్రబోధానంద యోగీశ్వరుల వారి ఆశీస్సులతో జరుగుచున్నది ప్రజలంతా అసలైన ఆధ్యాత్మిక భావంతో జ్ఞానం కలిగి జీవించాలన్నదే ముఖ్య ఉద్దేశంగా కమిటీ అధ్యక్షులు దేవేంద్ర రాజు సభ్యులు రామరాజు నాగిరెడ్డి సంతోష్ నాగరాజు లక్ష్మీనారాయణ సాయిరాజు లత లలితా జయమ్మ కవిత చంద్రకల డీ జే ఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమేష్ బుదారపు ప్రసాద్ తదితరులు వాక్యానించడం జరిగినది

## విస్సన్నపేట ఎన్టీఆర్ కాలనీకి ప్రధాన రహదారి బాగుచెయ్యండి మహాప్రభో

**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలంలోని ఎన్టీఆర్ కాలనీ వాసుల వికెట్లు అంతా ఇంతా కాదు,20 అడుగుల రోడ్డు ఉన్నప్పటికీ నిరుపయోగంగా మారి రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానిక ప్రజలు తమ గోడు వెల్లబుచ్చుతున్నారు,ఈ కాలనీ ఏర్పడి గత 38 సంవత్సరాలు అయ్యిందని అప్పటి పాలక పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మికంగా తీసుకొని ప్రజలకు మేలు కరంగా 20 అడుగుల ప్రధాన రహదారిని ఏర్పాటు చేయటం జరిగింది అయితే అది క్రమేణా వాడుకలో 10 అడుగులుగా కుదించబడి రాకపోకలకు ఇబ్బందిగా మారతనే కాదా రోడ్ పై ఆ నాడు పోసిన 20 ఎం ఎం మెటల్ పైకి లెగిచిపోవటం వల్ల నడవటానికి గానీ వాహనాలు నడపటానికి గాని అనుకూలించక స్కిడ్ అవుతూ ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందిగా మారటమే కాక మెటల్ క్రమేణ రోడ్ చివరల కిందికి జారిపోవటంతో నడి రోడ్డుపై ఎత్తుగాను,చివర్ల పల్లంగా మారి ఒక్క ద్విచక్ర వాహనం మాత్రనే ప్రయాణం చేయుటకు అనుకూలంగా మారింది దీని వల్ల ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు చాలా అసౌకర్యంగా





ఉంటుందని అత్యవస సమయాలలో అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ఆసుపత్రికి రోగులను తీసుకెళ్లటం కష్టతరంగా ఉంటుందని,తప్పని పరిస్థితులలో 108 వాహనాలు రోగులకోసం వచ్చి ఇదే రోడ్డులో ఆగిపోవటం చాలా సందర్భాలలో జరిగిందని గతంలో అరకొరగా అభివృద్ధి చేసి పూర్తి కాకుండా వదిలేయటం వలన అస్త వ్యస్తంగా మూర్తిగా రైడ్ పాడైపోయినీ సరైన సమయంలో రోగులను ఆసుపత్రికి తీసుకెళ్ళడానికి ఇబ్బంది కలగటం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని ఇప్పటికైనా పరిస్థితిని పరిశీలించి ఎన్టీఆర్ కాలనీ వాసుల రోడ్డు సమస్యను పరికరించాలని వినతి పత్రాలు స్థానిక తహసీల్దార్ కె లక్ష్మీ కళ్యాణి కి మండల అభివృద్ధి అధికారి చిన రట్నాలు కి అందించటం జరిగింది ఈ సందర్భంగా అధికారులు ఇరువురు సమస్యను పరిశీలించి సంబంధిత శాఖలకు సమాచారం అందించి త్వరిత గతిన సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని తెలియచేసారు ఈ కార్యక్రమంలో అబ్బదాసరి బాలాజీ,ఏ శ్రీనివాసా చారి,భూక్యా బాలాజీ,షేక్ జానీ,వేముల శ్రీనివాసరావు పంది నాగరాజు,పప్పుల సాయి మొదలగు వారు పాల్గొన్నారు.

## డి జే ఫ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కనుకుంట్ల రమేష్ గారికి ఘనంగా సన్మానం

**28 ఏప్రిల్ న్యూస్ నైన్ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** తెలంగాణ జాగృతి యువ కార్మిక విద్యార్థి నాయకులు ఆర్జీవన్ ఫిట్ సెక్రటరీ బొగ్గుల సాయి కృష్ణ మరియు విద్యార్థి రాష్ట్ర నాయకుడు తోట హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో( టీజేఎఫ్ )డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎన్నికైన శ్రీ కనుకుంట్ల రమేష్ గారికి ఘనంగా సన్మానం ఈరోజు స్థానిక జిఎం కాలనీ లోనీ జాగృతి కార్మిక నాయకుని ఇంట్లో ( డి జె ఎఫ్ ) డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైనశ్రీ కనుకుంట్ల రమేష్ అన్న గారిని ఘనంగా జాగృతి



యువజన విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు మున్నా మురళి సృజన తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## తొలుత జమ్ము కశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఆత్మశాంతి కలగాలని ప్రార్థిస్తూ నాయకులు, కార్యకర్తలు 2 నిమిషాలు మౌనం పాటించారు.

**హనుమకొండ జిల్లా** డిసిసి భవన్ నందు హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్సీ అమర్ అలీ ఖాన్, వినయ్ రెడ్డి, హైమద్, పులి అనిల్ కుమార్ గార్ల మరియు హనుమకొండ డిసిసి అధ్యక్షుడు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి, పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ శ్రీ మార్నేని రవీందర్ రావు గార్ల తో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు..అనంతరం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకుల నుంచి అబ్జర్వర్లు జిల్లా పార్టీ అధ్యక్షులు పలు సలహాలు, సూచనలు స్వీకరించారు..అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూపార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేసేందుకు అగ్రనాయకత్వం రూట్ మ్యాప్ ను ఖరారు చేసిందని, కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తూనే మహిళలు, యువతకు పదవుల్లో పెద్దపీట వేయాలని అధిష్ఠానం నిర్ణయించడం, ఇకపై పార్టీ కమిటీలే అన్ని నిర్ణయాల్లో కీలక పాత్ర వహిస్తాయని, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదేళ్లపాటు సైనికుల్లా పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు పదవులు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించిందని.. మహిళలు, యువతకు ప్రాధాన్యం పెంచాలని సూచించారని.. కాంగ్రెసలో మండల, బ్లాక్, డీసీ సీ పదవుల్లో సీనియర్లకే ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ స్పష్టం చేశారు. 2017 నుంచి పార్టీలో ఉన్నవారికే పదవులు ఇవ్వాలని సూచించారని.. పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వహణపై గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో కీలకమైన సూచనలు చేశారని తెలిపారు. డీసీసీలు, మండల, బ్లాక్ కమిటీలే ఇకపై పార్టీలో క్రియాశీలక పాత్ర వహిస్తాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టిందని, రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలని.. జూన్, జూలై మాసాల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని గుజరాత్ మోడల్‌లో సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు అధిష్టానం చర్యలు చేపట్టిందని, సంస్థాగత ఎన్నికల నిర్వహణ నిమిత్తం జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పరిశీలకులుగా మమ్మల్ని నియమించి, స్పష్టమైన ఆదేశాలిచ్చారని ఈ సందర్భంగా తెలిపారు. సంస్థాగత నిర్మాణం బలంగా ఉండాలని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా మీనాక్షి నటరాజన్ గారు నియమితులైన నాటి నుంచి పార్టీ బలోపేతంపై దృష్టి సారించారని










అన్నారు. ఆరు గ్యారంటీ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలుచేశామని, గడిచిన 15 నెలల్లో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ సేవలు 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్ పంపిణీ, రైతుల రుణమాఫీ, రైతు భరోసా, తదితర పథకాలను అమలు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగాల భర్తీ, బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంతో పాటు పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. సంస్థాగత ఎన్నికల దృష్ట్యా పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గుజరాత్ మోడల్‌లో సంస్థాగత నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారని.. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి జిల్లాకు ఇద్దరు పరిశీలకులను నియమించారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఈ రోజు నుండి నుంచి 30వ తేదీ వరకు జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహణ, మే 4 నుంచి 19 వరకు బ్లాక్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాల నిర్వహణ, మే 13 నుంచి 20 వరకు మండల స్థాయి సమావేశాలు ఉంటాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలని.. ప్రతీ కార్యకర్త సిద్ధంగా ఉండాలని, అలాగే పలు విషయాలపై చర్చించారు. ప్రతీ డివిజన్లో, గ్రామంలో క్రియాశీల కార్యకర్తలు సంస్థాగత ఎన్నికల గురించి చర్చించాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కార్పొరేటర్, వార్డు మెంబర్ మొదలుకొని, సర్పంచ్, ఎంపీపీ, జడ్పీటీసీ వరకు అన్ని పదవులు కైవసం చేసుకోవాలన్నారు. పదవులు దక్కించుకునేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ రియాజ్, హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టిపిసిసి జనరల్ సెక్రెటరీ కూచన రవళి, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య గారితో యూత్ రాష్ట్ర నాయకులు తక్కలపల్లి సాగరిక - రమాకాంత్, జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ గారు, కొరివి పరమేష్ తో పాటు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, డివిజన్, గ్రామ స్థాయి అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

## బైక్‌పై నుంచి పడ్డ యువకుడు.. పోలీసులే దాడి చేశారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు




**మెహిదీపట్నం ఏప్రిల్ 28 :** పోలీసుల తనిఖీలను తప్పించుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కింద పడి యువకుడికి గాయాలైన సంఘటన హుమాయం నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫస్ట్ లాన్సర్ లో చోటుచేసుకుంది. సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ అహ్మద్ నగర్‌లోని ఫస్ట్ లాన్సర్‌లో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన సాజిద్ ఖాన్ తన ద్విచక్రవాహనంపై అటువైపుగా వచ్చాడు. అకస్మాత్తుగా పోలీసుల తనిఖీలను గమనించిన సాజిద్.. పోలీసుల నుంచి తప్పించుకుని వెళ్లాడు. ఈ క్రమంలో వేగంగా వెళ్తుండగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నంచేయగా.. ప్రమాదవశాత్తూ బైక్‌పై కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో సాజిద్ ముక్కుకు గాయమైంది. ఈ ఘటనపై నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌కు సాజిద్ ఫిర్యాదు చేశాడు. దీంతో మరుసటి రోజు ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ ఆస్పత్రికి వెళ్లి సాజిద్‌ను పరామర్శించాడు. అయితే పోలీసులు తనపై దాడి చేశారని ఎమ్మెల్యేకు సాజిద్ ఫిర్యాదు చేశాడు. దీంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే హుమాయూన్ నగర్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్‌కు ఫోన్ చేసి వివరణ కోరారు. అయితే సాజిద్ మాటల్లో నిజం లేదని.. తమ నుంచి తప్పించుకునే క్రమంలో ప్రమాదవశాత్తూ కింద పడిపోయాడని ఇన్‌స్పెక్టర్ చెప్పారు. ఇదే ఘటనపై యూట్యూబ్‌లోనూ అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అధికారుల కను సైగలోనే బొమ్మిరెడ్డి పల్లి లో జోరుగా ఫిల్టర్ ఇసుక తయారీ

**- గ్రామంలో పెద్దమొత్తాన ఫిల్టర్ ఇసుక డంపింగ్ యార్డ్ లు ఏర్పాటు - చెరువు - కుంటల నీటితోనే ఫిల్టర్ ఇసుక తయారీ - పొలాల దగ్గర భారీగా ఇసుక నిల్వలు..- రాత్రి సమయంలో ఇసుక రావణ- సమాచారం ఉన్న పట్టించుకోని అధికారులు - జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్న ప్రజలు**



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 29 పరిగి :** అధికారుల అండదండలతో రెచ్చిపోతున్న ఫిల్టర్ ఇసుక తయారీదా రులు,ప్రస్తుతం వాగుల్లో నీరు ఉండడం వల్ల దుబ్బ ప్రాంతాలుగా ఉన్నటువంటి కుంటలు చెరువులు,వాగులలో బీడు భూములలో దుబ్బను విచ్చలవిడిగా తవ్వుతూ ఆ దుబ్బా ను ఫిల్టర్ చేసి ఇసుకగా మలిచి అట్టి కల్తీ ఇసుకను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.తక్కువ వ్యయంతో ఎక్కువ లాభాలు గడించే ఈ వ్యాపారం అత్యంత లాభదాయకంగా ఉండడంతో కొందరు అదే పనిని వృత్తిగా ఎంచుకున్నారు.వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల, మండలంలో రాత్రి పగలు తేడా లేకుండా ఫిల్టర్ ఇసుక తయారు చేస్తూ రెచ్చిపోతున్నారు.మట్టిని నాలుగు వేల నుండి ఆరువేల వరకు ఒక్క ట్రిప్పు ట్రాక్టర్ ఇసుక విక్రయిస్తూ... కాసులు దండుకుంటున్నారు.గతంలో చాటు మాటుగా ఫిల్టర్ ఇసుక తయారు చేసి విక్రయించుకునే ఇసుకాసురులు, ప్రతి నెల సంబంధిత మండల అధికారులకు ముడుపులు అప్పజెప్పూ..దర్జాగా ఫిల్టర్ తయారు చేస్తూ తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారు.వారి ఆగడాల వల్ల భూములు కోతకు గురై సారవంతాన్ని కోల్పోతుండడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుకాసురుల ఆగడాలను భరించలేక రైతులు గగ్గోలు పెడుతున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు.- బొమ్మిరెడ్డి పల్లి గ్రామంలో అత్యధికంగా ఫిల్టర్ ఇసుక తయారి కుల్కచర్ల మండలం బొమ్మిరెడ్డి పల్లి ఒక్క గ్రామంలోనే పదుల సంఖ్యలో ఫిల్టర్ ఇసుక తయారీకి డంపింగ్ లు ఏర్పాటు చేసుకున్నారు.ప్రభుత్వ చెరువు కుంటల్లో మట్టిని తవ్వి ఫిల్టర్ చేసి ఇసుక తయారు చేస్తున్నారు. పంట పొలాల దగ్గర ఏర్పాటు చేసుకున్న డంపింగ్ లో రోజంతా ఇసుక తయారు చేసి రాత్రి సమయాలలో చుట్టుపక్కల గ్రామాలకు తరలిస్తూ కాసులు దండుకుంటున్నారు.ఈ అక్రమ ఇసుక తయారీ విషయం మండల అధికారులకు పక్కా సమాచారం ఉన్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది.గ్రామస్తులు ఎవరైనా ఇసుక తయారీపై పక్క సమాచారంతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే ఇసుక తయారీదారుల కంటే ముందే అధికారులే వారి సొంత పనుల కోసం ఇసుక ఫిల్టర్ చేసుకుంటు న్నారు.అంటూ సమాధానం చెప్పడం పట్ల మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఇట్టి అక్రమ ఇసుక తయారీ పై జర్నలిస్టులు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ అధికారులు మాత్రం అప్పటికే అప్పుడు అధికారులను పంపిస్తాం చర్యలు తీసుకుంటామని చెప్పడం వరకే సరిపెట్టుకుంటున్నారే తప్ప... ఇప్పటివరకు ఆ అక్రమ ఇసుక వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదు..ఈ గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక దందా పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అక్రమ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఇసుక తయారు చేసే డంపింగ్ యార్డులను ధ్వంసం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.- చెరువు - కుంటల నీటితో ఫిల్టర్ ఇసుక తయారీ బీడు భూముల్లో మట్టి తవ్వి వారికి సమీపంలో ఉన్న ప్రభుత్వ చెరువులు,కుంటల్లో బోరు మోటర్లు వేసి ఆ నీటితోనే మట్టిని కడిగి ఇసుకగా మలుస్తున్నారు. వారు చేసేదే అక్రమ వ్యాపారమైనప్పటికీ దర్జాగా ప్రభుత్వ చెరువులు కుంటల్లో ఉన్న నీటిని ఫిల్టర్ ఇసుక తయారు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నట్టు అంటూ స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కుల్కచర్ల మండలం బొమ్మిరెడ్డి పల్లి,గ్రామంలో ఫిల్టర్ ఇసుక తయారుదారులందరూ చెరువులు, కుంటలు, వాగులకు దగ్గరగా ఫిల్టర్ ఇసుక తయారీకి స్థావరాలను ఏర్పాటు చేసి వాటిలో బోరు మోటర్లు బిగించి ఆ నీటితోనే ఫిల్టర్ ఇసుక తయారు చేస్తున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ వారు మాత్రం తమకేం పట్టనట్టు వ్యవహరించడమే కాకుండా అటువైపు కన్నీటి కూడా చూడడం లేదంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు. చర్యలు తీసుకోవలసిన అధికారులే వారిచ్చిన లంచాలకు అలవాటు పడి అక్రమ వ్యాపారులను ప్రోత్సహిస్తూన్నారు. అంటున్న స్థానికులు,- ఇసుక వ్యాపారులకు అధికారులు రాజకీయనా యకుల అండదండలు అక్రమ ఫిల్టర్ ఇసుక తయారుదారులకు అధికారుల, ప్రజాప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉంటున్నాయని అందువల్ల వారిని నివారించడం తమకు సాధ్యం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజు రోజుకు వారి ఆగడాలు మితిమీరి పోతుండడంతో నిస్సహాయతతో చూడడమే తమ వంతు అయ్యిందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిల్టర్ ఇసుక తయారీ అక్రమ రవాణాల కారణంగా నెలకొంటున్న నష్టం మళ్లీ పూరించలేనిది.రాజకీయ నాయకుల అండదండలు ఉన్న కొంత మంది వ్యాపారులు ఇసుకను అక్రమంగా తరలించడమే దందాగా మార్చుకున్నారు.ఇసుక రవాణాకు ఎలాంటి అడ్డు అదుపులేకుండా సాగుతున్నది.కొద్ది రోజులుగా టాస్క్‌ఫోర్స్ అధికారులు, మైనింగ్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహిస్తున్నా అక్రమార్కులు బెదరడం లేదు. రాత్రి సమయాల్లో ఇతర ప్రాంతాలకు లారీలు, తదితర వాహనాల్లో ఇసుక తరలిస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను ఆపాలని, ఇసుక మాఫీయా ఆగడాలను అడ్డుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. - అక్రమ ఇసుక రవాణా వల్ల అడుగంటుతున్న భూగర్భ జలాలు ఈ అక్రమ ఇసుక తయారీ వల్ల భూగర్భ జలాలు అడుగంటుతుండడంతో పాటు భూములు సారవంతం కోల్పోయి ఎందుకు పనికి రాకుండా పోయే ప్రమాదం ఉంది.ఇంత తెలిసిన కూడా సంబంధిత అధికారులు ఇసుకాసురులపై చర్యలు తీసుకోకపోవడం, పరోక్షంగా సహకరించడం సమంజసం కాదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, స్పందించి ఈ అక్రమ ఇసుక రవణా పై ప్రత్యేక నిఘా పెట్టి చర్యలు చేపడితే ఇసుకాసురుల ఆగడాలకు అడ్డుకట్ట చేయాలని ప్రజలు పేర్కొంటున్నారు.

# బాల్య వివాహం జరిపించేందుకు యత్నించిన తల్లిదండ్రులకు జిల్లా అధికారుల కౌన్సిలింగ్.

**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్**

పెద్ద శంకరంపేట ఏప్రిల్ 29 పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జమున నాయక్ తాండాకు చెందిన తల్లిదండ్రులు తమ కూతురుకి బాల్య వివాహం జరిపించేందుకు ప్రయత్నించడంతో విషయం తెలుసుకున్న ఐసిడిఎస్ జిల్లా అధికారులు నాగరాజుగౌడ్ శ్రీనివాస్ గౌడ్ లు సోమవారం తల్లిదండ్రులకు అవగాహన కౌన్సిలింగ్ కల్పించారు. బాల్య వివాహాలు జరిపించకూడదని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో. పంచాయతీ కార్యదర్శి ఎండి



పాషా.. హెచ్ఎం శివకుమార్ అంగన్వాడి టీచర్ పార్వతి గ్రామస్తులు తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎంలో తరలిస్తున్న అక్రమ కలప స్వాధీనం

**శంకరంపేట్ ఏప్రిల్ 29**

డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న కలపను స్వాధీనం చేసుకున్నట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వికాస్ సోమవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం టేక్మాల్ మండలం ఎల్లుపేట వైపు నుండి హైదరాబాద్కు తరలిస్తున్న అక్రమ కలపను పెద్దశంకరంపేట శివారులో ఆదివారం రాత్రి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కౌడిపల్లి మండలానికి చెందిన వినోద్పై కేసు నమోదు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి మోర్ ప్రభాకర్

**శంకరపట్నం/ ఏప్రిల్ 28**

శంకరపట్నం మండలంలో తెలుగుదేశం పార్టీ అడ్ హాక్ కమిటీ పార్లమెంటు సభ్యులు మోరే ప్రభాకర్ ఆధ్వర్యంలో మండలంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం సాక్షిగా ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా ఆరు గ్యారెంటి"పథకాల" హామీలలో" ఇందిరమ్మ ఇండ్లు" పథకంలో అర్హులకు మాత్రమే ఇండ్లు ఇవ్వాలని వినతి పత్రం ఇచ్చి అనంతరం ప్లాకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మోర ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం తీసుకువచ్చిన పథకాలు. నిజమైన నిరుపేదలకు అందడం లేదని తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక అర్హులైన మాకు ఇండ్లు రాలేదంటూ... ఆందోళన చెందుతు న్నారని అన్నారు,ఇందులో భాగంగా శంకరప ట్నం మండలం మొలంగూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కమిటీ సభ్యుల పేర్లతో పాటుగా కాంగ్రెస్ నాయకుల కుటుంబ సభ్యులకు మరియు తమకు నచ్చిన పేర్లు పెట్టారని,నిజమైన నిరుపేదలకు వచ్చిన ఇండ్లను పక్కన పెట్టారని ఇది కాంగ్రెస్ ప్రజా పాలన కాదని ఆ ప్రజా పాలనని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ గారు దీనిపై దృష్టి సరించి అర్హులకు అందని యెడల ఉద్యమమును వివిధ దశల్లో చేయడం జరుగుతుందని మోరే ప్రభాకర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గాజుల నీలమ్మ, మహంకాళి మంజుల,తూముల అర్చన,తూముల సురేష్,కృష్ణ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బైరి తిరుపతి,కదిరే కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఊషన్నపల్లిలో మే 1నుంచి సమ్మర్ స్కూల్ ప్రారంభం

**ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య**

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 28**

పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సమ్మర్ స్కూల్ ప్రారంభించనున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య తెలిపారు. సోమవారం ఆయన పాఠశాలలో సమ్మర్ స్కూల్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వాదేషానుసారం గ్రామంలోని 1నుంచి 7వ తరగతి చదివే పిల్లల సౌకర్యార్థం ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో వచ్చే నెల 1న సమ్మర్ స్కూల్ ప్రారంభిస్తామన్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో పాఠశాల పిల్లలు ఒకటిన్నర నెలల పాటు చదువుకు దూరమవుతున్నారని, దాంతో ఇదివరకు నేర్చుకున్న అంశాలను పిల్లలు మరచిపోయే అవకాశముందన్నారు. పిల్లలు నేర్చుకున్న అంశాలకు గ్యాప్ (విరామం) లేకుండా వారి చదువు కొనసాగించేందుకు సమ్మర్ స్కూల్ చాలా ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ స్కూల్లో చదువుతో పాటు క్రాఫ్ట్, డిజైన్ వివిధ రకాల కృత్యాలు, ఆటపాటలతో ఆనందకరమైన వాతావరణంలో మానసిక వికాసానికి దోహదపడే అనేక అంశాలను బోధిస్తారన్నారు. గ్రామ కార్యదర్శి



ఆధ్వర్యంలో ఈ పాఠశాలలు నడుస్తాయని, మండల విద్యాధికారి, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తారన్నారు. గ్రామంలోని విద్యావంతులను సమ్మర్ స్కూల్ వాలంటీర్ గా నియామకం చేస్తారన్నారు. ఊషన్నపల్లి గ్రామంలోని పిల్లలందరూ ఎవరూ కూడా ఊర్లకు వెళ్లకుండా, ఎండలో తిరగకుండా సమ్మర్ స్కూల్లో జాయిన్ అయి, విజ్ఞానంతో పాటు వివిధ అంశాల్లో విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, ఇది పూర్తి ఉచితమని ఈర్ల సమ్మయ్య తెలిపారు. ఊషన్నపల్లి గ్రామంలోని తల్లిదండ్రులు వారి పిల్లలందరూ కూడా ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కేశవపట్నంలో జీయర్ స్వామి బండ్ల జాతర

**శంకరపట్నం / ఏప్రిల్ 28** మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో జీయర్ స్వామి బండ్ల జాతర ఘనంగా జరిగింది. స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, ఘనంగా నిర్వహించారు.స్వామివారి దర్శనానికి భక్తులు ఎడ్ల బండ్ల మీద ట్రాక్టర్ల మీద వచ్చి గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేసి దేవుడిని దర్శనం చేసుకొని కొబ్బరికాయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు,గ్రామ ప్రజలు ఆలయ కమిటీ అర్చకులు పాల్గొన్నారు.



# వైభవంగా ఉగాది పురస్కారాల వేడుకలు.

**గోదావరిఖని, ఏప్రిల్ 28 :** వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి అవార్డులు ప్రధానం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని, ఓ రెసిడెన్సి బ్యాంకెట్ హాల్లో, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలోని పలు రంగాల వారికి ఆదివారం సాయంత్రం ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్, సురభి శ్రీధర్, గౌరవ అధ్యక్షులు పెద్దంపేట శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సిహెచ్ కిషన్ రావు, సలహాదారులు డాక్టర్, కే. రాజేందర్ సంస్థ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తూము నరసయ్య, స్త్రీ వైద్యురాలు డాక్టర్, లక్ష్మి వాణి వేడుకలకు హాజరై జాతీయస్థా అవార్డులను ప్రధానం చేయడం చేశారు. అనంతరం సంస్థ బాధ్యులు మాట్లాడారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా దాతల సహకారంతో ఎన్నో




సామాజిక సేవ కార్యక్రమాలను చేస్తూ రావడం జరిగిందని తెలిపారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న వారందరికీ ఎలాంటి దరఖాస్తు ఫీజులు లేకుండా ఇవ్వడం జరిగిందని తెలిపారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని ప్రోత్సహిస్తూ అవార్డుల కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ముందు ముందు తమ సంస్థ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమంలో పాటు ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజులు లేకుండా అవార్డుల కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం - రైతుల చుట్టం.





**హనుమకొండ జిల్లా** ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం.భూ భారతి చట్టంపై రైతులందరికీ అవగాహన కల్పించే కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి, పొన్నం గార్లతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు గారు...భూ భారతి ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్ లైన్ మనిటరింగ్ ఉండాలన్నారు...వ్యక్తులు తప్పులు చేయకుండా వ్యవస్థలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే నాగరాజు గారు..రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పని చేయాలి. ఆ దిశగా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే నాగరాజు గారు...భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి, రైతులకు మెరుగైన సేవలు అదించడానికి భూ భారతి - 2025 ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కే ఆర్ నాగరాజు గారు తెలిపారు..హనుమకొండ ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణా, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి, చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి గార్లతో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు.... ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను అధికారులు రైతులకు వివరించారు. రైతులు అడిగిన సందేహాలను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ నివృత్తి చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-....రైతుకు భూమికి విడదీయ నిబంధన ఉంటుందన్నారు రైతులకు అనేక సందర్భంలో భూమి అండగా ఉంటుందన్నారు ధరణి పోర్టల్ తీసుకురావడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు రైతుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరుగుతుంద న్నారు....ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టం అని భూ భారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి అవకాశం లభించిందని అన్నారు. భూ సమస్యలను పరిష్కరించడానికి ఎప్పటికప్పుడు కొత్త చట్టలను రూపొందించు కుంటున్నామని తెలిపారు. 1971లో ఆర్ఓఆర్ చట్టం, 2020లో ధరణి, ఇప్పుడు భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. భూ భారతి ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడానికి, భూ రికార్డులలో జరిగిన తప్పులను సవరించడానికి అవకాశం లభించిదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను దృష్టిలో పెట్టుకొని భూభారతి చట్టం ద్వారా రైతులకు న్యాయం జరగాలంటే ఆన్లైన్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. రైతులు ఆన్లైన్లోనే దరఖాస్తు చేసుకోవాలి ఆన్ లైన్ లోనే స్లాట్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండే విధంగా ఆన్లైన్ మానిటరింగ్ సిస్టంను రూపొందించాలని కలెక్టర్ గారికి సూచించారు. వ్యక్తిగతంగా తప్పులు చేయడానికి అవకాశం లేకుండా వ్యవస్థను అవినీతి రహితంగా మార్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతుందని వెల్లడించారు. ధరణి కంటే మెరుగైన చట్టం భూభారతి అని అయినప్పటికీ ఇంకా కొన్ని సవరణలు చేయాల్సిన అవకాశం ఉందని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా రెవెన్యూ సిబ్బంది పనితీరు ఉండాలని ఆ దిశగా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు...అనంతరం మంత్రులు, ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ గారు స్వయం మహిళా స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన సబ్సిడీ రెండు కోట్ల 50 లక్షలు చెక్కును అందజేశారుఈ కార్యక్రమంలో హనుమకొండ రమేష్ రాథోడ్, ఎంపీడీవో, ఎంఆర్ఓ, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

# ఆలయ ఫౌండేషన్ కార్యాలయం సందర్శించిన టి ఆర్ పి ఎస్ సలహాదారు.



**గోదావరిఖని,ఏప్రిల్ 28** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం లోని బసంత్ నగర్ లో ఆలయ ఫౌండేషన్ కార్యాలయం ను సోమవారం టి ఆర్ పి ఎస్ రాష్ట్ర సలహాదారు డాక్టర్ మార్తా రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ పరికి పండ్ల నరహరి మధ్యప్రదేశ్ లో ప్రిన్సిపల్ సెక్రెటరీ గా విధులు నిర్వహిస్తూ, తన సొంత గ్రామానికి ఏమైనా చేయాలని తపన పడుతూ తన తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ స్మారకార్థం ఆలయ ఫౌండేషన్ ఏర్పాటు చేసి, ఉచిత కంటి ఆసుపత్రి నిర్మించి సుదీర్ఘకాలం పాటు దాని నిర్వహించడం అసాధారణమైన విషయం అని అన్నారు. తన తల్లిదండ్రుల జన్మ ధన్యమైందని అన్నారు. అలాగే పెద్దపల్లి జిల్లా చుట్టుపక్కల నుండి వచ్చే ఎంతోమంది మహిళల కొరకు కుట్టు మిషన్ శిక్షణ ఏర్పాటు చేసి ఇన్స్ట్రక్టర్ ను నియమించి మహిళలకు కుట్టు మిషన్ ను ఉచితంగా నేర్పించడం ఇప్పటివరకు మూడు బ్యాచులు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవడం కొరకు వారికి ఉచితంగా కుట్టు మిషన్ అందించడం గర్వనీయమని కొనియాడారు. పేదవాళ్లు ఇబ్బంది పడకూడదని ముఖ్యంగా మహిళ స్వాలంబన కొరకు వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ఎంతో మందిని ఆర్థికంగా నిడదొక్కుకోవడంలో సహాయ సహకారాలు అందిస్తున్న పరికిపండ్ల నరహరికి ఉదారత గొప్పదని పేర్కొన్నారు. ఆయనతోపాటు టి ఆర్ పి ఎస్ మంచిర్యాల జిల్లా సలహాదారుడు ఆడిచర్ల సాగర్, జిల్లా ఉపాధ్యక్షులు చెలిమల అంజయ్య గోపాల్ ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు రమేష్ ,రాము, రాజేందర్ , రాజేందర్ కుమార్ ,కన్నం వెంకటేష్ ఉన్నారు.

# ఉరి వేసుకొని ఒకరి మృతి.



**గోదావరిఖని ఏప్రిల్ 28,** గోదావరి ఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన జంగా మల్లయ్య 80 అనే మాజీ సింగరేణి కార్మికుడు సోమ వారం మృతి చెందినట్లు వన్ టౌన్ ఎస్ఐ తెలి పారు. ఎస్సై వివరాల ప్రకారం మృతుని భార్య అనారోగ్యం తో మరణించినప్పటి నుండి మాన సికంగా బాధపడుతూ ఆందోళన చెందేవాడని తెలిపారు.సోమవారం ఇంట్లో రేకుల షెడ్డు పైపుకు ఉరి వేసుకుని చనిపోయాడని ఎస్సై తెలిపారు. మృతుని పెద్ద కూతురు ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## సంవత్సరీకానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



**గణపురం ఏప్రిల్ 28** :గణపురం మండల కేంద్రానికి చెందిన మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ సతీమణి లీల గత సంవత్సరం మృతిచెందగా ఆదివారం నిర్వహిస్తున్న సంవత్సరీక కార్యక్రమానికి గణపురం మండల కాంగ్రెస్ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా లీల చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, దోమల రవీందర్,పెండ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడు ప్రకాష్ కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 28** : కార్మికులకు అన్ని విధాల అండగా ఉంటానని -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "పి కే ఎల్ లిమిటెడ్ కంపెనీ" లో ప్రకాష్ అనే కార్మికుడు గత 20 సంవత్సరాల నుంచి పనిచేసేవారు, ఆరోగ్యం బాగా లేనందున "పి కే ఎల్ లిమిటెడ్" కంపెనీలో మానేయడం జరిగింది... ప్రకాష్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ 1,18000 వేలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు ప్రకాష్ కు రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు 1,18000/- అలాగే కార్మికుని ఆరోగ్యం బాగాలేని కారణంగా గుడ్విల్ గా 1,50,000/- మొత్తం కలిపి 2,68000/- వేల రూపాయలు ఇప్పించడం, జరిగింది...కార్మికుడు ప్రకాష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్ , జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

## వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా.. ఈ సూచనలు పాటిస్తే మీ ఆరోగ్యానికి ఎలాంటి ఢోకా ఉండదు..!

కోవిడ్ తరువాత నుంచి చాలా మంది వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారు. కరోనా వచ్చినప్పుడు 2 ఏళ్ల పాటు వర్క్ ఫ్రమ్ హోమ్ చేశారు. కానీ ఆఫీస్‌కు వెళ్లి పనిచేయడం కన్నా వర్క్ ఫ్రమ్ హోమ్ చాలా సౌకర్యవంతంగా ఉందని చెప్పి ఇప్పటికీ చాలా మంది ఉద్యోగులు అదే చేస్తున్నారు.అయితే ఉద్యోగులకు ఇది మంచి అవకాశమే అయినప్పటికీ ఆరోగ్య పరంగా చూసుకుంటే కొన్ని రిస్క్‌లు తప్పవని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేయడం వల్ల రోజూ ఆఫీస్‌కు వెళ్లి వచ్చే ప్రయాణ భారం తప్పుతుంది. ట్రాఫిక్ జామ్‌లలో గంటల తరబడి చిక్కుకోవాల్సిన అవసరం ఉండదు. కాలుష్యం బారి నుంచి కూడా తప్పించుకోవచ్చు.లాభాలు ఇవే..వర్క్ ఫ్రమ్ హోమ్ చేయడం వల్ల ప్రయాణ సమయాన్ని ఆఫీస్ పని లేదా ఇతర పనులకు కేటాయించవచ్చు. దీంతో ఉద్యోగుల్లో ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. ఆఫీస్‌లో పనిచేయడంతో పోలిస్తే వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగుల్లో ఒత్తిడి స్థాయిలు కూడా తక్కువగా ఉంటాయి. తమకు నచ్చిన పని వేళల్లో ఉద్యోగం చేయవచ్చు. అయితే వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో, అన్నే నష్టాలు కూడా ఉన్నాయని వైద్యులు అంటున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్న వారు సాధారణ పని గంటల కన్నా ఎక్కువ సేపు ఇంట్లో పని చేస్తున్నారు. అంటే వారు ఆఫీస్‌లో కన్నా ఇంట్లోనే అధిక శాతం కూర్చుని పనిచేస్తున్నారు. దీంతో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని చెబుతున్నారు. ఆరోగ్యంపై ప్రభావం..కూర్చుని పనిచేసే సమయం ఆఫీస్‌తో పోలిస్తే మరింత పెరుగుతుంది కనుక జీవనశైలి సంబంధిత వ్యాధులు వచ్చే రిస్క్ మరింత పెరుగుతుందని అంటున్నారు. దీని వల్ల టైప్ 2 డయాబెటిస్, అధికంగా బరువు పెరగడం, హైబీపీ వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అలాగే కండరాలు, ఎముకల సంబంధించిన సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు మరింత పెరుగుతాయని చెబుతున్నారు. ఆఫీసుల్లో పనిచేసేందుకు కావల్సిన అసలు సిసలైన వాతావరణం ఉంటుంది. ఇంట్లో అలాంటి వాతావరణాన్ని సృష్టించలేరు. ముఖ్యంగా కూర్చునే విషయంలో చెయిర్ సౌకర్యవంతంగా ఉండదు. దీని వల్ల మెడ, భుజాల నొప్పి వస్తుంది. అధిక సమయం పాటు కంప్యూటర్ తెరను వీక్షిస్తారు కనుక కళ్లపై మరింత ప్రభావం పడుతుంది. కళ్లు పొడిగా మారి దురదలు పెడతాయి. కొందరికి ఇన్ఫెక్షన్లు కూడా వస్తాయి.పాటించాల్సిన జాగ్రత్తలు..వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల సాధారణం కన్నా పని గంటలు మరింత పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో ఇది నిద్రపై ప్రభావాన్ని చూపిస్తుంది. నిద్రలేమి వచ్చే అవకాశాలను పెంచుతుంది. ఇలా వర్క్ ఫ్రమ్ హోమ్ వల్ల లాభాలు ఎన్ని ఉన్నాయో, నష్టాలు కూడా అన్నే ఉన్నాయి. కానీ కొన్ని సూచనలు పాటిస్తే ఈ నష్టాలను కూడా దాదాపుగా తగ్గించుకోవచ్చు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. మీరు ఇంట్లో కూర్చునే చెయిర్‌తోపాటు కంప్యూటర్ ఉండే టేబుల్ ఆఫీస్ లాంటి అమరికను కలిగి ఉండాలి. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి కచ్చితంగా కుర్చీలోంచి లేచి 5 నిమిషాల పాటు విరామం తీసుకోవాలి. కంప్యూటర్ ఎదుట కూర్చునే సమయంలో మీ భంగిమ సరిగ్గా ఉండాలి. నీళ్లను అధికంగా తాగాలి. రోజూ యోగా, మెడిటేషన్ చేయాలి. పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను తినాలి. టైముకు భోజనం చేయాలి. మీరు ఇంట్లో పని చేసే చోట తగినంత గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలి.

## లో బీపీ ఉందా..? అందుకు కారణాలు ఏమిటి, దాని లక్షణాలు, ఏ ఆహారం తినాలో తెలుసుకోండి..!

ప్రస్తుతం చాలా మందికి హైబీపీ వస్తున్న విషయం విదితమే. ఇందుకు అనేక కారణాలు ఉంటా యి. అయితే కొందరు లో బీపీతో కూడా బాధ పడుతుంటారు.లో బీపీ సమస్య ఉంటే కొందరి లో ఎలాంటి లక్షణాలు కనిపించవు. కానీ కొందరికి మాత్రం పలు లక్షణాలు కనిపిస్తుం టాయి. లో బీపీ సమస్య వచ్చేందుకు కూడా కొన్ని కారణాలు ఉంటాయి. అయితే లక్షణాలు లేకుండా లోబీపీ ఉంటే పెద్దగా ఆందోళన చెందాల్సిన పనిలేదని,కానీ లక్షణాలతో లో బీపీ ఉంటే మాత్రం కచ్చితంగా జాగ్రత్తలను పాటించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డీహైడ్రేషన్ బారిన పడిన వారిలో సహజంగానే లో బీపీ వస్తుంటుంది. శరీరంలోని ద్రవాలు వేడి లేదా పలు ఇతర కారణాల వల్ల త్వరగా ఖర్చవుతాయి.దీంతో ఎలక్ట్రోలైట్స్ అసమతుల్యత ఏర్పడుతుంది. ఫలితం గా డీ హైడ్రేషన్ బారిన పడతారు.ఇలాంటి సమయాల్లో లో బీపీ వస్తే మాత్రం చాలా ప్రమాద మని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.కారణాలు ఇవే..కొందరు రోజంతా ఎలాంటి పనిచేయ కుండా బద్దకంగా ఉంటారు. లేదా నిరంతరం కంప్యూటర్ ఎదుట కూర్చు ని పనిచేస్తూ ఎలాంటి వ్యాయామం కూడా చేయరు.అతిగా నిద్రిస్తుంటారు. దీంతో శరీర హృదయ సంబంధ వ్యవస్థ పనితీరు దెబ్బ తింటుంది. రక్త సరఫరా సరిగ్గా ఉండదు. ఇది లో బీపీకి దారి తీస్తుంది. గర్భం తో ఉన్న మహిళలు కూడా కొన్ని సార్లు లోబీపీ బారిన పడే అవకాశాలు ఉంటాయి.గర్భంతో ఉన్న సమయంలో మహిళల్లో హార్మో న్ల అసమతుల్యత కొన్ని సార్లు ఏర్పడుతుంది.దీంతో రక్త నాళాలు వెడల్పుగా మారుతాయి.దీని వల్ల బీపీ తగ్గుతుంది.

## సహకార సంఘం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ..




**రేగొండ,ఏప్రిల్ 28** : సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు సేవలను అందజేస్తున్న సంఘం ఆధ్వర్యంలో వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలో సొసైటీ అధికారులు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.అంతర్జాతీయ వ్యవసాయ సహకార ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి, ఉత్సవాల్లో భాగంగా రేగొండ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సహకార సంఘ ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో సొసైటీ కార్యాలయం నుంచి రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రైతులకు ఏప్రిల్ నెలలో నిర్వహించవలసిన సహకార సంఘాల సేవల పై అందజేస్తున్న పిఏసిఎస్ ,సీఈవో జగన్ రైతులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా సర్కిల్ అధికారి శ్రావణ్ రెడ్డి పాల్గొని సహకార సంఘం సేవా కేంద్రం నుండి.రైతులకు అందజేస్తున్న వ్యవసాయ రుణాలు, విత్తనాలు, ఎరువులు, ధాన్యంకొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులకు అందుబాటులో ఉంచి అనేక మైన రైతు ఉపయోగా సేవలు అందిస్తూ, అర్హులైన వారికి అందే విధంగా తమ విధిగా భావిస్తూ సేవలు అందించడం జరుగుతుందని శ్రావణ్ రెడ్డి ర్యాలీలో రైతులకు అవగాహన కల్పించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చే నూతన వ్యవసాయ విధానాన్ని, సబ్సిడీ ద్వారా ఆధునికమైన వ్యవసాయ పరికరాలు సహకార సంఘం నుండి అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రేగొండ, గోరికొత్తపల్లి,రైతులు, పాలక సిబ్బంది, సహకార సంఘం సిబ్బంది చారి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించిన ఆటో యూనియన్..



**రేగొండ,ఏప్రిల్28** :తోటి కార్మికుడి తండ్రి మృతి చెందడంతో ఆటో యూనియన్ అసోసియేషన్ సభ్యులు ఆటో డ్రైవర్ తాళ్ల రవీందర్ కు యూనియన్ తరపున రూ 20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేచి మంచి మనసును సాటుకున్నారు. గోరి కొత్తపల్లి మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన తోటి ఆటో డ్రైవర్ తాళ్ల రవీందర్ తండ్రి ఇటీవల మృతి చెందారు. తోటి కార్మికుడు రవీందర్ తండ్రి మృతి పట్ల ఆటో యూనియన్ వారి కుటుంబాన్ని సోమవారం సందర్శించి పరామర్శిం చి,మృతిని చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట గ్రామ శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ నాయకులు ఆటో డ్రైవర్ తాళ్ల రవీందర్ తండ్రి అనారోగ్యంతో మరణించడం బాధా కరమని, తోటి డ్రైవర్లు అందరూ కలిసి రు.20 వేలు రూపాయల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేయడం జరిగిందని ఆటో యూనియన్ అధ్యక్షులు పోతిరెడ్డి సాంబయ్య,వైస్ ప్రెసిడెంట్ బొంగు బిక్షపతి, కోశాధికారి మార్క కమలాకర్, కార్యవర్గ సభ్యులు కలిసి అందజేశారు. శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ వారు తోటి కార్మికులకుతాముౕన్నామంటూ ఆపద్బాంధవుల పలువురి ఆటో డ్రైవర్ల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం పట్ల గ్రామస్తులుఅభినందిస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..

### అంగన్వాడి టీచర్ సుజాత



**రేగొండ,ఏప్రిల్28**:గ్రామాల్లోని మూడేళ్ల పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రాలకు పంపించి ఆటపాటలతో అక్షరాభ్యాసం కు ఉపయోగపడే కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రేగొండ మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ టీచర్ మాడగాని సుజాత అన్నారు. విద్యా సంవత్సరం సందర్భం గా సెంటర్లో సోమవారం పిల్లల తల్లులతో సమావేశం నిర్వహిం చారు. సంవత్సరం పాటు పిల్లల అక్షర అభ్యాసం నుంచి ఎల్కేజీ యూకేజీ విద్యను అభ్యసించిన ప్రోగ్రెస్ రిపోర్ట్ పిల్లల తల్లులకు చూపించారు. అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాసం నుంచి పౌష్టికమైన ఆహారం అందజేయడంతో పాటు ఆహార అలవాట్లు, పరిశుభ్రత ఆరోగ్యం ఎత్తు,బరువులను కొలుస్తూ ఆరోగ్యంగా తీర్చిదిద్దడమే అంగన్వాడి కేంద్రాల ఏమని సుజాత పేర్కొన్నారు. అంగన్వాడి సెంటర్ నుంచి పిల్లలకు బాలమృతం గుడ్లు పాలు పౌష్టికాహారం రోజువారిగా అందజేయడం జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పిల్లల తల్లులు సెంటర్కు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుజాత తో పాటు సెంటర్ పరిధి పిల్లల తల్లులు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను తక్షణ మే రద్దు చేయాలి- మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

### - ఆదివాసి , దళిత, గిరిజన, ప్రజా సంఘాల సమన్వయ కమిటీ



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 28** :
ములుగు జిల్లా కేంద్రంలోని రాయల్ ప్లాజా హోటల్లో ఆదివాసి గిరిజన దళిత ప్రజాసంఘాల నాయకులు సమావేశమై కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్గడ్ ప్రభుత్వంతో కలిసి మూడు కోట్ల ఆదివాసీల జీవనమును యుద్ధ యుద్ధ బీతికి నెట్టి వేసింది. అక్కడ నిర్వహిస్తున్న కగార్ సైనిక చర్య మూలం గా నిరాయుదులైన ఆదివాసీలు,మహిళలు,చిన్నపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. అక్కడ ప్రజలు సాధారణ జీవితం గడపలేక భయానక జీవితమును గడుపుతున్నారు. తాగు నీరు ను సేకరించుకోలేని దీన స్థితిలో ప్రజలు వారికి వారే చనిపోయే స్థితి కి చేరుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవన పరిస్థితి నీ అర్థం చేసుకునే విధంగా ప్రభుత్వాల తీరు లేదు, దేశ సరిహద్దు లలో యుద్ధం జరుగుతున్న ప్రాంతాల లోని అక్కడి ప్రజలకు సాగు నీరు, తాగు నీరు, ఆహారము వైద్య సదుపాయాలను కల్పిస్తున్నారు. కానీ ఇక్కడ ప్రభుత్వాలు ఆదివాసుల పట్ల కనీస ధర్మం కూడా పాటించకుండా ఆహారము, నీళ్లకు వైద్య సదుపాయాలను దూరం చేసి తమంత తామే చనిపోయే విధం గా ప్రభుత్వాలు వ్యవహరిం చడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కగార్ సైనిక చర్య ను నిలిపి వేసి,ఆదివాసి ప్రాంతం లో అభివృద్ధి నీ స్థాపించుటకు తక్షణం మావోయిస్టు పార్టీతో చర్చలు జరపడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని ఈ సమావేశం డిమాండ్ చేస్తోంది .ఈ విషయమై 30/4/2025 బుధ వారం రోజున ములుగు పట్టణ కేంద్రం లో "శాంతి ర్యాలీ" నిర్వహించి కలెక్టర్ గారికి మెమొరాండం ఇవ్వాలని తీర్మానించడం జరిగింది. ఆదివాసుల పై అమానవీయ మైన మానవ హననాన్ని నిలిపి వేసి, కేంద్ర బలగాలను వెనక్కి రప్పించాలని కోరుతూజరగబోయే శాంతి ర్యాలీ లో యువత, బుద్ధి జీవులు, మహిళలు, ప్రజా సంఘాలు, అన్ని కుల సంఘాలు, హక్కుల సంఘాలు స్వచ్ఛందంగా పాల్గొని శాంతి ర్యాలీ నీ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశం వట్టం ఉపేందర్ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమనాల లక్ష్మయ్య, గోర్ సభ జాతీయ అధ్యక్షుడు జై సింగ్ రాథోడ్,తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, శాంతి కలగాలని కమిటీ సభ్యులు సోమ రామ్మూర్తి, ఎం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య, గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గూగులోత్ కిషన్ నాయక్,గోర్ సభ రాష్ట్ర అధ్యక్షుడు మంగిలాల్ నాయక్, ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజాల భిక్షపతి , ట్రైబల్ డెమోక్రాటిక్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్ సింగ్,తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, ఎల్ యచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమ్మయ్య రాథోడ్, ఏం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు నెమలి నర్సయ్య, భారత రాజ్యాంగ పరిరక్షణ నాయకులు జన్ను రవి, మేడారం ట్రస్టు బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్, ఏ యస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, ఏ యస్ యు నాయకులు ఇర్ప సునీల్,తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య, రాష్ట్ర కార్యదర్శులు చింత కృష్ణ, పునేం బాలకృష్ణ, ములుగు, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా అధ్యక్షులు వట్టం జనార్ధన్, దుగ్గొరపు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## అధిక శిక్షలు పడేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటున్నాము

### రాచకొండ సిపి సుదీర్ బాబు.



**రాచకొండ ఏప్రిల్ 28,** : రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ కేసులను వేగంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని షెడ్యూల్ కులాల,షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.సోమవారం రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల , షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో షెడ్యూల్ కులాలపై దాడులు, వివక్షలకు సంబంధించిన కేసుల పరిణామాలపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశీలించి, వీలైనంత త్వరగా విచారణ పూర్తిచేసి న్యాయం అందించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం (అట్రాసిటీస్ యాక్ట్) కింద నమోదైన ప్రతి కేసు పట్ల కూడా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ తమ కమిషనరేట్ పరిధి లో ఎస్సీ, ఎస్టీ కేసుల్లో విచారణను వేగవంతం చేయడం ద్వారా అధిక శిక్షలు పడేలా చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. న్యాయ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, బాధితులకు న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, డిసిపి మల్కాజ్ గిరి పద్మజ ఐపిఎస్, డిసిపిఎల్బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, యాదాద్రి అక్షాన్స్ యాదవ్ ఐపీఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి అడ్మిన్ ఇందిర, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహారెడ్డి, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి,

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఉగ్రవాదులకు బలమైన సందేశం పంపుదాం



**న్యూఢిల్లీ :** కశ్మీర్ – భూతల స్వర్గం. భారతదేశానికి గర్వకారణం. ప్రతి భారతీయుడు కనీసం ఒక్కసారైనా సందర్శించాలని కలలు కనే ప్రాంతం. దాని అందమైన లోయలు, మంచుతో కప్పబడిన శిఖరాలు, ప్రశాంతమైన సరస్సులు లక్షలాది పర్యాటకులను ఆకర్షిస్తాయి. అయితే, ఈ అందమైన నేలపై ఇటీవల పహల్ గాం వద్ద జరిగిన ఉగ్రవాద దాడి మరోసారి అలజడి సృష్టించింది. అమాయక పర్యాటకులను, స్థానికులను లక్ష్యంగా చేసుకుని జరిపిన ఈ అకృత్యం, కశ్మీర్ లో శాంతిని, స్థిరత్వాన్ని దెబ్బతీయాలనే ఉగ్రవాదుల దుష్ట పన్నాగాలను మరోసారి బయటపెట్టింది. ఈ దాడి తర్వాత, భయం కారణంగా వేలాది మంది పర్యాటకులు కశ్మీర్ ను విడిచివెళ్లారు. అనేక మంది తమ ప్రయాణ ప్రణాళికలను, టికెట్లను రద్దు చేసుకున్నారు.దీంతో కశ్మీర్ పర్యాటక రంగం ఒక్కసారిగా కుదేలయ్యే పరిస్థితి ఏర్పడింది.– పర్యాటకమే కశ్మీర్ జీవనాధారం.. ఉగ్రవాదుల కుట్ర పర్యాటకంపైనే!వేసవి కాలం కశ్మీర్ కు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండే సమయం. ఏడాది పొడవునా ఎదురుచూసే ఈ సీజన్ లోనే స్థానిక ప్రజలకు ఆదాయం, ఉపాధి లభిస్తాయి. పహల్ గాం, గుల్ మార్గ్, శ్రీనగర్ వంటి ప్రాంతాల్లో హోటళు,, షికారాలు, టాక్సీ డ్రైవర్లు, హ్యాండీక్రాఫ్ట్ అమ్మేవారు... ఇలా లక్షలాది మంది స్థానికులు పూర్తిగా పర్యాటకంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కశ్మీర్ లో పర్యాటకం వృద్ధి చెందితేనే ఆ ప్రాంతం ఆర్థికంగా బలపడుతుంది, అభివృద్ధి చెందుతుంది.కానీ, ఉగ్రవాదుల కుట్ర వేరే ఉంది. పర్యాటకాన్ని లక్ష్యంగా చేసుకోవడం ద్వారా వారు కశ్మీర్ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చాలని చూస్తున్నారు. స్థానిక ప్రజలకు ఉపాధి లేకుండా చేసి, వారిని ఆర్థికంగా బలహీనపరిచి, వారిలో అసంతృప్తిని పెంచి, తిరిగి ఉగ్రవాద మార్గంలోకి లేదా పాకిస్తాన్ వైపు మళ్లించాలనేది వారి నీచమైన ఆలోచన. కశ్మీర్ ను భారతదేశం నుండి దూరం చేయడానికి, కశ్మీరీలను ఒంటరి చేయడానికి వారు చేస్తున్న ప్రయత్నాల్లో ఈ దాడులు ఒక భాగం. పర్యాటకుల రాకపోకలు తగ్గిపోతే, కశ్మీర్ ను వేరుచేయడం సులభం అవుతుందని వారు భావిస్తున్నారు.– భయపడతామా? అస్సలు లేదు! కశ్మీర్ మనది.. మనం వెళ్దాం! అయితే, ఉగ్రవాదుల ఈ కుట్రను భారత ప్రజలు తిప్పికొట్టడానికి సిద్ధమవుతున్నారు. దేశ ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ఒక నూతన స్ఫూర్తి వెల్లువెత్తుతోంది. ఉగ్రవాదులకు భయపడి మనం ఎందుకు వెనక్కి తగ్గాలి? కశ్మీర్ మన భూతల స్వర్గం... దాన్ని సందర్శించే హక్కు మనకుంది. మన సోదర సోదరీమణులైన కశ్మీరీలకు అండగా నిలబడాల్సిన బాధ్యత మనకుంది. ఈ స్ఫూర్తికి నిదర్శనంగా నిన్ననే బాలీవుడ్ నటుడు అతుల్ కులకర్ణి ఒక బలమైన సందేశాన్ని పంపారు. ఉగ్రదాడి జరిగిన అదే పహల్ గాం ప్రాంతాన్ని సందర్శించి, ఉగ్రవాదులకు భయపడబోమని చాటిచెప్పారు. పర్యాటకులకు ధైర్యాన్ని నింపడానికి, కశ్మీరీల ఉపాధికి మద్దతుగా నిలవడానికి ఆయన ఈ సాహసోపేతమైన అడుగు వేశారు. ఆయన తన సందేశంలో ఉగ్రవాదానికి భయపడేది లేదని కశ్మీర్ ను సందర్శించాలని మన నేలను మనం కాపాడుకోవాలని.. కశ్మీరీలకు మనం ఉపాధి చూపించాలంటూ పిలుపునిచ్చాడు. "కశ్మీర్ అద్భుతమైన ప్రదేశం. అక్కడి ప్రజలు ఎంతో మంచివారు. ఉగ్రవాదుల భయానికి తలొగ్గి పర్యాటకాన్ని ఆపేస్తే, అది ఉగ్రవాదులకు మనం దొరికిపోయినట్లే. మనం ఉగ్రవాదుల మీద పోరాటం ఆపకూడదు, అదే సమయంలో కశ్మీర్‌కు మద్దతుగా నిలబడాలి. దేశ ప్రజలంతా కశ్మీర్‌ను సందర్శించి, అక్కడి ప్రజలకు అండగా ఉన్నామని చాటాలి" అని అతుల్ కులకర్ణి స్పష్టం చేశారు. తాను ఇకముందు కూడా కశ్మీర్‌ను సందర్శిస్తూనే ఉంటానని ఆయన తెలిపారు.అతుల్ కులకర్ణి చర్య కేవలం ఒక పర్యటన కాదు.., అది ఒక బలమైన ప్రతిఘటన. ఉగ్రవాదంపై, భయంపై ఆయన వేసిన అడుగు. భయం, అభద్రతా భావంతో వెనకడుగు వేస్తున్న సమయంలో, ధైర్యంగా ముందుకు వచ్చి కశ్మీర్ ప్రజలకు సంఘీభావం తెలపడం ఆయన గొప్ప మనస్సుకు, పట్టుదలకు నిదర్శనం. కశ్మీర్ పర్యాటక రంగాన్ని, తద్వారా అక్కడి ప్రజల జీవనోపాధిని కాపాడటం కూడా ఉగ్రవాదంపై పోరాటంలో ఒక భాగమేనని ఆయన తన చర్య ద్వారా చాటిచెప్పారు.

–యువత నిర్ణయం: తదుపరి ట్రిప్ కశ్మీర్ కే!అతుల్ కులకర్ణి సందేశం దేశవ్యాప్తంగా అనేక మందిని ప్రభావితం చేసింది. వేసవి సెలవుల్లో విదేశాలకు లేదా దేశంలోని ఇతర ప్రాంతాలకు వెళ్లాలని ప్రణాళికలు వేసుకున్న చాలా మంది యువత ఇప్పుడు పునరాలోచనలో పడ్డారు. "కశ్మీర్ మన దేశంలో భాగం. ఉగ్రవాదులకు భయపడి మనం అక్కడికి వెళ్లకుండా ఉంటే, అది వారికి విజయం సాధించినట్లే అవుతుంది. మన ప్రజలను మనం ఒంటరి చేసినట్లే అవుతుంది" అని వారు బలంగా భావిస్తున్నారు. ఇప్పటికే ట్రిప్స్ ప్లాన్ చేసుకున్నవారు సైతం వాటిని ఎలాగూ రద్దు చేసుకోలేరు కాబట్టి, తదుపరి పర్యటన కశ్మీర్ కే వెళ్లాలని నిర్ణయించుకుంటున్నారు. దేశాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు, కశ్మీరీలకు అండగా నిలబడాల్సిన అవసరాన్ని గుర్తించారు. మన పర్యటన దొరుకుతుంది.

# పాకిస్థాన్‌కు భారీ షాక్ నోరు కట్టేసిన భారత్




**న్యూఢిల్లీ :** జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం.. కేంద్ర ప్రభుత్వం దాయాది దేవం పాకిస్తాన్‌పై ఉక్కు పిడికిలితో విరుచుకుపడుతోంది. పాకిస్థాన్ పౌరులను దేశం నుంచి వెళ్లిపోవాలని ఆదేశించడంతో పాటు.. వారిని ఉన్నపళాన పంపించేస్తున్నారు కూడా.. ఈ క్రమంలో తాజాగా కేంద్రం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా పాకిస్థాన్ యూట్యూబ్ ఛానెళ్లపై వేటు వేసింది. సుమారు 16 యూట్యూబ్ ఛానెళ్లను నిషేధిస్తూ.. కేంద్ర హెూం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఏం చేస్తున్నారు పాకిస్థాన్ యూట్యూబర్లు, అక్కడి పౌరులు.. కొందరు యూట్యూబ్ చానెళ్ల ద్వారా.. భారత్‌పై విషం కక్కుతున్నారు. పహల్గాం దాడికి.. పాకిస్థాన్‌కు సంబంధం లేదని.. భారత్ రెచ్చగొట్టేలా చేస్తోందని వ్యాఖ్యలు చేస్తు న్నారు. ఇక, సింధు నది జలాలపై మరింత ఎక్కువగా విష ప్రచారం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా ఇవి కుప్పలు తెప్పలుగా వస్తున్నాయి. దీంతో జమ్ము కశ్మీర్‌లో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఏర్పడింది. పైగా.. యువత రెచ్చిపోయే అవకాశం ఉందని గ్రహించిన కేంద్రం ఈ చానెళ్లపై వేటు వేసింది.అదేవిధంగా పాకిస్థాన్ మీడియా చానెళ్లను కూడా కేంద్రం నిషేధించింది. ఎంటర్‌టైన్‌మెంట్ మీడియాకు చెందిన 16 ఛానళ్లను కూడా నిలిపివేసింది. వీటిలో కీలకమైన డాన్, జియో న్యూస్, సామా టీవీలు ఉన్నాయి. అదేవిధంగా పాకిస్థాన్‌కు చెందిన జర్నలిస్టుల సామాజిక మాధ్యమ ఖాతాలపైనా నిషేధం విధించారు. మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ ఛానల్ ను కూడా నిషేధించారు. దీంతో పాకిస్థాన్ చేస్తున్న విష ప్రచారాన్ని అడ్డుకోవడంతోపాటు ఆదేశం నోరు నొక్కినట్టు అయింది.

# గడువు ముగిసిన తర్వాత భారత్ లో ఉండే పాకిస్తానీలకు ఏం జరుగుతుంది



**న్యూఢిల్లీ :** పహల్గాం ఉగ్రఘటన నేపథ్యంలో భారత్ చేపట్టిన పలు చర్యల్లో ఒకటి దేశంలోని పాకిస్తానీయులు భారతదేశాన్ని విడిచి పెట్టి వెళ్లాలని. వీసాలకు అనుగుణంగా టైం లైన్ ఇచ్చి మరీ వారు వెళ్లిపోవాలని ఆదేశించారు. ఇంతవరకు బాగానే ఉంది. మరి.. గడువు ముగిసిన తర్వాత కూడా భారత్ లో ఉండే పాకిస్తానీయులను ఏం చేస్తారు? అన్న ప్రశ్న రాక మానదు. ఇప్పటికే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా.. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న పాకిస్తానీయుల వివరాల్ని వెల్లడించి.. వారిని గుర్తించి వెనక్కి పంపే ఏర్పాట్లు చేయాలని కోరటం తెలిసిందే.సార్క్ వీసాల కింద భారత్ లో ఉన్న పాకిస్థానీయులు ఏప్రిల్ 26లోపు (ఇప్పటికే ఆ గడువు ముగిసింది) దేశాన్ని వీడాలని.. వైద్య వీసాల కింద వచ్చిన వారికి ఈ నెల 29 వరకు గడువు ఉంది. బిజినెస్.. విజిటర్.. స్టూడెంట్ తదితర 12 విభాగాల్లో వీసాలు ఉన్న వారు ఏప్రిల్ 27 నాటికి వెళ్లిపోవాలని స్పష్టం చేసింది. ఈ గడువు నిన్నటితోముగిసింది. దీంతో.. వైద్యం కోసం వచ్చే వారి గడువు రేపటి(మంగళవారం)తో ముగియనుంది.నిబంధనల పరకారం గడువు తీరిన తర్వాత కూడా భారతదేశంలో ఉండటం వీసా నిబంధనల్ని ఉల్లంఘించటమే అవుతుంది. ఇలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని అదుపులోకి తీసుకొని అరెస్టు చేయొచ్చు. వారిపై విచారణ చేపట్టి మూడేళ్లు జైలుశిక్ష.. రూ.3 లక్షలు ఫైన్ విధించొచ్చు. ఈ రెండింటిని కూడా విధించే వీలుంది. తాజా పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ జాతీయులు అటారీ – వాఘా సరిహద్దు నుంచి మూడు రోజుల్లో 509 మంది వెళ్లిపోయారు. పాకిస్తాన్ లో ఉన్న 745 మంది భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు.

## పాక్ గగనతలం అందుబాటులో లేకపోతే విమాన ఛార్జీలు



**న్యూఢిల్లీ :**పహల్గామ్ ఉగ్రదాడిలో మరోసారి పాకిస్తాన్ కుట్ర బయటపడింది. కానీ ఎప్పటిలాగే పాకిస్తాన్ ఈ ఆరోపణలను ఖండిస్తోంది. అయితే, ఈసారి భారత ప్రభుత్వం మాత్రం ఎలా ఒంటి రాజీకి వచ్చేలా కనిపించడం లేదు. భారత ప్రభుత్వం పాక్ మీద వీసాల రద్దు నుంచి సింధు జలాల ఒప్పందం నిలిపివేత వరకు ఐదు కీలక చర్యలను తీసుకున్నట్లు ప్రకటించింది. దీనికి ప్రతిస్పందనగా పాకిస్తాన్ కూడా భారతీయ విమానయాన సంస్థల కోసం తన గగనతలాన్ని మూసేస్తున్నట్లు ప్రకటించింది
అయితే, ఈ నిషేధం అంతర్జాతీయ విమానయాన సంస్థలకు వర్తించదు. అంటే అంతర్జాతీయ విమానయాన సంస్థలు పాకిస్తాన్ గగనతలాన్ని ఉపయోగించి భారతదేశంలో ల్యాండ్ కావచ్చు. కానీ, పాకిస్తాన్ తీసుకున్న ఈ నిర్ణయం భారతీయ విమానయాన సంస్థలకు మాత్రం కాస్త టెన్షన్ పెంచెంది.పాకిస్తాన్ విధించిన ఈ నిషేధం వల్ల న్యూఢిల్లీ విమానాశ్రయం నుండి బయలుదేరే విమానాలపై ఎక్కువ ప్రభావం పడింది. ఇక్కడి నుండి పశ్చిమ దేశాలు, మధ్యప్రాచ్యం, ఉత్తర అమెరికా వెళ్లే విమానాల టిక్కెట్లు పెరిగే అవకాశం ఉంది.వాస్తవానికి, పాకిస్తాన్ గగనతలం మూసివేయడంతో ఢిల్లీ విమానాశ్రయం నుంచి బయలు దేరే విమానాలు ఇతర వైమానిక మార్గాలను ఉపయోగించాల్సి వస్తోంది. చాలా విమానాలు అరేబియా సముద్రం, ఇరాన్, అజర్‌బైజాన్ గగనతలాన్ని ఉపయోగిస్తున్నాయి.

## కుటుంబాన్ని పాక్ ఆర్మీ చీఫ్ దేశం దాటించేశాడా



**న్యూఢిల్లీ :** భారత్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో పాకిస్తాన్ ఆర్మీలో యుద్ధ భయాలు నెలకొన్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తన కుటుంబాన్ని దేశం దాటించి, విదేశాలకు పంపారనే బలమైన టాక్ నడు స్తోంది. ఈ చర్య పాక్ సైనికుల్లో తీవ్ర ఆందో ళనకు, మనోధైర్యం సన్నగిల్లడానికి కారణమవుతోందని పలు నివేదికలు పేర్కొంటున్నాయి.కాశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన దాడి అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్తాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం, అటు అంతర్జాతీయంగా అమెరికా సైతం జనరల్ మునీర్‌ను అల్–ఖైదా చీఫ్ ఒసామా బిన్ లాడెన్‌తో పోల్చిందనే వార్తలు రావడం వంటి పరిణామాల నేపథ్యంలో పాకిస్తాన్‌లో యుద్ధ వాతావరణం నెలకొందని చెబుతున్నారు. ఒకవేళ భారత్‌తో యుద్ధం అనివార్యమైతే, తన కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆర్మీ చీఫ్ మునీర్ వారిని విదేశాలకు పంపినట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.ఆర్మీ చీఫ్ స్థాయిలోనే ఇలాంటి భయం నెలకొని, కుటుంబాన్ని దేశం వదిలి పంపడం పాకిస్తాన్ సైనికులపై తీవ్ర ప్రభావం చూపుతోందని సమాచారం.

## హైవేలపై కనిపించే మైలురాళ్ల రంగుల అర్థం ఏంటో తెలుసా




**న్యూఢిల్లీ :** ప్రతి రోజూ మనకు ఎన్నో కొత్త విషయాలు కనిపిస్తూనే ఉంటాయి. కొన్నింటిని మనం అస్సలు పట్టించుకోము. అయితే వాటి గురించి తెలిసినప్పుడు.. "ఇంతకు ముందు ఎందుకు గమనించలేదా అని ఆశ్చర్యపోతాము. మీరు ఎప్పుడైనా హైవే మీద ప్రయాణిస్తున్నప్పుడు రోడ్డు పక్కన వేర్వేరు రంగుల రాళ్లను చూసే ఉంటారు. ఈ రాళ్లపై వివిధ వివరాలు రాసి ఉంటాయి. వీటినే మైలురాళ్లు అంటారు. అయితే ఈ రంగులకు అర్థం ఏమిటో తెలుసా.. ప్రతి రంగుకు ఓ అర్థం ఉంటుంది. వాటి గురించి వివరంగా తెలుసుకుందాం.యెల్లో మైల్ స్టోన్‌చాలా రహదారులపై మీరు యెల్లో మైల్ స్టోన్ ని చూసి ఉంటారు. ఇది కేవలం జాతీయ రహదారులపై మాత్రమే కనిపిస్తుంది. ఇవి ఉంటే మీరు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నారని దీని అర్థం. ఈ రహదారులు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటాయి. వీటి నిర్మాణం, మెయింటెనెన్స్ బాధ్యత నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు ఉంటుంది.బ్లాక్ లేదా వైట్ మైల్ స్టోన్‌మీరు ఏదైనా పెద్ద నగరం లేదా జిల్లాలోకి ప్రవేశిస్తున్నప్పుడు అక్కడ బ్లాక్ లేదా వైట్ కలర్ మైల్ స్టోన్స్ కనిపిస్తుంటాయి. ఈ రోడ్ల మెయింటెనెన్స్ మున్సిపల్ కార్పొరేషన్ చూసుకుంటుంది.

# విశాఖ కొత్త మేయర్ పీలా శ్రీనివాస్



**విశాఖ:**మహా విశాఖ నగర పాలక సంస్థ కొత్త మేయర్ గా పీలా శ్రీనివాసరావు సోమవారం ఎన్నిక అయ్యారు. ఆయన ఎన్నికకు అవసరమైన 58 మంది సభ్యుల మద్దతు లభించింది. దాంతో ఆయన ఎన్నికను అధికారులు ఆమోదించారు.
మేయర్ ఎన్నిక కోసం ఒకే ఒక నామినేషన్ పీలా నుంచి మాత్రమే వచ్చింది. దాంతో పోటీయే లేకుండా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా అధికారులు ప్రకటించారు. ఇ9క పీలా శ్రీనివాసరావు టీడీపీకి చెందిన కార్పోరేటర్ కాగా ఆయన పేరుని జనసేన ఎమ్మెల్యే వంశీ క్రిష్ణ శ్రీనివాస్ ప్రతిపాదించారు. బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్న విష్ణు కుమార్ రాజు ఆ ప్రతిపాదనకు మద్దతు ప్రకటించారు.విశాఖ నగర టీడీపీలో పీలా శ్రీనివాసరావు సీనియర్ మోస్ట్ లీడర్. ఆయనకు అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయి. 2021లో జరిగిన జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థిగా పీలా పేరునే పార్టీ ప్రకటించింది. ఇపుడు కూడా ఆయనకే టీడీపీ అధినాయకత్వం అవకాశం ఇవ్వడం ద్వారా ఆయన మీద ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంది అని అంటున్నారు ఇక పీలా విషయానికి వస్తే ఆయనకు ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయి. ప్రజా సమస్యల విషయంలో ఆయన ఎపుడూ వెనక్కి తగ్గేది ఉండదని చెబుతారు.ఆయన ముందు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికే చూస్తారు. నిత్యం ప్రజలతో మమేకం కావడం ఆయనకు ఉన్న అతి పెద్ద అనుకూలత. విశాఖ నగరం అభివృద్ధి విషయంలో ఆయనకు పూర్తి అవగాహన ఉంది. దాంతోనే ఆయనకు టీడీపీ కూటమి విశాఖ ప్రధమ పౌరుడిగా అవకాశం కల్పించింది అని అంటున్నారు.ఇదిలా ఉంటే నాలుగేళ్ళ క్రితమే పీలా మేయర్ కావాల్సి ఉంది. కానీ 58 మంది మ్యాజిక్ ఫిగర్ కి సరిపడా సీట్లు దక్కలేదు. అప్పటికీ 30 మంది దాకా కార్పోరేటర్లను గెలుచుకుని టీడీపీ తన సత్తా చాటింది. ఇక వైసీపీ మేయర్ పదవీ కాలం నాలుగేళ్ళు పూర్తి కావడంతో అవిశ్వాసం ప్రవేశపెట్టారు. దానికి బీజేపీ జనసేనల నుంచి మద్దతు లభించడం వైసీపీ నుంచి పెద్ద ఎత్తున కార్పోరేటర్లు ఈ వైపుగా రావడంతో మేయర్ ని దించేందుకు అవసరం అయిన మెజారిటీ టీడీపీ కూటమికి దక్కింది.అలా ఈ నెల 19న వైసీపీ మేయర్ హరి వెంకట కుమారిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ద్వారా, టీడీపీ కూటమి వైసీపీ నుంచి జీవీఎంసీ పీఠాన్ని కైవశం చేసుకుంది. మొత్తం మీద చూస్తే విశాఖ కార్పోరేషన్ మీద టీడీపీ జెండా ఇపుడు మరోసారి ఎగురుతోంది. విశాఖ నగరంలో బలం ఉండి కూడా మేయర్ పీఠం టీడీపీకి దక్కకపోవడం ఇప్పటిదాకా ఉన్న లోటు. ఆ లోటుని పీలా రూపంలో ఆ పార్టీ భర్తీ చేసుకున్నట్లు అయింది.ఏపీలో కూటమి అధికారంలో ఉన్నందువల్ల అంటున్నారు.

# పోటుకు రూ.2 లక్షలు ఫిక్స్ చేసి ఏసేశారట



**అమరావతి:**ఏపీ వ్యాప్తంగా సంచలనంగా మారిన తెలుగుదేశం పార్టీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి హత్య ఉదంతానికి సంబంధించిన కొత్త విషయాలు వెలుగు చూస్తున్నాయి. హత్య జరిగిన రెండు వారాలు దాటుతున్నా.. ఈ హత్యకు కీలక సూత్రధారితో పాటు.. దారుణ హత్య చేసిన వారిలో కీలకవ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దాదాపు మూడు నెలల ప్లానింగ్.. రెండు వారాలకు పైనే రెక్కీ నిర్వహించినన తర్వాతే తమ ప్లాన్ ను అమలు చేసినట్లుగా పోలీసుల విచారణలో తేలింది.ఈ హత్యకు సంబంధించి మరో కీలక అంశాన్ని పోలీసులు గుర్తించారు. హత్య చేసేందుకు మాట్లాడిన సందర్భంగా.. ఎన్ని కత్తి పోట్లు ఎక్కువ వేయగలిగితే.. అన్ని వేయాలని.. ఒక్కో కత్తి పోటుకు రూ.2 లక్షలు చొప్పున ఆఫర్ చేసినట్లుగా చెబుతున్నారు. నిందితులకు.. సూత్రధారులకు మధ్య నడిచిన లావాదేవీలు పూర్తిగా వెల్లడి కావాలంటే.. కీలక సూత్రధారిని పోలీసులు అదుపులోకి తీసుకోవాల్సి ఉంటుంది.పోలీసు వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం.. హత్య జరిగిన వెంటనే ఇద్దరు కీలక వ్యక్తులు అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయినట్లుగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వీరి కోసం హైదరాబాద్.. విశాఖపట్నం తదితర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నారు. తాను దిగిన అన్నీ రంగాల్లో దూసుకెళ్లిపోతున్న వీరయ్యకు వ్యతిరేకలందరిని ఒక తాటి మీదకు తీసుకొచ్చి.. మర్డర్ ప్లాన్ చేసినట్లుగా భావిస్తున్నారు. వీరయ్య హత్య కేసులో కీలక నిందితుడికి వైసీపీకి చెందిన ముఖ్యనేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇతడికి పేకాట ఎక్కువగా ఆడే అలవాటు ఉంటారని.. కొందరు వైసీపీ నేతలు అయితే.. నిందితుడి ఇంటికి వెళ్లి మరీ తీసుకెళతారని చెబుతున్నారు. అంతేకాదు జిల్లాకుచెందిన మాజీ ఎమ్మెల్యేతోనూ సన్నిహితంగా ఉంటారని చెబుతున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే హైదరాబాద్ లోనూ ఇతడికి కీలక స్థానాల్లో ఉండే అధికారులతో లింకులు ఉన్నట్లుగా సమా చారం. నిందితుడికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి నెట్ వర్కు ఉందని అనుమానిస్తున్నారు.హత్యకు ప్లాన్ చేసిన సంద ర్భంగా నిందితులు ఒంగోలు త్రోవగుంట సమీపంలో ఒక లాడ్జిని తీస ుకొని వీరయ్య చౌదరి రోజువారీ కదలికల్ని గుర్తించినట్లుగా తెలుస్తోంది. ఈ కేసు ఒక కొలిక్కి రావాలంటే హత్యకు కీలక నిందితుడితోపాటు.. దారుణంగా ప్లాన్ చేసిన వాడు దొ రికి తే నే.. ఈ హత్య అసలు ఉద్దేశాలు వెలుగు చూస్తాయని చెబుతున్నారు.

## ఓటీటీ, సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్ కేంద్రాన్ని సూటిగా కోరిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ :**పలు ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న అశ్లీల, లైంగిక అసభ్యకర కంటెంట్‌ను నియంత్రించాల్సిన ఆవశ్యకతపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై న్యాయస్థానం స్పందించింది. ఈ అంశంపై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు ఓటీటీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.సోమవారం నాడు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది. ఓటీటీ, సామాజిక మాధ్యమాల్లోని లైంగిక అసభ్యకరమైన కంటెంట్‌ను నిషేధించేందుకు ఒక నేషనల్ కంటెంట్ కంట్రోల్ అథారిటీని ఏర్పాటుచేసి, తగిన మార్గదర్శకాలు జారీ చేయాలని ఐదుగురు పిటిషనర్లు తమ అభ్యర్థనలో కోరారు.ఈ అంశంపై ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి సుప్రీంకోర్టు కేంద్రం నుంచి సమాచారం కోరింది. దీనికి కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బదులిస్తూ.. అశ్లీల కంటెంట్‌ను నియంత్రించడానికి ఇప్పటికే కొన్ని నిబంధనలు అమలులో ఉన్నాయని, భవిష్యత్తులో ఈ విషయంలో మరిన్ని కఠినమైన నిబంధనలను తీసుకువస్తామని తెలిపారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఓటీటీ, సోషల్ మీడియాలో వస్తున్న ఇలాంటి కంటెంట్ కారణంగా పిల్లలు, యువతతో పాటు పెద్దల ఆలోచనలు కూడా కలుషితమవుతున్నాయని పేర్కొంది. ఇది వికృతమైన, అసహజమైన లైంగిక ధోరణులకు దారితీస్తుందని, తద్వారా దేశంలో నేరాల రేటు పెరిగే ప్రమాదం ఉందని ధర్మాసనం హెచ్చరించింది.ఈ సందర్భంగా, పిటిషనర్ లేవనెత్తిన అంశం పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాల పరిధిలోని ఒక ముఖ్యమైన సమస్య అని ధర్మాసనం అభిప్రాయపడింది. దీనిపై జస్టిస్ బీఆర్ గవాయ్ మాట్లాడుతూ.. తాము ఇప్పటికే పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నామని తమపై ఆరోపణలు వస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై కేంద్రంతో పాటు సంబంధిత ప్లాట్‌ఫామ్‌ల నుంచి సుప్రీంకోర్టు వేచిచూడనుంది.

## రికార్డు ఉష్ణోగ్రతలు ఇటు వర్షాలు, ఈ ప్రాంతాలకు తాజా హెచ్చరిక



**విజయనగరం :**తెలుగు రాష్ట్రాల్లో వాతావరణంలో భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒక వైపు రికార్డు స్థాయి లో ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. మరో వైపు వర్షాలు కొనసాగుతున్నాయి. మరో రెండు రోజులు ఇదే రకమైన పరిస్థితులు కొనసాగే అవకాశం ఉండటంతో.. అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 40–42 డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉండగా, ఉత్తరకోస్తా జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తెలంగాణ లోనూ ఎండలు దారెత్తిస్తున్నాయి.
తాజా అలర్ట్ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ తాజా అలర్ట్స్ జారీ చేసింది. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉండగా, అల్లూరి జిల్లాలో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని తెలిపింది.

# అక్షయ తృతీయకు ముందే లక్ష్మీ కటాక్షం..

**హైదరాబాద్ :**బంగారం, వెండి కొనుగోలు చేసే వారికి నిజంగా ఇది శుభవార్తే. అక్షయ తృతీయ పండుగ సమీపిస్తున్న తరుణంలో పసిడి, వెండి ధరలు ఒక్కసారిగా దిగిరావడంతో మార్కెట్‌లో సందడి నెలకొంది. గత కొన్ని రోజులుగా తగ్గుతున్న ధరలు నేడు మరింతగా పతనమవడంతో కొనుగోలుదారులు ఆనందంతో మునిగి తేలుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ కూడా కావడంతో ఈ ధరల తగ్గుదల మరింత ఊతమిచ్చేలా ఉంది. అసలు బంగారం, వెండి ధరలు ఎందుకు తగ్గుతున్నాయి? ప్రస్తుత ధరలు ఎలా ఉన్నాయి? కొనుగోలుదారులకు ఇది మంచి సమయమేనా? వివరంగా తెలుసుకుందాం..బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా దిగిరావడంతో కొనుగోలుదారులకు పండగ వాతావరణం నెలకొంది. గత కొన్ని రోజులుగా తగ్గుముఖం పట్టిన బంగారం ధరలు, నేడు ఏకంగా తులంపై రూ. 620కి పైగా పతనమయ్యాయి. వెండి ధర కూడా భారీగా తగ్గింది. దీంతో అక్షయ తృతీయ పండుగకు ముందుగానే ధరలు కుప్పకూలడంతో, ఇది కొనుగోలుదారులకు నిజంగా అదృష్టంగా భావిస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్ కూడా కావడంతో ఈ



అవకాశాన్ని అందిపుచ్చుకుని భారీగా కొనుగోళ్లు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గత వారం రోజుల్లోనే బంగారం ధర దాదాపు రూ.1000కి పైగా తగ్గడం విశేషం. ఇక వెండి ధర ఒక్కరోజే రూ.1400 మేర తగ్గింది.మరికొన్ని రోజుల్లో అక్షయ తృతీయ రాబోతోంది. ఈ రోజున బంగారం లేదా ఇతర విలువైన లోహాలు కొనడం అత్యంత శుభప్రదంగా భావిస్తారు. బంగారం ధరలు ఇప్పటికీ రికార్డు స్థాయిలో ఉన్నప్పటికీ, గత వారం నుండి క్రమంగా తగ్గుతూ వస్తోంది. అక్షయ తృతీయ సందర్భంగా బంగారం కొనడం అనేది భారతదేశంలో శతాబ్దాలుగా వస్తున్న ఆచారం. ఈ ఏడాది అక్షయ తృతీయ ఏప్రిల్ 30న వస్తోంది. బంగారం ధరలు తగ్గుతున్న ఈ తరుణంలో కొనుగోలుదారులు ఆచితూచి వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు.ఇదే ట్రెండ్ కొనసాగితే బంగారం ధర రూ.56,000 స్థాయికి చేరుకోవచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.ప్రస్తుత ధరల ప్రకారం 22 క్యారెట్ల బంగారం ఒక గ్రాము ధర రూ. 62 తగ్గి రూ. 8,940కి చేరింది. 24 క్యారెట్ల బంగారం ఒక గ్రాము ధర రూ. 68 తగ్గి రూ. 9,753 వద్ద ఉంది. ఈ లెక్కన 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 89,400 (నిన్నటి ధర రూ. 90,020), 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 97,530 (నిన్నటి ధర రూ. 98,210),10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర రూ. 73,150 (నిన్నటి ధర రూ. 73,660) వద్ద ట్రేడవుతోంది.ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖ పట్నం, అమరావతిలలో కూడా ఇదే ధరలు కొనసా గుతున్నాయి. వెండి ధరల విషయానికి వస్తే.. ఢిల్లీ, ముంబై, కోల్‌కతాలో కేజీ వెండి ధర రూ. 1,00,500 ఉండగా.

# పాకిస్తానీలకు భారత్ ఎన్ని రకాల వీసాలు ఇచ్చేది వాటిలో పవర్ఫుల్ వీసా ఏది

**న్యూఢిల్లీ :**పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ మీద కఠిన చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా పాకిస్తాన్ తో సార్క్ వీసాను తక్షణమే రద్దు చేసింది. మెడికల్ వీసా ఉన్నవారు మినహా ఏప్రిల్ 27 వరకు భారతదేశంలో ఉన్న పాకిస్తానీయులకు ఇదే చివరి తేదీ. ఇప్పుడు పాకిస్తానీయులు భారత్ నుంచి వెళ్లకపోతే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్తాన్‌కు ఎన్ని రకాల వీసాలు ఇచ్చేది. వాటిలో అత్యంత పవర్ ఫుల్ వీసా ఏది అనే విషయాలను తెలుసుకుందాం.గురువారం భారత ప్రభుత్వం కొన్ని ప్రత్యేక వర్గాల వారిని మినహాయించి.. మిగిలిన పాకిస్తాన్ పౌరులందరి వీసాలను ఏప్రిల్ 27నుంచి రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ విషయంలో కేంద్ర మంత్రి అమిత్ షా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడి ఈ ఆదేశాలను అమలు చేయాలని కోరారు.ఈ ఉత్తర్వులో సార్క్ వీసా, బిజినెస్ వీసా, వీసా ఆన్ అరైవల్, జర్నలిస్ట్ వీసా, మెడికల్ వీసా, ట్రాన్సిట్ వీసా, ఫిల్మ్ వీసా, పర్వతారోహణ వీసా, కాన్ఫరెన్స్ వీసా, విజిటర్ వీసా, స్టూడెంట్ వీసా, తీర్థయాత్ర వీసా, గ్రూప్ టూరిస్ట్ వీసా, పాకిస్తాన్‌లోని మైనారిటీ గ్రూప్ తీర్థయాత్ర వీసాలు వంటి మొత్తం 14 రకాల వీసాలను భారత్ పాకిస్తానీయులకు ఇచ్చేదని పేర్కొన్నారు. దేశం విడిచి వెళ్లే వారందరూ ఈ 12 వర్గాలకు చెందిన వారైతే నిర్ణీత సమయానికి భారత్ విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. సార్క్ వీసా ఉన్నవారికి శనివారం వరకు, మెడికల్ వీసా ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు గడువు విధించారు.ఈ అన్ని వీసాలలో సార్క్ వీసా అత్యంత పవర్ ఫుల్ గా పరిగణించబడేది. ఎందుకంటే ఈ వీసా సార్క్ దేశాలలోని సెలక్ట్ చేసిన పౌరులకు వీసా లేకుండా



ప్రయాణించే సౌకర్యాన్ని కల్పిస్తుంది. సార్క్ వీసా సాధారణంగా ఆ ప్రాంతంలో వీసా నుంచి మినహాయింపు పొందిన వారికి మాత్రమే ఇవ్వబడుతుంది. దీనిని 1992లో ప్రారంభించారు.

# పాకిస్తాన్ కు ఓవైసీ సంచలన వార్నింగ్..



**న్యూఢిల్లీ :** ఇటీవల కాలంలో భారత్–పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడుల నేపథ్యంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ పాకిస్తాన్‌పై చేసిన వ్యాఖ్యలు తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా అణుయుద్ధ బెదిరింపులు, కశ్మీర్‌లో అమాయకుల హత్యలపై పాకిస్తాన్‌ను నేరుగా లక్ష్యంగా చేసుకుంటూ ఓవైసీ వాడిన భాష, చేసిన విమర్శలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. పాకిస్తాన్‌ను 'ఐసిస్ వారసులు'గా అభివర్ణించిన ఓవైసీ తీరుపై ప్రశంసలు కురుస్తున్నాయి.– ఓవైసీ వ్యాఖ్యల అంతరార్థం:అసదుద్దీన్ ఓవైసీ పాకిస్తాన్‌ను నేరుగా ప్రపంచంలో అత్యంత క్రూరమైన ఉగ్రవాద సంస్థల్లో ఒకటైన ఐసిస్‌తో పోల్చడం అత్యంత కీలకం. అమాయక పౌరులను మతం పేరుతో లక్ష్యంగా చేసుకుని చంపడం, పహల్గాంలో టూరిస్టులను మతం అడిగి మరీ హతమార్చడాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం విమర్శ మాత్రమే కాదు, పాకిస్తాన్ ప్రభుత్వ విధానాలు, ఉగ్రవాద సంస్థలకు వారి మద్దతు ప్రపంచవ్యాప్తంగా మతతత్వ హింసను ప్రోత్సహిస్తున్న ఐసిస్ తరహాలోనే ఉన్నాయని పరోక్షంగా ఆరోపించడమే. "మీరు పిరికివాళ్లకంటే దారుణం" అని అనడంలో పాకిస్తాన్ నేరుగా సైనిక పోరుకు దిగకుండా, ఉగ్రవాదం ద్వారా విధ్వంసం సృష్టిస్తుందని సూటిగా ఎత్తి చూపారు.పాకిస్తాన్ ఉప ప్రధాని హనీఫ్ అబ్బాసీ భారత్‌పై అణుదాడి చేస్తామంటూ చేసిన వ్యాఖ్యలకు ఓవైసీ తనదైన శైలిలో బదులిచ్చారు. అణు వార్‌హెడ్‌లు సిద్ధంగా ఉన్నాయని బెదిరించడం కాదని, భారత్‌ను బెదిరించే స్థాయిలో పాకిస్తాన్ లేదని స్పష్టం చేశారు. కేవలం 130 అణు వార్‌హెడ్‌లు ప్రస్తావించడం ద్వారా పాకిస్తాన్ తనకున్న ఏకైక బలాన్ని ప్రదర్శించాలని చూస్తుందని, కానీ భారత్ సైనిక, ఆర్థిక బలం ముందు అది ఏమాత్రం సరిపోదని తేల్చి చెప్పారు.భారత్ సైనిక బడ్జెట్ పాకిస్తాన్ జాతీయ బడ్జెట్ కంటే ఎక్కువని ఓవైసీ చెప్పడం ఆర్థికంగా పాకిస్తాన్ ఎంత వెనుకబడి ఉందో గుర్తుచేయడమే. పాకిస్తాన్ భారత్ కంటే అర్ధ శతాబ్దం వెనుకబడి ఉందని అనడం ద్వారా సాంకేతిక, ఆర్థిక, అభివృద్ధి పరంగా రెండు దేశాల మధ్య ఉన్న భారీ అంతరాన్ని నొక్కి చెప్పారు. ఈ వాస్తవాలను అంగీకరించకుండా భారత్‌తో యుద్ధానికి తొందరపడొద్దని పాకిస్తాన్‌ను పరోక్షంగా హెచ్చరించారు.సింధు నదీ జలాల ఒప్పందంపై పాకిస్తాన్ చేస్తున్న బెదిరింపులకు కూడా ఓవైసీ కౌంటర్ ఇవ్వడం గమనార్హం. పొరుగు దేశంలో అమాయకులను చంపుతుంటే ఎవరూ మౌనంగా ఉండరని, దాని పర్యవసానాలు ఉంటాయని సూచించడం ద్వారా, ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తే భారత్ సహించదని, అవసరమైతే ఇతర మార్గాల్లో ప్రతిస్పందించడానికి వెనుకాడదని పరోక్ష సంకేతాలిచ్చారు.పాకిస్తాన్‌పై తీవ్ర విమర్శలు చేస్తూనే, అసదుద్దీన్ ఓవైసీ దేశీయ అంశమైన కశ్మీర్‌పై కూడా తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం కాబట్టి, అక్కడి ప్రజలను కూడా మన స్వంత ప్రజలుగా అంగీకరించాలని ప్రధానమంత్రి మోడీని కోరారు. పహల్గాం దాడి తర్వాత మోడీ చేసిన కొన్ని వ్యాఖ్యలు కశ్మీరీలను లక్ష్యంగా చేసుకునేలా ఉన్నాయని ఆయన ఆక్షేపించారు. జాతీయ భద్రత విషయంలో పాకిస్తాన్‌ను విమర్శిస్తూనే, దేశంలో అంతర్భాగమైన కశ్మీర్ ప్రజల పట్ల ప్రభుత్వం వ్యవహరించాల్సిన తీరుపై తన ప్రత్యేక వైఖరిని ప్రదర్శించారు.మొత్తంగా, అసదుద్దీన్ ఓవైసీ పాకిస్తాన్‌పై చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక రాజకీయ నాయకుడి స్పందనగానే కాకుండా, దేశం ఎదుర్కొంటున్న బాహ్య భద్రతా సవాళ్లపై ఒక గట్టి వైఖరిని ప్రతిబింబిస్తాయి. పాకిస్తాన్ అణు బెదిరింపులు, ఉగ్రవాద చర్యలపై ప్రపంచం ముందు వారి అసలు స్వరూపాన్ని ఎత్తి చూపడానికి, అదే సమయంలో ఆ దేశానికి భారత్ సైనిక, ఆర్థిక శక్తిని గుర్తు చేయడానికి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం దాడి వంటి సంఘటనల నేపథ్యంలో, అఖిలపక్ష సమావేశంలో కేంద్రం తీసుకునే నిర్ణయాలకు అండగా నిలుస్తానని ప్రకటించడం ద్వారా, జాతీయ భద్రత విషయంలో విపక్షంగా ఉన్నప్పటికీ దేశంతో తన ఐక్యతను ప్రదర్శించారు. అయితే, కశ్మీర్ ప్రజల పట్ల వైఖరిపై ఆయన చేసిన వ్యాఖ్యలు దేశీయ రాజకీయాల్లో ఆయన స్వరం.. చేస్తాయి.

# రాజ్ కేసిరెడ్డి కేసు నుంచి నేర్చుకోవాల్సినది ఇదే..

**అమరావతి:**రాజ్ కేసిరెడ్డి, సాధారణ, నిరాండబరమైన కుటుంబానికి చెందిన వ్యక్తి డబ్బు సంపాదించాలనే అత్యాశతో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోవడమే కాకుండా, తన వారి అందరినీ ఇబ్బంది పెడుతున్న వైనం రాజకీయంగా చర్చనీయాం శమవుతోంది. లిక్కర్ స్కాంలో అతడి పేరు బయటకు వచ్చే వరకు రాజ్ కేసిరెడ్డి కోసం ఎవరికీ పెద్దగా తెలియదు. కానీ, ఇప్పుడు ఆయన ఎవరు? ఆయన పుట్టుపుర్వోత్తారాలు ఏంటి? భార్య, తల్లిదండ్రులు, పిల్లలు, ఇలాంటి వ్యక్తిగత సమాచారం మొత్తం తెలుసుకోవాలని అంతా ఆసక్తి ప్రదర్శిస్తున్నారు. కేవలం రాజ్ కేసిరెడ్డి వల్ల మిగిలిన వారు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెబుతున్నారు.
రాజ్ కేసిరెడ్డి ఓ ఎన్నారై. 2019 ఎన్నికల ముందు వరకు విదేశాల్లో ఉద్యోగం చేసుకునే రాజ్.. మాజీ ముఖ్యమంత్రి జగన్ పాదయాత్ర సమయంలో వైసీపీలో క్రియాశీల పాత్ర



పోషించారు. చురుకైన వాడు, బాగా చదువుకున్నవాడు. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నవాడు కావడంతో వైసీపీ కూడా రాజ్ కేసిరెడ్డిని తొలుత బాగా ప్రోత్సహించేంది. ఈ క్రమంలోనే మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి మొదలుకుని వైసీపీలో ఎందరో నేతలకు తలలో నాలుకలా వ్యవహరించాడు రాజ్ కేసిరెడ్డి. ఇంతింతై వటుడింతై అన్నట్లు వైసీపీలో అంచలంచెలుగా ఎదిగి మాజీ ముఖ్యమంత్రి జగన్ సలహాదారు బృందంలో చేరిన రాజ్ కేసిరెడ్డి అక్రమ సంపాదనపై ఆశతో ఇప్పుడు కటకటా లపాలైనట్లు చెప్పుకుంటున్నారు.సాధారణ కుటుంబానికి చెందిన రాజ్ కేసిరెడ్డి మద్యం స్కాంతో అత్యంత సంపన్నుడిగా మారిపోయాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మద్యం వ్యాపాంలోకి దిగిన తర్వాత ఆయన ఎదుగుదలకు సహకరించిన వారంతా దూరమైనట్లు చెబుతున్నారు. దీంతో రిమాండ్ ఖైదీగా ఉన్న ఆయనను ఏ ఒక్కరూ పలకరించేందుకు కూడా రావడం లేదని అంటున్నారు. చివరికి మాజీ ముఖ్యమంత్రి జగన్ కూడా రాజ్ కేసిరెడ్డి అరెస్టును ఖండించలేదన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టు స్వయంకృతాపరాధమేనంటున్నారు.

# పాము కాటుకు ఇకపై ఇంటిలోనే చికిత్స..



**న్యూఢిల్లీ :** భారతదేశంలో ప్రతేడాది విషపూరితమైన పాము కాటుకు గుర్రై లక్షా 40 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. వీరిలో చాలా మందికి సరైన సమయంలో వైద్యం అందకపోవడమే ప్రధాన కారణం. అయితే, కెన్యాలో జరిగిన ఒక అద్భుతమైన పరిశోధన ఇప్పుడు దీనికి పరిష్కారం చూపనుంది. శాస్త్రవేత్తలు ఇకపై ఇంట్లోనే సులభంగా పాము విషాన్ని శరీరం నుంచి తొలగించవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం భారత దేశంలో పాము కాటుకు యాంటీవెనమ్ ఉపయోగిస్తున్నారు. కాకపోతే దీనిని ఇంజెక్షన్ రూపంలో ఇస్తారు. కానీ తాజాగా శాస్త్రవేత్తలు కనిపెట్టిన కొత్త పద్ధతిలో ఇంజెక్షన్ చేసుకోవాల్సిన అవసరం లేదు.'ఈ–బయోమెడిసిన్' జర్నల్‌లో ప్రచురితమైన ఒక నివేదికలో.. పరిశోధకులు యూనిథియోల్ అనే ఔషధం పాము విషాన్ని నిర్వీర్యం చేయగలదని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ ఔషధాన్ని లోహ విషపూరితం (మెటల్ పాయిజనింగ్) చికిత్స కోసం మాత్రమే ఉపయోగిస్తున్నారు. పాముల విషంలో మెటల్లోప్రోటీనేజ్ ఎంజైమ్ ఉంటుందని, ఇది కణాలను దెబ్బతీస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఈ ఎంజైమ్‌కు పనిచేయడానికి జింక్ అవసరం.. దానిని అది శరీరం నుండి గ్రహిస్తుంది. యూనిథియోల్ జింక్‌ను దారి మళ్లిస్తుంది. తద్వారా విషం వ్యాప్తి చెందకుండా నిరోధిస్తుంది.

## అసలుసిసలు అదర్శం సర్కారు ఆసుపత్రిలో కలెక్టర్ సతీమణి ప్రసవం



**పెద్దపల్లి జిల్లా :**మాటలు చెప్పటం చాలా తేలిక. చేతలే కష్టం. అందునా ఆదర్శాలు వల్లించటం అందరికి ఒక అలవాటుగా మారింది. తాము చెప్పిన ఆదర్శాల్ని సైతం పాటించని ప్రముఖులు చాలా మందే ఉంటారు. ఆ మాటకు వస్తే.. తాము చెప్పిన ఆదర్శాల్ని పాటించే రేర్ పీసలు ఇటీవల కాలంలో భూతద్దం వేసుకొని వెతకాల్సిన దుస్థితి. అలాంటి వేళలో.. ఒక కీలక స్థానంలో ఉండి.. సామాన్యులు సైతం చేయలేని పనిని జిల్లా కలెక్టర్ చేయటం ఒక ఎత్తు అయితే.. సదరు ప్రముఖుడి మాటను నమ్మిన ఆయన సతీమణి మరింత స్పెషల్ గా చెప్పక తప్పదు,ఇదంతా ఎందుకంటే.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు జిల్లా కలెక్టర్ సతీమణి. జిల్లా కలెక్టర్ సతీమణి ఏంటి? ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కోసం రావటం ఏమిటి? అని ఆశ్చర్యపోవచ్చు. ప్రభుత్వ ఆసుపత్రుల మీద సామాన్యులకు సైతం నమ్మకం లేకుండా పోయిన రోజుల్లో అందుకు భిన్నంగా తన భార్య డెలివరీ కోసం సర్కారు దవాఖానాలో చేర్పించటం సంచలనంగా మారింది.తన భార్య గర్భవతి అయినప్పటి నుంచి కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లని కలెక్టర్ కోయ శ్రీహర్ష.. తన భార్యను క్రమం తప్పకుండా ఆసుపత్రికి తీసుకొచ్చేవారు. ప్రభుత్వం అందించే వైద్యం మీద ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు ఆయనీ నిర్ణయం తీసుకున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటికే ఆయనకు ఒక సంతానం ఉన్నారు. రెండో కాన్పు వేళ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చటం ద్వారా అందరికి ఆదర్శంగా మారారు. ఇదంతా చూసినప్పుడు అందరూ కలెక్టర్ గురించి మాట్లాడుతుంటారు. నిజానికి ఆయన మాటల్ని నమ్మి.. ఆయన ఆదర్శాలను ఫాలో అయిన ఆయన సతీమని విజయకు హేట్సాఫ్ చెప్పాల్సిందే.

## పోలీసు ఉద్యోగాల నియామకం పై బిగ్ అప్డేట్



**హైదరాబాద్ :**నిరుద్యోగులకు శుభవార్త. పోలీసు శాఖలో ఖాళీల భర్తీకి రంగం సిద్ధం అవుతోంది. ఇప్పటికే భర్తీ దిశ గా కసరత్తు మొదలైంది. ఈ సారి భారీ ఎత్తున నియామకాలు చేసేందుకు ప్రతిపాదనలు అందాయి. ప్రభుత్వం ఆమోదం తెలపగానే నోటిఫికేషన్ జారీ కానుంది. పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నా.. దశల వారీగా భర్తీ చేయాలని భావిస్తున్నారు. దీంతో, ముందుగా భర్తీ చేయాల్సిన పోస్టుల పైన ఇప్పటికే ఒక అంచనాకు వచ్చారు. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం ద్వారా భర్తీ ప్రక్రియ వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు.నోటిఫికేషన్‌జితెలంగాణ పోలీసు శాఖలో మరోసారి భారీ ఎత్తున ఉద్యోగ నియామకాలకు కసరత్తు మొదలైంది. దాదాపు 12 వేల వరకు ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. ప్రభుత్వం కొంతకాలంగా పోలీసుశాఖలో భారీగా ఉద్యోగ నియామకాలు చేపడుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో 2007లో లుంబినీపార్కు, గోకుల్‌చాట్ వద్ద బాంబు పేలుళ్ల సంఘటన చోటు చేసుకోవడంతో పోలీసు శాఖను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఒకేసారి 35 వేల పోలీసు నియామకాలను చేపట్టాలని నిర్ణయించింది. ఒకేసారి ఇంత భారీ సంఖ్యలో పోస్టులను భర్తీ చేయడం సాధ్యం కాకపోవటంతో విడతల వారీగా నియామకం కొనసాగుతోంది. వివిధ కారణాలతో భర్తీ ప్రక్రియ అప్పుడప్పుడు వాయిదా పడుతోంది.కాగా, కొత్తగా మంజూరైన పోస్టుల నియామక ప్రక్రియ చివరి విడత 2022 లో పూర్తయింది. అప్పుడు రాష్ట్ర పోలీసు రిక్రూట్?మెంట్ బోర్డు 17 వేల పోస్టులను భర్తీ చేసింది. 2022లో చేపట్టిన నియామక ప్రక్రియలో ఎంపికై, శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సై, కానిస్టేబుల్స్‌కు 2024లో సీఎం రేవంత్ నియామకపత్రాలు అందించారు. ఇప్పుడు మరోసారి భారీ సంఖ్యలో పోలీసు నియమకాల భర్తీకి అధికారులు సన్నద్ధం అవుతున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం కానిస్టేబుల్, ఎస్సై స్థాయిలో దాదాపు 12 వేల వరకు ఖాళీలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ సంఖ్య ప్రస్తుత సంవత్సరం పదవీ విరమణలతో ఇంకాస్త పెరిగే అవకాశముంది.తాజా ఖాళీలతోఉద్యోగ విరమణ వయసును 58 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచటంతో 2021లో పదవీ విరమణ చేయాల్సి వారు 2024 మార్చి వరకు ఆయా పదవుల్లో కొనసాగారు. 2024 ఏప్రిల్ నుంచి మళ్లీ ఉద్యోగ విరమణలు మొదలయ్యాయి. వీటిని భర్తీ చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తే వెంటనే నియామక ప్రక్రియ చేపట్టేందుకు పోలీసు ఉన్నతాధికారులు సిద్ధంగా ఉన్నారు.

## తెలంగాణలో పది ఫలితాల ముహూర్తం ఖరారు



**హైదరాబాద్ :**తెలంగాణలో పదో తరగతి ఫలితాల ముహూర్తం ఖరారైంది. ఈ మేరకు విద్యా శాఖ అధికారులు తుది కసరత్తు చేసు_్నారు. దాదాపు అయిదు లక్షల మంది విద్యార్థులు ఫలితాల కోసం ఉత్కంఠ గా నిరీక్షిస్తున్నారు. గ్రేడింగ్ విధానం పైన ప్రభు త్వ తుది నిర్ణయం కోసం ఫలితాల విషయంలో అధికారులు వేచి చూసారు. ఇప్పుడు ప్రభుత్వం నుంచి స్పష్టత రావటంతో ఇక ఫలితాల వెల్లడికి లైన్ క్లియర్ అయింది. గతం కంటే భిన్నంగా ఈ సారి ఫలితాలను వెంటనే తెలుసుకునే విధంగా కొత్తగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది.ఫలితాల ముహూర్తంతెలంగాణలో ఈ నెల 30న పదో తరగతి ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విడుదల చేసేందుకు నిర్ణయించారు. వాస్తవానికి పదో తరగతి మూల్యాంకనం, మార్కుల కంప్యూటరీకరణ, పరిశీలన ప్రక్రియ వారం రోజుల క్రితమే పూర్తయింది. విద్యా శాఖ ప్రస్తుతం సీఎం రేవంత్ ఆధీనంలోనే ఉంది. సీఎం విదేశీ పర్యటనతో ఆయన తుది ఆమోదం వరకు వేచి చూసారు. సీఎం ను కలిసిన అధికారులు ఫలితాల విడుదల పైన చర్చించారు. ఈ నెల 30న మల్లు భట్టి ఫలితాల విడుదల చేసేందుకు ముహూర్తం ఖరారు చేసారు.ఈ సారి పదో తరగతి మార్కుల మెమో విధానంలో ప్రభుత్వం మార్పులు చేసింది. పరీక్ష ఫలితాలు వెలువడుతున్న సమయంలో విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణి ఈ మార్పులకు సంబంధించి స్పష్టత ఇచ్చారు. ఇప్పటి వరకు గ్రేడింగ్ విధానంలో మెమోలు ఇచ్చే వారు. ఇక నుంచి ప్రతీ సబ్జెక్టులో గ్రేడింగ్ తో పాటుగా విద్యార్థి మార్కులు మెమోలో పొందు పేర్చనున్నారు. ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ మార్కులు జీపీఏ మెమోలో ఉండేలా నిర్ణయించారు. ఇప్పటి వరకు విద్యార్థి ఆయా సబ్జెక్టుల్లో సాధించిన మార్కుల ఆధారంగా గ్రేడ్ లు ఇచ్చారు. దీని వలన ఎక్కువ మార్కులు పొందిన విద్యార్థి ఎవరనే విషయం గుర్తించటం కష్టం. ఇప్పుడు ఈ విధానం మార్పు చేయటంతో గ్రేడ్స్ తో పాటుగా సబ్జెక్టుల్లో ఎన్ని మార్కులు పొందారో మెమోలో ఉంటుంది.ప్రస్తుతం వార్షిక పరీక్ష ప్రతీ సబ్జెక్టుకు 80 మార్కులకు ఉంటుంది. మిగిలిన 20 అంతర్గత మార్కు లుగా ఇస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి అంతర్గత మార్కులను ఎత్తి వేయాలని విద్యా శాఖ నిర్ణయం తీసుకుంది. ఇక.. ఫలితాలను తర్వాత అధికారిక వెబ్‌సైట్ మార్కుల వివరాలు తెలుసుకోవచ్చు. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను నమోదు చేస్తే.. ఫలితాలు స్క్రీన్‌పై కనిపిస్తాయి. అలాగే ద్వారా కూడా ఫలితాలు తెలుసుకోవచ్చు. దీని కోసం అని టైప్ చేసి 56263కు మెసేజ్ పంపిస్తే వెంటనే ఫలితాలు ద్వారా క్షణాల్లో వస్తాయి. దీంతో, ఫలితాల ముహూర్తం ఖరారు కావటంతో విద్యార్థుల్లో ఉత్కంఠ పెరుగుతోంది.

## హైదరాబాద్‌లో వ్యక్తి దారుణ హత్య




**హైదరాబాద్, ఏప్రిల్ 28:** నగరంలోని హిమాయత్‌నగర్‌లో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ భవనంలోని లిఫ్ట్‌లో ఓ వ్యక్తిని దుండగులు హత్య చేసి పరారయ్యారు. సమాచారం అందిన వెంటనే దోమలగూడ పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. క్లూస్ టీం, పోలీసులు ఆధారాలు సేకరించే పనిలోపడ్డారు.సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి ఆధ్వర్యంలో హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈరోజు ఉదయం బ్యాంకు వచ్చిన సిబ్బంది లిఫ్ట్‌లో మృతదేహాన్ని చూసి తీవ్ర భయాందోళనకు గురయ్యారు.లిఫ్ట్‌లో మృతదేహాన్ని చూసిన బ్యాంక్ సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. గుర్తుతెలియని వ్యక్తిని హత్య చేసి మృతదేహాన్ని లిఫ్ట్‌లో పడేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర కీలకమైన ఆధారాలను ఇప్పటికే క్లూస్ టీం సేకరించింది. అయితే పక్కా పథకం ప్రకారమే దుండగులు ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.మృతుడిని ఎక్కడ హత్య చేశారు.. ఎలా మృతదేహాన్ని ఇక్కడి వరకు తీసుకొచ్చారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే హత్య జరిగిన తీరును చూస్తే పూర్తిగా పాతకక్షలతోనే ఈ దారుణానికి పాల్పడినట్లు ఖాకీలు అనుమానిస్తున్నారు.

## హైదరాబాద్,నరసాపురం,కాకినాడ ప్రయాణికులకు రైల్వే గుడ్ న్యూస్



**హైదరాబాద్ :**దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్, నరసాపురం, కాకినాడ ప్రయాణికులకు అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. ఈ వేసవిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైళ్లు నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే సిద్ధమైంది. వీటికి సంబంధించిన వివరాలు, ఏయే తేదీల్లో ఈ ప్రత్యేక రైళ్లు అందుబాటులో ఉంటాయన్న సమాచారాన్ని అధికారులు విడుదల చేశారు. వీటిని గమనించి ప్రయాణికులు తమ ప్రయాణాలు ప్లాన్ చేసుకోవచ్చు.ముందుగా చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ కు 07031 నంబర్ ప్రత్యేక రైలు సాయంత్రం 7.20కి బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 4.30కు చేరుకుంటుంది. మే 2 నుంచి జూన్ 27 వరకు ఈ ప్రత్యేక రైలు కొనసాగుతుంది. అలాగే కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లికి 07032 నంబర్ ప్రత్యేకరైలు రాత్రి 6.55కు బయలుదేరి మరుసటి రోజు 6.50కి గమ్యానికి చేరుకుంటుంది. ఈ రైలు మే 4 నుంచి జూన్ 29వరకు అందుబాటులో ఉంటుంది.అలాగే చర్లపల్లి నుంచి నరసాపురానికి 07233 నంబర్ ప్రత్యేక రైలు రాత్రి 7.15కు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.50కి చేరుకుంటుంది. ఈ రైలు మే 2 నుంచి జూన్ 27వ తేదీ వరకూ అందుబాటులో ఉంటుంది. అలాగే నరసాపూర్ నుంచి చర్లపల్లికి 07234 నంబర్ ప్రత్యేక రైలు రాత్రి 8 గంటలకు ప్రారంభమై మరుసటి రోజు ఉదయం 8 గంటలకు చేరుకుంటుంది. ఈ రైలు మే 4 నుంచి జూన్ 29 వరకు అందుబాటులో ఉంటుంది.చర్లపల్లి -కాకినాడ ప్రత్యేక రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టాప్ లు ఉంటాయి. అలాగే ఈ రైళ్లలో 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్ లు ఉంటాయి. అలాగే చర్లపల్లి-నరసాపురం రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, వీరవాసరం, పాలకొల్లు స్టేషన్లలో స్టాప్ లు ఇచ్చారు. వీటికి కూడా సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్, జనరల్ కోచ్ లు అందుబాటులో ఉంటాయి.

## తిరుమలలో మే నెలలో జరిగే విశేష ఉత్సవాలు..



**తిరుమల:**కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండలపైన కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి నెలలో విశేష పూజలు కొనసాగుతాయి. స్వామివారికి జరిగే పూజలలో ఏ నెలకు ఆ నెల ప్రత్యేకమైనది. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో పిల్లలు, పాఠశాలలకు కళాశాలలకు సెలవులు ఉండడంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. ఇక ఎండాకాలం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తిరుమలలో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు.మే నెలలో తిరుమల శ్రీవారి విశేష వేడుకలుఇదిలా ఉంటే మే నెలలో స్వామివారికి జరిగే విశేష వేడుకలు, తిరుమల శ్రీవారి ఆలయంలో విశేష పర్వదినాలకు సంబంధించిన వివరాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఈరోజు వెల్లడించింది. తిరుమల శ్రీవారి ఆలయంలో మే నెలలో జరుగనున్న విశేష పర్వదినాల వివరాల విషయానికి వస్తే మే 1న అనంతాళ్వార్ ఉత్సవం నిర్వహించనున్నట్టు పేర్కొంది. మే 2న భాష్యకారుల శాత్తుమొర, శ్రీ రామానుజ జయంతి, శ్రీ శంకర జయంతిని నిర్వహించనున్నారు.6న శ్రీపద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు ప్రారంభమవుతాయని, మే 8న పద్మావతి శ్రీనివాసుల పరిణయోత్సవాలు సమాప్తి అవుతుందని టిటిడి వెల్లడించింది. అలాగే మే 10న అనంతాళ్వార్ శాత్తుమొర జరుగును. మే 11న నృసింహ జయంతి, తరిగొండ వెంగమాంబ జయంతి నిర్వహించనున్నారు. అలాగే మే నెలలో 12వ తేదీ కూర్మ జయంతి, అన్నమాచార్య జయంతి, పౌర్ణమి గరుడ సేవ నిర్వహించనున్నారు.వేసవి సెలవుల రద్దీతో టీటీడీ కీలక నిర్ణయాలు
మే నెలలో 14వ తేదీ పరాశర భట్టర్ వర్ష తిరు నక్షత్రం నిర్వహిస్తున్నట్లు టీటీడీ ఒక ప్రకటనలో పేర్కొంది. అంతేకాకుండా మే 22న హనుమజ్జయంతి, మే 31న నమ్మాళ్వార్ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు టిటిడి వెల్లడించింది. వేసవి సెలవుల రద్దీ నేపథ్యంలో శ్రీవారి దర్శనానికి స్వయంగా వచ్చే ప్రోటోకాల్ విఐపి లకు మాత్రమే మే 01 నుండి జూలై 15 వరకు బ్రేక్ దర్శనాలు పరిమితం చేస్తూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది.ఇదిలా ఉంటే నిన్న తిరుమలలో స్వామివారిని 78117 మంది భక్తులు దర్శనం చేసుకున్నారు.

## కుప్పం, గుంటూరు, మాచర్లలో వైసీపీకి కూటమి షాకులు



**అమరావతి:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ దక్కించుకున్న కుప్పం, గుంటూరు, మాచర్ల మున్సిపల్ పీఠాల్ని ఇప్పుడు కూటమి సర్కార్ కైవసం చేసుకుంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆయా స్థానాల్లో ఉన్న మే యర్లు, మున్సిపల్ ఛైర్మన్లు తప్పుకో వడమో, అవిశ్వాసంలో పదవులు కోల్పో వడమూ జరిగింది. దీంతో ఈ సీట్లను ఇవాళ ఎన్నికల ద్వారా కూటమి సర్కార్ తమ ఖాతాలో జమ చేసుకుంది.ముందుగా సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో ఇవాళ జరిగిన మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికలో పలువురు వైసీపీ సభ్యులు టీడీపీవైపు ఫిరాయించారు. దీంతో ఐదో వార్డ్ కౌన్సిలర్ సెల్వరాజ్ కూటమి తరఫున మున్సిపల్ ఛైర్మన్ గా ఎన్నికయ్యారు. వైసీపీ నుండి నలుగురు కౌన్సిలర్లు టీడీపీ వైపు ఫిరాయించారు. దీంతో 24 మంది సభ్యులలో 14మంది మద్దతుతో పాటు ఎక్స్ ఆఫిషియో మెంబర్ మద్దతు కూడా లభించడంతో టీడీపీ సునాయాసంగా ఛైర్మన్ పీఠం దక్కించుకుంది.
అటు గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ పీఠం కూటమి కైవసం అయింది. ఇవాళ జరిగిన మేయర్ ఎన్నికల్లో కూటమికి 34 ఓట్లు, వైసీకి 27 ఓట్లు వచ్చాయి.

## మద్యం ధరల పై పునరాలోచన ఒకే రేటు, ఇక బార్లలోనూ



**అమరావతి:**ఏపీలో మద్యం అమ్మకాల విషయంలో ఎక్సైజ్ శాఖ కొత్త ప్రతిపాదనలు చేసింది. నూతన బార్ పాలసీపై కసరత్తు మొదలు పెట్టింది. గత ప్రభుత్వ హయాంలో తీసు కొచ్చిన విధానాల్లో మార్పులు సూచిస్తోంది. ఆగస్టుతో ముగియనున్న లైసెన్సుల గడువు ముగియనుంది. ఈ సారి ఫీజులు తగ్గించే యోచన చేస్తోంది. ఆదాయ నష్టం, అక్రమాల్లేని పాలసీ దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తూనే.. కొత్త ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు ఉంచుతోంది. అందులో భాగంగా మద్యం ధరల పైన పునరాలో చన చేస్తున్నట్లు తెలుస్తోంది.నూతన పాలసీనూతన బార్ పాలసీపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. పొరపాట్లు లేకుండా పక్కాగా అమలు చేయాలని భావిస్తోంది. అందులో భాగంగా పలు ప్రతిపాదనలపై అధ్యయనం చేస్తోంది. గతంలో వైసీపీ ప్రభుత్వం 2022లో వేలం నిర్వహించి బార్లు కేటాయించే విధానం తీసుకొచ్చింది. దాని గడువు ఈ ఏడాది ఆగస్టుతో ముగుస్తుంది. అప్పట్లో రూ.50 లక్షలు, రూ.35 లక్షలు, రూ.15 లక్షలతో మూడు శ్లాబులతో బార్ పాలసీ ప్రకటించి.. వేలం నిర్వహించి అత్యధిక ధరకు పాడిన వారికి కేటాయించారు. అంతకుముందు దాదాపు రెండు దశాబ్దాలుగా బార్లను రెన్యువల్ చేస్తూ వచ్చారు. దీంతో ప్రభుత్వాలు మారినా లైసెన్సీలు వారే ఉంటూ వచ్చారు. 2022లో వేలం ద్వారా కొత్త లైసెన్సీలను ఎంపిక చేసింది.పలువురు అతి భారీ ధరకు వేలం పాడి బార్లు దక్కించుకున్నారు. రూ.15 లక్షల కనీస ధర ఉన్న బార్‌ను రూ.70 లక్షల వరకు.. రూ.35 లక్షల బార్‌ను రూ.కోటికి పైగా పాడి వేలంలో దక్కించుకు న్నారు. కానీ అంతంత ఎక్కువ ఫీజులతో వ్యాపారంలో నష్టం రావడంతో అనేక మంది మధ్యలోనే లైసెన్సులు వదిలేసుకున్నారు. ఫలితంగా రాష్ట్రంలో ప్రస్తుతం 53 బార్లు ఖాళీగా మిగిలిపో యాయి. దీంతో, బార్లకు కొత్తగా లైసెన్సులు జారీచేయాలా.. ఇప్పుడున్న వారికే రెన్యువల్ చేయాలా అనేదానిపై ఆలోచన చేస్తోంది. బార్లకు మళ్లీ కొత్తగా లైసెన్సుల కేటాయింపు అంటే వ్యాపారులు ఎక్కువ మంది ముందుకు రాకపోవచ్చనే వాదన వినిపిస్తోంది. ఒకవేళ కొత్త లైసెన్సులు ఇవ్వాల న్న నిర్ణయం తీసుకుంటే.. ఈసారి ఎక్కువ కాలానికి లైసెన్సులు మంజూరు చేయాలనే ప్రతి పాదన కూడా వచ్చినట్లు తెలిసింది. రెన్యువల్ కాకుండా కొత్త లైసెన్సులు జారీచేయాలనుకుంటే లాటరీ లేదా వేలంలో కేటాయించాల్సి ఉంటుంది.ఇప్పుడు వ్యాపారుల్లో ఉంది.

## ఆరేళ్ల పిల్లాడు దేవుడు ఎవరంటే మీరేం చెబుతారు సివిల్స్ టాపర్ ఆన్సర్ ఇదే



**వరంగల్ :**దేశంలోనే అత్యంత కఠినమైన సివిల్స్ ఎగ్జామ్ ను క్రాక్ చేయటం అంత తేలికైన విషయం కాదు. మొత్తం మూడు అంచల్లో సాగే ఈ పరీక్షలో దేనికదే సంక్లిష్టం. దీన్ని అధిగమించేందుకు చాలానే కష్టపడాలి. ఎంతో శ్రమించాలి. ప్రణాళికబద్ధంగా వ్యవహరి ంచాలి. అన్నింటికి మించి ఈ అంకంలో చివరిదైన ఇంటర్వ్యూను సరైన పద్ధతిలో డీల్ చేయటం అంత తేలికైనది కాదు. ఆ మాటకు వస్తే ప్రిలిమ్స్.. మెయిన్స్ లో మంచి మార్కులు సాధించినా.. ఐదుగురు సభ్యులు ఉండే ఇంటర్వ్యూను సరైన పద్ధతిలో డీల్ చేయకపోతే.. అప్పటి వరకు పడిన శ్రమ బూడిద లో పోసిన పన్నీరే.నిజానికి ఈ ఎగ్జామ్ లో అన్నింటికి మించిన కఠినమైనది ఇంటర్వ్యూనే. ఏ ప్రశ్నను ఎవరు అడుగుతారో.. అంచనాలకు అందని రీతిలో ఉంటుంది. మరి.. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఏడాది టాపర్ గా నిలిచిన వరంగల్ అమ్మాయి సాయిశివాని అనుభవం ఏమిటిబీ ఇంటర్వ్యూ వేళలో ఆమెకు ఎదురైన ముఖ్యమైన ప్రశ్నలు ఏమిటి? వాటికి ఆమె చెప్పిన సమాధానాలు ఏమిటి? అన్నది చూస్తే..ఇటీవల విడుదలైన సివిల్స్ ఫలితాల్లో అఖిల భారత స్థాయిలో 11వ ర్యాంక్ ను సాధించిన ఆమె తన మొదటి ప్రయత్నంలో ప్రిలిమ్స్ ను కూడా దాటలేదు. కానీ.. చేసిన తప్పుల్ని గ్రహించి.. తనను తాను సరిదిద్దుకోవటంతో ఆమె విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఆమె నేపథ్యాన్ని చూస్తే.. తండ్రి మెడికల్ రిప్రజెంటటివ్.. తల్లి ఇంట్లోనే ఉంటారు. వరంగల్ లోని ఖిలా వరంగల్ అయినప్పటికి పది వరకు ఖమ్మంలో.. ఇంటర్, బీటెక్ ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో చదివారు. చెల్లెలు సీఏ.. తమ్ముడు ఇంజినీరింగ్ చదువుతున్నారు. ఇంటర్వ్యూ అయ్యాక తాను కచ్చితంగా టాప్ 50లో ఉంటానని అంచనా వేసుకున్నప్పటికి.. అందుకు భిన్నంగా ఏకంగా 11 ర్యాంక్ సాధించి తెలుగు రాష్ట్రాల్లో టాపర్ గా నిలిచారు.మూడేళ్ల కష్టంతో ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారు. ప్రిలిమ్స్ వేళ రోజూ 6-8 గంటలు, మెయిన్స్ వేళ రోజుకు 13-14 గంటలు ప్రిపేర్ అయ్యేవారు. ఇంటర్వ్యూలో ఆమెకు ఎదురైన ప్రశ్నలు.. ఎలాంటి వాతావరణం ఉందన్నది ఆమె మాటల్లోనే చదివితే..“ఇంటర్వ్యూ మొత్తం 30-35 నిమిషాల పాటు సాగింది. తెలంగాణ రాష్ట్ర చేనేత వస్త్రాలైన పోచంపల్లి.. గద్వాల.. సిరిసిల్లల గురించి అడిగితే చెప్పాను. కరెంట్ అఫైర్స్ గురించి అడుగుతారని అనుకున్నా. కానీ.. అలాంటిదేమీ జరగలేదు. తొమ్మిదో తరగతిలో భగవద్గీత శ్లోకాల పఠనంలో ప్రథమ స్థానం రావటం.. యోగా.. వేస్టేజ్ నుంచి హ్యాండీక్రాఫ్ట్స్ తయారీ లాంటి అభిరుచుల గురించి నా డీటెయిల్డ్ అనలిటికల్ ఫామ్ లో రాశాను. ఆ అంశాల మీదే ఎక్కువ ప్రశ్నలు అడిగారు. ఇంటర్వ్యూ సందర్భంగా అడిగిన కీలక ప్రశ్న విషయానికి వస్తే.. ఆరేళ్ల పిల్లాడు దేవుడు ఎవరంటే ఏం చెబుతారు? అని ప్రశ్నించారు. తన చిన్నతనంలో అమ్మానాన్నలు.. అమ్మమ్మ నాన్నమ్మలు చెప్పిన దాని ప్రకారం దేవుడికి ప్రత్యేక రూపం లేదని.. ప్రతి మనిషీ జీవిత అనుభవాల నుంచే ఆధ్యాత్మిక వాతావరణంలోకి వస్తారని చెప్పినట్లు వెల్లడించారు.మరో కీలకమైన ప్రశ్న విషయానికి వస్తే.. ‘మీరు చదివిన భగవద్గీత ప్రకారం ప్రతి యుగంలోనూ దేవుడు వస్తాడు, సంభవామి యుగేయుగే కదా.. మరి ప్రస్తుతం ఇన్ని అన్యాయాలు జరుగుతున్నా దేవుడు ఎందుకు రావట్లేదు’ అని ప్రశ్నించగా.. ‘సమాజంలో ఉన్న ప్రతి మనిషిలోనూ ఎంతోకొంత మంచితనం ఉంటుంది. అవసరమైన వారికి సరైన సమయంలో కావాల్సిన సహాయం చేస్తే బాధితులకు సహాయం చేసేవారు దేవుడితోనే సమానం. దేవుడు ఎక్కడినుంచో రానక్కర్లేదు. సహాయం చేసే ప్రతి ఒక్కరూ దేవుడితోనే సమానం’ అని బదులిచ్చా. విజయానికి దగ్గరి దారులు లేవని.. సాధించగలమని చెప్పారు.

# పుట్టింది పాక్ లో 19 ఏళ్లుగా ధర్మవరంలోనే..



**న్యూఢిల్లీ :** అనుకుంటాం కానీ కొన్ని పరిణామాలు కొందరి జీవితాల్లో ఊహించని సమస్యల్ని తీసుకొస్తాయి. అలాంటి సమస్యే 26 ఏళ్ల యువతికి వచ్చింది. ఆమె పుట్టింది పాకిస్తాన్ లోనే అయినా.. పెరిగింది భారత్ లోనే. గడిచిన 19 ఏళ్లుగా ఉమ్మడి అనంతపురం ధర్మవరంలోనే పెరిగింది. తాజాగా నెలకొన్న పరిస్థితుల్లో పాకిస్తాన్ కు తిరిగి వెళ్లేందుకు ఏ మాత్రం ఇష్టపడని ఆమె భవిష్యత్తు ఏమిటి? అన్నది ప్రశ్నగా మారింది. ఇంతకూ అసలేం జరిగిందంటే..పాక్ లో పుట్టిన ఒక మహిళ భారత్ కు వచ్చి భారతీయుడ్ని పెళ్లాడింది. అయితే.. అనుకోని రీతిలో ఆమె తన కుమార్తెకు జననాన్ని పాకిస్తాన్ లో ఇచ్చింది. ఏడేళ్ల వయసులో భారత్ కు వచ్చేశారు. ప్రస్తుతం ఆ అమ్మాయికి 26 ఏళ్లు. ఏడేళ్ల వయసులో ఇండియాకు వచ్చేసినప్పటికీ.. ఇప్పటికి పాక్ పౌరురాలిగానే రికార్డుల్లో ఉంది. ఇంతకాలం భారత పౌరసత్వం గురించి ఆలోచించని ఆమె.. రెండేళ్ల క్రితం భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకుంది. అయితే.. ఆమె దరఖాస్తుకు అధికారుల ఆమోదముద్ర పడలేదు. తాజా పరిణామాల్లో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఆమె ఉంది.శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన రంశా రఫిక్.. ఇప్పుడు పాక్ కు వెళ్లేందుకు ఇష్టం లేదు. అలా అని.. ఆమె వెళ్లకుండా ఉండేందుకు వీల్లేని పరిస్థితి. బళ్లారికి చెందిన మహబూబ్ పీరన్ అనే వ్యక్తి దేశ విభజన వేళలో పాక్ కు వెళ్లిపోయారు. అక్కడే ఆయనకు ఇద్దరు కొడుకులు.. ఇద్దరు కుమార్తెలు జన్మించారు. చిన్న కుమార్తె జీనత్ పీరన్ ధర్మవరంలోని తన చెల్లెలు కొడుకు రఫిక్ అహ్మద్ కు ఇచ్చి 1989లో పెళ్లి చేశారు. ఈ జంటకు మొదట కొడుకు పుట్టగా.. 1998లో రెండోసారి జీనత్ గర్భం దాల్చింది.ఆ సమయంలో ఆమె తండ్రికి ఆరోగ్యం బాగోలేకపోవటంతో తండ్రిని చూసేందుకు పాక్ కు వెళ్లింది. అదే సమయంలో కార్గిల్ యుద్ధం మొదలైంది. దీంతో తిరిగి వచ్చేందుకు వీలు కాలేదు. పాక్ కు వెళ్లే వేళకు గర్భవతిగా ఉన్న జీనత్ కు పాక్ లోనే ప్రసవమైంది. ఆమెకు రంశా రఫిక్ పుట్టారు. 2005లో ఆమెను తీసుకొని ధర్మవరం వచ్చేశారు జీనత్ పీరన్. పాక్ లో పుటటిన రంశా రఫిక్ కు పాక్ పౌరసత్వం వచ్చింది. తర్వాత ధర్మవరం వచ్చినప్పటికీ భారత పౌరసత్వం కోసం ప్రయత్నం చేయలేదు. 2018లో పాక్ పౌరసత్వాన్ని రెన్యువల్ చేసుకున్నారు. అది 2028 వరకు మనుగడలో ఉంది. అయితే.. రెండేళ్ల క్రితం భారత పౌరసత్వం కోసం అప్లై చేసుకుంటే రిజెక్టు చేశారు. ఇప్పుడు ఆమె పరిస్థితి ఇబ్బందికరంగా మారింది.

## కేంద్రం అదిరిపోయే శుభవార్త కేంద్రమంత్రి చేతులమీదుగా త్వరలోనే ప్రారంభం




**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో జాతీయ రహదారులతో పాటు, పలు ఫ్లైఓవర్ ల పనులు చాలా చురుగ్గా సాగుతున్నాయి. ప్రస్తుతం నిర్మాణంలో ఎకనమిక్ కారిడార్లు, పర్యాటకాన్ని ప్రోత్సహించే వివిధ ప్రాజెక్టులు, రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే వివిధ ప్రాజెక్టులు ఉన్నాయి. ఇక తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 6280కోట్ల రూపాయలతో నిర్మించిన 285కిలోమీటర్ల జాతీయ రహదారులను, అంబర్ పేట ప్రాంతంలో నిర్మించిన ఫ్లైఓవర్ ను ప్రారంభించడానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రానున్నారు.అంబర్ పేట ఫ్లైఓవర్ పై రాకపోకలుమే 5వ తేదీన కేంద్ర రోడ్లు మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా ఇవి ప్రారంభం కానున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలోని అంబర్ పేట ప్రాంతంలో నిర్మించిన ఫ్లైఓవర్ పనులు దాదాపు పూర్తి కాగా ఇప్పటికే రెండు నెలల నుంచి దీనిపైన రాకపోకలు సాగుతున్నాయి.కొనసాగుతున్న ఫ్లైఓవర్ కింద పనులుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాలతో మహాశివరాత్రి పండుగ నుంచి అంబర్ పేట ఫ్లైఓవర్ పైన వాహనాల రాకపోకలకు అనుమతి లభించగా అప్పటినుండి వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. అయితే అంబర్ పేట ఫ్లైఓవర్ కింది భాగంలో కొన్ని పనులు ఇంకా పూర్తి కావలసి ఉంది. ఫ్లైఓవర్ కింద రోడ్డు నిర్మాణం, గ్రీనరీ, ఇతర సుందరీకరణ పనులు సాగుతున్నాయి.వర్చువల్ విధానంలో కేంద్రమంత్రి ప్రారంభంహైదరాబాద్ నగరంలో ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా అంబర్ పేట ఫ్లైఓవర్ నిర్మించినట్టు, దీనివల్ల కాస్త ఆ మార్గంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఐదవ తేదీన స్థానిక మున్సిపల్ మైదానంలో సభ నిర్వహించడంతోపాటు అక్కడినుండే నగరంలో పూర్తయిన వివిధ ఫ్లై ఓవర్ బ్రిడ్జి లను వర్చువల్ విధానంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారని పేర్కొన్నారు.అలాగే 285 కిలోమీటర్ల జాతీయ రహదారులను ప్రారంభించి జాతికి అంకితం చేస్తారని కిషన్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 6280 కోట్ల రూపాయలతో నిర్మించిన జాతీయ రహదారులను, ఫ్లై ఓవర్లను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేతుల మీదుగా ప్రారంభించడం తెలంగాణ రాష్ట్రంలోని నేషనల్ హైవేస్ పురోగతికి తార్కాణంగా నిలుస్తుంది.

# శాంత కుమారికి సీఎం రేవంత్ కీలక పదవి



**హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పాలనా పరంగా ప్రక్షాళన చేస్తున్న సీఎం రేవంత్ తాజాగా పలువురు సీనియర్ ఐఏఎస్ ల బాధ్యతల్లో మార్పులు చేసారు. రాష్ట్ర నూతన సీఎస్ గా రామకృష్ణారావును నియమించారు. దీంతో, ప్రస్తుత సీఎస్ గా రేవంత్ ఎలాంటి బాధ్యతలు అప్పగిస్తారనే చర్చ సాగింది. ఈ నెల 30న సీఎస్ గా పదవీ విరమణ చేసిన తరువాత శాంత కుమరికి కీలక పదవి ఇస్తారనే అంచనాలు ఉన్నాయి. ఇప్పుడు సీఎం రేవంత్ ప్రస్తుత సీఎస్ శాంత కుమారికి కీలక పదవి ఖరారు చేసారు.
రేవంత్ తాజా నిర్ణయంపాలనా పరంగా సీఎం రేవంత్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పాలనలో కీలకమైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకంలో రామకృష్ణారావు వైపు రేవంత్ మొగ్గు చూపారు. తాజాగా జరిగిన ఐఏఎస్ ల బదిలీల్లో సీనియర్లకు స్థాన చలనం కలిగింది. సీఎంఓలోనూ మార్పులు చేర్పులు ఖాయంగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత సీఎస్ శాంత కుమారి ఈ నెలాఖరున పదవీ విరమణ చేయ నున్నారు. కేసీఆర్ హయాంలో సీఎస్ గా నియమితులైన శాంత కుమారిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా రేవంత్ కొనసాగించారు. రేవంత్ నిర్ణయాల అమలులో శాంత కుమారి శక్తి మేర పని చేసారు.ఈ నెలాఖరులో శాంత కుమారి పదవీ విరమణ ఉండటంతో.. తొలుత మరో మూడు నెలల వరకు పొడిగించే అవకాశం ఉందని భావించారు. అయితే, ఇప్పుడు శాంత కుమారి ఈ నెలాఖరున తన బాధ్యత నుంచి తప్పుకునేందుకు సిద్ధమయ్యారు. కొత్తగా సీఎస్ గా బాధ్యతలు స్వీకరించనున్న సీనియర్ ఐఏఎస్ అధికారి రామకృష్ణారావు 1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన వారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారావు వచ్చే ఆగస్టులో రిటైర్ అవనున్నారు. ఇక, 1989 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శాంతి కుమారి 2023 జనవరి 11వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అయితే, ముఖ్యమంత్రి రేవంత్ కొత్త సీఎస్ విషయంలో తీసుకునే నిర్ణయం పైన కొద్ది రోజులుగా అధికార వర్గాల్లో చర్చ సాగుతోంది.ఇక, ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం శాంత కుమారిని ఎంసీహెచ్ఆర్డీ వైస్ ఛైర్మన్ గా నియమించాలని నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు సిద్ధమయ్యాయి. ఈ నెల 30న పదవీ విరమణ తరువాత శాంత కుమారి ఈ బాధ్యతలు స్వీకరించనున్నారు. తొలుత శాంత కుమారికి సమాచార హక్కు చట్టం ప్రధాన కమీషనర్ గా బాధ్య తలు ఇస్తారని భావించారు. అయితే, ప్రస్తుతం సీఎంఓలో ఉన్న ఒక అధికారికి ఈ పదవి ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీంతో, శాంతు కుమారికి తీసుకున్నారు.

## యాదద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో అగ్నిప్రమాదం నిలిచిన విద్యుదుత్పత్తి, జరిగిందిదేనా



**నల్గొండ జిల్లా :**తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లా దామరచర్ల లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. నేడు తెల్లవారుజామున ఒంటిగంట సమయంలో చోటు చేసుకున్న ఈ అగ్నిప్రమాదంలో పవర్ ప్లాంట్ లోని మొదటి యూనిట్లో మంటలు చెలరేగాయి. మొదటి యూనిట్ లోని బాయిలర్ నుండి ఆయిల్ లీక్ కావడంతో మంటలు చెలరేగాయని సమాచారం.
యాదాద్రి పవర్ ప్లాంట్ లో అగ్నిప్రమాదంఇక ఇదే సమయంలో దిగువన వెల్డింగ్ పనులు కొనసాగుతున్న క్రమంలో లీకైన ఆయిల్ కారణంగా మంటలు ఒక్కసారిగా ఎగసి పడ్డాయని సమాచారం. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో అగ్నిప్రమాదం చోటు చేసుకున్న సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన రంగ ప్రవేశం చేసి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేశారు. ఈ అగ్ని ప్రమాద ఘటనలో కొన్ని కేబుల్స్ కాలిపోగా ఎవరికి ఎటువంటి ప్రాణహాని జరగలేదు.థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్ 1 ట్రయల్ రన్ లో అపశ్రుతిఅగ్నిమాపక సిబ్బంది శ్రమించి ఫైనల్ గా మంటలను అదుపులోకి తీసుకు రాగలిగారు. ఈ సంఘటన కారణంగా మొదటి యూనిట్లో 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యూనిట్ 1 ప్రారంభించడానికి అధికారులు ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఇక ఈ దుర్ఘటన పైన దర్యాప్తు చేస్తున్న సీనియర్ పోలీస్ అధికారి పిటిఐకి తెలిపిన వివరాల ప్రకారంఎలాంటి ప్రాణ నష్టం లేదునల్గొండ జిల్లాలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యొక్క యూనిట్ ఒకటిలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుందని తెలిపారు. ఇది తెల్లవారుజామున ఒంటిగంట, ఒకటిన్నర ప్రాంతంలో సంభవించిందని, ఈ ఘటనలో కొన్ని కేబుల్స్ మాత్రమే కాలిపోయాయి అని తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే మంటలను అదుపులోకి తీసుకొచ్చినట్టు వెల్లడించారు. అసలు అగ్ని ప్రమాదానికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ కు ఐదు యూనిట్లు ఉన్నా యి. ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరగాల్సి ఉంది. గత ఏడాది యూనిట్ రెండు పూర్తి కాగా, ఇక ప్లాంట్లో కొనసాగుతున్న మొత్తం పనులు 2025 మధ్య నాటికి పూర్తవుతాయని గతంలోనే ప్రకటించారు. ఇదిలా ఉంటే ఈ ఏడాది ఫిబ్రవరిలో కూడా జరిగింది.

# వేట్లపాలెం లో బెల్ట్ షాప్ పై దాడి



**కాట్రేనికోన :**మండల పరిధిలోని వేట్లపాలెంలో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు బుధవారం సాయంత్రం కాట్రేనికోన ఎస్ఐ అవినాష్ సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో 464 మద్యం సీసాలు 180 ఎం.ఎల్, 108 బీర్ బాటిల్స్ స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వివరించారు

# నడవ పల్లమ్మ తల్లి తీర్థ మహోత్సవాలు



**కాట్రేనికోన:**కాట్రేనికోన మండల పరిధిలోని నడవపల్లిలో ఉన్న శ్రీనడవ పల్లమ్మ తల్లి అమ్మవారి తీర్థ మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అంతకుముందు పది రోజులపాటు జాతరలు నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. కాట్రేనికోన మండలంతో పాటు చుట్టుపక్కల మండలాల నుంచి అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున ఇక్కడకి తరలివస్తుంటారు.

# బసవేశ్వర జయంతి ఉత్సవాల కోసం అనుమతి ఇవ్వాలని పోలీస్ స్టేషన్ కు వినతి



**మంత్రాలయం:** మంత్రాల యం మండల కేంద్రంలో ఈనెల 30వ తేదీ నిర్వహించే బసవేశ్వర జయంతి ఊరేగింపు అనుమతి కోసం మంత్రాలయం వీరశైవ సంఘం నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో వినతి పత్రం సమర్పించడం జరిగింది పాత ఊరిలోనే రామ లింగేశ్వర స్వామి దేవాలయం నుంచి రాఘవేంద్ర కూడలి వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు ఈ ఊరేగింపు కార్యక్రమానికి పోలీస్ శాఖ ప్రత్యేక బందోబస్ ఏర్పాటు చేయాలని కోరారు.

# మేడే కార్యక్రమం జయప్రదం చేయండి

**మండల సిఐటియు కమిటీ.**





**కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు నూకాలమ్మ తల్లి గుడి వద్ద కోటనందూరు సిఐటియు మండల కమిటీ సమావేశం మిరియాల దేవుడమ్మ అధ్యక్షతన జరిగింది కోటనందూరు సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు షేక్ పద్మ, మరియారత్నం మాట్లాడుతూ. మే డే స్ఫూర్తితో కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మిక వర్గ చరిత్రను 1886లో అమెరికాలోని సికాగోలో కార్మిక తిరుగుబాటు మలుపు తిప్పిందని ఎనిమిది గంటల పని విధానం కోసం కార్మికుల ప్రాణాల పణంగా పెట్టి పోరాడారని. ప్రతి కార్మికులు ప్రతి గ్రామంలో కార్మికులు ఉన్న చోట మేడే జెండాని ఎగరేయాలని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర జరిగే.మే డే ప్రదర్శన సభలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. మండల కమిటీ సభ్యులు. లోవ కుమారి వెంకటరమణ సత్యవతి దుర్గ సత్యవతి రాజకుమారి. తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు గ్రామానికి ఉపయోగపడాలి



**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేసే పనులు గ్రా మానికి ఉపయోగపడేవిగా ఉండా లని తాడేపల్లిగూడెంఎంపీడీవో మల్లాది విశ్వనాథ్ సూచిం చారు. తాడేపల్లి గూడెం మండలం కడియద్దలో నిర్వ హిస్తున్న ఉపాధి హామీ పనులను ఆ యన సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు.పనికి వచ్చిన ఉపాధికూలీల హాజరు పట్టిని పరిశీ లించారు.ప్రతి కూలీకి 300 రూపాయలు వచ్చేలా ఉపాధి హామీ పథకంలో అవకాశం అంది స్తున్నామని ఆ కొలతలు పూర్తిచేసేలా పనిచేయాలని కోరారు.సర్పంచ్ యాతం కోటేశ్వరి బోరయ్య,కార్యదర్శి కే శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ కమ్ముల సుధీర్, ఫీల్డ్ అసిస్టెంట్ మురళి పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణి..

**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి ప్రభుత్వం పట్టం..**
**టిడిపి నాయకులు నారాయణరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి.**



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన "ప్రతి ఇంటిలో ప్రతీ ఒక్కరికీ టిడిపి సభ్యత్వం కార్డు"లను అం దించాలని అనే కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్పూర్ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నవరపు నారాయణరెడ్డి, అన్నవరపు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారంనాడు టిడిపి నాయకులకు,కార్యకర్తలకు టిడిపి సభ్యత్వం కార్డులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సంద ర్భంగా వారిరువురూ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం బడుగు బలహీన ప్రజల యొక్క అభ్యున్నతితో కూడిన అభివృద్ధిలో భాగస్వామ్యమై వారి కష్టనష్టాల్లో చేదోలు వాదోడుగా ఉంటూ ప్రతి ఒక్కరికి భీమా కల్పించాలని ముఖ్య ఉద్దేశం గా టిడిపి సభ్యత్వం కార్డులను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి మేలు చేయాలని సహృదయభావంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఈ చక్కటి అవకాశాన్ని కల్పించిన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకి మరియు అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి తాము ఎల్లవేళలా అరుణ పడి ఉంటామని కొనియాడారు.

# దేశానికి పట్టిన భూతం టెర్రరిజం అంటున్న బిజెపి తుని నియోజకవర్గ కన్వీనర్ వెలుగుల....కొవ్వొత్తుల ర్యాలీ

**కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తుని గొల్ల అప్పారావు సెంటర్లో కూటమి నాయకుల ఆధ్వర్యంలో పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మంది అమాయక భారతీయులకు సంతాపం తెలుపుతూ కూటమి నాయకులు ఆద్వర్యంలో ఈరోజు కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమం కి బిజెపి తుని నియోజకవర్గ కన్వీనర్ వెలుగుల గోపాలకృష్ణ , తుని పట్టణ అధ్యక్షుడు కదంబరి రామకృష్ణ, ఆకెళ్ళ శాస్త్రి, అనిరుద్వర్మ, టిడిపి నాయకులు కుసుమంచి శోభారాణి, కుసుమంచి సత్యనారాయణ , మున్సిపల్ చైర్మన్ రూపా దేవి, జనసేన నాయకులు బోనం చినబాబు – ముఖ్య అతిధులుగా హాజరై మృతులకు నివాళులు అర్పించారు ర్యాలీ నిరసనలో బాగంగా మహిళలు యువకులు ఉగ్రవాదుల దాడి ని ఖండించి కొవ్వొత్తులు తో ఉగ్రవాదులు కు పాకిస్తాన్ కి వ్యతిరేకంగా పాకిస్తాన్ డౌన్ డౌన్ – ఉగ్రవాదులు ను అంతం చేయాలని నినాదాలు తో హొరెత్తించారు తుని నియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు ఆకెళ్ళ శాస్త్రి జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాం లో ఉగ్రవాదులు సైనిక దుస్తుల్లో వచ్చి పర్యాటకులు పై ఆటవిక తరహాలో కాల్పులు జరపడం ఏదైతే ఉందో అది పిరికిబంద చర్య అని,ఈ దాడిలో ఒక తల్లి తన




కొడుకును ఒక బార్య తన భర్తను ఒక ఒక భర్త తన భార్య ను కొల్పోయి కుటుంబం శోక సముద్రంలో మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది అని,దేశంలో 140 కోట్ల భారతీయల రక్తం ఉప్పైనై లేచి ఉగ్రవాదం రూపు మాపాలని వారి ఆటవీక దాడులు ఆపేలా ఉగ్రవాదులు ను నిర్మూలన చేయాలని సంఘీభావం తెలుపుతూ నిరసనలు వెల్లువెత్తాయి అని,భారత దేశం సౌమ్యవాద ప్రజా స్వామ్య దేశం అని ఇక్కడ అన్ని మతాలు ఒకే కుటుంబం గా కలిసి మెలిసి జీవనం సాగిస్తున్నారు అని,ఎవరో కొంత మంది జీహాద్ అంటూ మతం పేరు చెప్పుకొని ఇలాంటి దాడులు చేసి



దేశంలో మత ద్వేషాలు పెంచెలా చేయాలి అనుకోవడం కలలో కూడా జరగని పని అని,పెహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని చూస్తూ భారతదేశ పాలనా యంత్రాంగం చేతులు కట్టుకొని కూర్చోదని దానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని ఈ దాడిని ఓ భారతీయ పౌరుడుగా నేను తీవ్రంగా ఖండిస్తున్నామని మున్ముందు ఇలాంటి చర్యలు తలెత్తకుండా దేశ పాలనా యంత్రాంగంతో పాటు త్రివిద దళాలు కఠినమైన చర్యలు తీసు కోవాలని అప్పుడే ఉగ్రవాదుల గుండెల్లో దేశంలో చొరబడి ఇలాం టి దాడులు చేయాలంటే భయం కలుగుతుంది అని మాట్లాడారు.

# ఘనంగా డొక్కా సీతమ్మ వర్ధంతి

**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఆంధ్ర అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మ 116 వ వర్ధంతిని శ్రీ బాల గంగాధర సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ తాడేపల్లిగూడెం వ్యవస్థాపకులు విజయ సారధి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న ఆర్ఎస్ ఎస్ ఆంధ్ర సహ ప్రాంత సంఘ చాలక్ సుంకవల్లి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ భోగి రెడ్డి ఆదిలక్ష్మి డొక్కా సీతమ్మ సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ గారు తూర్పు గోదావరి జిల్లా మండపేటలో సనాతన సాంప్రదాయ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. ఒకరోజు లంకల గన్నవరానికి చెందిన శ్రీ డొక్కా జోగన్న గారు పండిత సభ నిమిత్తం మండపేట విచ్చేసి అక్కడ అ రోజు స్వయంపాకం వండుకోవడానికి సీతమ్మ గారి ఇంటికి రాగా, ఆమె ఆయన్ని



గౌరవించి ఎంతో సేవ చేసారు. ఆమె చేసిన సేవకు మెచ్చిన ఆయన, వారి పెద్దలను ఒప్పించి ఆమెను వివాహం చేసుకున్నారు. అప్పటివరకు సీతమ్మగా మాత్రమే తెలిసిన ఆమె ఆయనను వివాహం చేసుకున్న తరువాత డొక్కా సీతమ్మ గా పేరు మారింది.ఆంధ్ర దేశంలో ఆమె పేరు విననివారు వుండరు. ఆమె నిరతాన్నదాత.ప్రయాణ సౌకర్యాలు లేని ఆరోజుల్లో ఆ దారిన వెళ్ళే వారందరికి కడుపునిండా భోజనం పెట్టి పంపేవారు. బ్రిటీషువారు కూడా ఆమె చేసే సేవల గురించి విని ఆశ్చర్యపోయారు. అటువంటి మహోన్నత వ్యక్తిత్వం గల మహిళ డొక్కా సీతమ్మ అని వారు వివరించారు. కార్యక్రమంలో బురిడీ సతీష్, కిషోర్ కుమార్, చేకూరి బంగార్రాజు, యెగ్గిన శరత్, బడుగు సుధాకర్, రామకృష్ణ, గురజాడ ఆనంద్, రాజేంద్ర కుమార్, గురుమూర్తిగారు, తుమరాడ చిన్న మానవతా సంస్థ సభ్యులు పాల్గొన్నారు. సుమారు 350 మందికి చెక్కర పొంగలి వితరణ చేశారు.

# ప్రభుత్వ పథకాలలో మహిళలకే పెద్దపీట





**ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్**

**పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలలో మహిళలకే అధిక ప్రాధాన్యం ఇస్తుందని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఆర్థిక సహకార సంస్థ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ తరగతులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎనిమిదవ వార్డు ప్రగతి జూని యర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ మహిళల అభ్యున్నతి కోసం ప్రధాన నరేంద్ర మోడీ అందుబాటులోకి తెచ్చిన ప్రతి అవకాశాన్ని మహిళలు ఉపయో గించుకుని వారి కుటుంబాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకు వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కూడా ప్రతి పథకంలోనూ మహిళలకే అధిక ప్రాధాన్య ఇస్తున్నారన్నారు. అందులో భాగంగా మూడు నెలల పాటు ఇస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను సద్విని యోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం 23వ వార్డు ప్రభుత్వ పాఠశాలలోనూ,పెంటపాడు మండల కార్యాలయం లోనూ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమం లో కాశి, పుల్లా బాబి, కసిరెడ్డి మధులత, గుండు మొగుల విష్ణు ప్రియ, పెంటపాడు తాసిల్దార్ సీతారత్నం, జనసే న నాయకులు వెంకటేశ్వరరావు, మైలవరం రాజేంద్ర ప్రసాద్, జిల్లా ఇన్చార్జి పి శ్రావణి, డివిజన్ ఇంచార్జి జి సత్య రమేష్ పాల్గొన్నారు.

# మే 2వ తేదీన ప్రధాని మోదీ పర్యటనను విజయవంతం చేయాలి

**టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో కూటమి నేతలు సమీక్ష సమావేశం**
**పాల్గొన్న మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ**

**మంగళగిరి:**అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోదీ వస్తున్నారని, ఆ పర్యటనను కూటమి నాయకులు విజయవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. జనసమీకరణ, వాహనాల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా భావిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లన్నారు. గతంలో మోదీ పర్యటనలకు మించి విజయవంతం చేయడానికి కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ప్రధాని మోదీ పర్యనకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మే 2న రాజధాని అమరావతిలో లక్ష కోట్ల రూపా యల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారని స్పష్టం చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన అమరావతి రాజధాని అభివృద్ధిని తిరిగి పట్టాలు ఎక్కించేందుకు ప్రధాని మోదీ చేతుల మీదుగా మరోసారి కూటమి ప్రభుత్వం అమరావతి 2.0 కు శ్రీకారం చుట్టిందన్నారు. అమరావతి రాజ ధాని ప్రపంచంలోనే తొలి సోలార్ నగరంగా చరిత్ర సృష్టించ బోతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయని అన్నారు. జగన్ రెడ్డి నిర్వాకం వల్ల 2 లక్షల కోట్ల రూపాయల విలువైన 130 పరిశ్రమలు, ప్రఖ్యాత వ్యాపార, విద్యాసంస్థలు పొరుగు రాష్ట్రాల కు తరలి పోవడంతో లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆరోపించారు. రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆధ్వర్యంలో ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నారన్నారు. ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. దేశమంతా గుర్తించేలా అమరావతి నిర్మాణం జరుగుతుందని చెప్పారు. 175 నియోజకవర్గాలకు ఉద్యోగ కల్పవల్లిగా అమరావతి అభివృద్ధి చెందుతుందన్నారు. అమరావతి నిర్మాణాని కి ప్రపంచబ్యాంకు, ఏడీబీల నుంచి 15 వేల కోట్ల రుణం మంజూరైందని, జర్మనీకి చెందిన డెవలప్మెంట్ బ్యాంకు కేఎఫ్‌డబ్ల్యూ నుంచి రూ.5 వేల కోట్లు, హడ్కో నుంచి 15,400 కోట్లు రుణాలు కల్పించడం హర్షణీయమన్నారు. అమరావతిని రాజధానిగా నిర్మిస్తే కృష్ణా, గుంటూరు జిల్లాలు మాత్రమే అభి వృద్ధి చెందుతాయి. ఇతర రాష్ట్రాల అభివృద్ధి గాడిన పడుతుందని వైసీపీ పెయిడ్ ఆర్టిస్ట్ ల ద్వారా దుష్ప్రచారం చేయించడం సిగ్గుచేటని అరిమిల్లి రాధాకృష్ణ మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఏపీ పద్మశాలీ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎం ఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పంచుమర్తి ప్రసాద్(చిన్న) నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీఅనిత, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభ నేని వెంకట్రావు, జనసేన ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, ప్రధాన కార్యదర్శులు షేక్ రియాజ్, తాళ్ళ అశోక్ యాదవ్, ధారా దాసు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు

## నోషనల్ ఖాతా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

**రైతులందరూ సద్వినియోగం చేసుకోండి**
**తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్.**



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం రెవిన్యూ రికార్డులలో నోషల్ ఖాతా కలిగిన రైతులు వారి అర్హతను బట్టి రెగ్యులర్ ఖాతాగా మార్చుటకు ప్రత్యేక కార్యక్రమం(స్పెషల్ డ్రైవ్) నిర్వహించబడునని ఇందులో భాగంగా నేషనల్ ఖాతా కలిగిన రైతుల యొక్క జాబితా సంబంధిత సచివాలయం లో పొందుపరచడమైనదని.. జాబితాలో ఉన్న రైతులందరూ సదరు భూమి ఏ విధంగా సంక్రమించినది అందుకు తగు పత్రాలను వారి యొక్క రెవెన్యూ అధికారుల ద్వారా దాఖలు చేసుకోవాలని తదుపరి ఆక్షేపణలు లేని నేషనల్ ఖాతాల స్థానంలో రెగ్యులర్ ఖాతా నెంబర్లను నమోదు చేయబడునని ఈ చక్కటి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మర్రిపాడు తహసిల్దారు అనిల్ కుమార్ యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు.

## అదుపుతప్పి గోడను ఢీ కొన్న కారు..

**కారులో ఉన్న ఐదుగురులో ఒకరికి తీవ్ర గాయాలు**
**క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు.**



**మర్రిపాడు/నెల్లూరు బ్యూరో :** మర్రిపాడు మండల పరిధిలోని నందవరం వద్ద నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై నందవరం చెరువు కట్ట వద్ద సోమవారం నాడు ప్రమాదంచోటు చేసుకుంది. నెల్లూరు వైపు నుండి బద్వేల్ వైపుకు వెళ్తున్న ఓ కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న వాటర్ ట్యాంక్ పహారి గోడను ఢీ కొట్టడం జరిగింది.. ఈ ప్రమాదం లో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురి లో ఒకరికి తీవ్రగాయాలు కాగా, కారు ముందు భాగం నుజ్జు నుజ్జు అవ్వడం జరిగింది.సమాచారం అందుకున్న మర్రిపాడుఎస్ఐ కాసుల శ్రీనివాసరావు సిబ్బందితో హుటాహుటి ప్రమాదం జరిగిన సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ప్రమాద సమయంలో వాటర్ ట్యాంక్ ఆనుకొని ఉన్న వాటర్ ప్లాంట్ వద్ద ఎప్పుడు రద్దీగా ఉండే జనం ప్రమాద సమయంలో జనసంచారం లేకపోవడంతో పెనుప్రమాదమే తప్పిందని స్థానికులు తెలిపారు

## ఉచిత అంబులెన్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు.....



**భీమవరం :** ఆపదలో సమయం లో ప్రాణా పాయ స్థితిలో ఉన్నప్పుడు సహకారం అందించడం మానవత్వమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో స్వర్గీయ పిప్పళ్ల అచ్యుతం పద్మావతి వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సౌజన్యం తో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ ను సోమవారం ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. గ్రామస్తులు, పిప్పళ్ల కుటుంబ సభ్యులు అందించిన సేవలు అద్వితీయమని అన్నారు. కార్యక్రమంలో వబిలిశెట్టి రామకృష్ణ, సర్పంచ్ శాంతిప్రియ, పిప్పళ్ల రామకృష్ణ, రావుల సురేష్, జనసేన మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ, కోల్లేపర శ్రీను, పిప్పళ్ల రామకృష్ణ, పిప్పళ్ల శ్రీరామ్, రావూరి దానయ్య నాయుడు, మత్స్యపురి గ్రామస్థుల, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బసవేశ్వర జయంతి ఉత్సవాలు ఊరేగింపు అనుమతి కోసం వినతి



**మంత్రాలయం:** మంత్రా లయం పట్టణ కేంద్రంలో ఈనెల 30న నిర్వహించే బసవేశ్వర జయంతి ఊరేగింపు అనుమతి కోసం, మంత్రా లయం వీరశైవ సంఘం, జంగ మహేశ్వర సంగం నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణకి వినతి పత్రం సమర్పించారు. పాత ఊరిలోని రామలింగేశ్వర స్వామి దేవాలయం నుంచి రాఘవేంద్ర కూడలి వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నారని,ఈ ఊరేగింపు కార్యక్రమానికి పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం ట్రస్ట్ బోర్డు నెంబర్ సుజాత శంకర్, ఎల్లా లింగయ్య మహాబలేశ్వరప్ప, బండి మల్లికార్జున, మూలింటి చంద్రశేఖర్ గౌడ్, నగరూరు మల్లికార్జున, ఓం నమశ్శివాయ, తదితరులు పాల్గొన్నారు

## బాల త్రిపుర సుందరి అమ్మవారికి 111 గ్రాముల వెండి అందజేత....



**భీమవరం :** భీమవరం మెంటేవారి తోటలోని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి పీఠానికి దాతలు 111 గ్రాముల వెండిని విరాళాలు అందించారు. సోమవారం పట్టణానికి చెందిన చినమిల్లి శ్రీనివాస్, భాగ్యలక్ష్మి దంపతులు 100 గ్రాముల వెండి, బోల్లా దుర్గారావు, ఉమా దంపతులు 11 గ్రాముల వెండిని విరాళంగా ఆలయ ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి దాతలకు అమ్మవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు. అమ్మవారి వెండి పీఠానికి దాతలు ముందుకు వచ్చిన విరాళాలు అందిస్తున్నారని వారికి ఆలయ కమిటీ తరుపున కృతజ్ఞతలు తెలుతున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

## "విద్యార్థుల అభిరుచులకు ఆకాంక్షలకు అనుగుణంగా ఎ ఎన్ యు లో ప్రవేశాలకు అవకాశం"

**ప్రైవేటు వర్సిటీలకు సైతం ఆదర్శం గా ఎ ఎన్ యు నిలుస్తోంది**
**సమాజంలోని అన్ని వర్గాలకూ విద్య అందేలా వర్సిటీ చర్యలు చేపడుతోంది**
**ప్రతీ పేద మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని కోర్సుల ఫీజులు**
**సమాజ అవసరాలకు తగినట్లుగా వర్సిటీలో పలు వినూత్న కోర్సులు**
**అన్నింటా అగ్రగామిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం**
**మౌలిక సదుపాయాల కల్పనలో వర్సిటీ ముందంజ**
**విద్య ఉపాధి అవకాశాలలో సముచిత స్థానం**
**విలువలతో కూడిన విద్య, ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన**
**విద్యార్థినీ విద్యార్థులు వర్సిటీని వినియోగించుకోవాలి**
**- ఆచార్య పి బ్రహ్మజీ,వర్సిటీ ప్రవేశాల విభాగం సంచాలకులు**





**మంగళగిరి:** విద్యార్థుల అభిరుచులకు ఆకాంక్షలకు అనుగుణంగా ఎ ఎన్ యు లో ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నామని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ప్రవేశాల విభాగం సంచాలకులు ఆచార్య పి బ్రహ్మజీ ప్రకటించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులకు విద్యను అందించడం, మహోన్నత విద్యా ప్రమాణాలతో విద్యా బోధన అందించడంలో ప్రైవేటు వర్సిటీలకు సైతం ఆదర్శం గా నిలిస్తోందని ఆయన పేర్కొన్నారు.నేటి వర్తమాన కాలంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులకు విశిష్టమైన సేవలను అందిస్తూ అన్నింటా అగ్రగామిగా నిలుస్తోందని విశదీకరించారు . సోమవారం గుంటూరు లోని "గుంటూరు ప్రభుత్వ వో మెన్స్ కళాశాల" లో ఎ ఎన్ యు లోని పీజీ కోర్సు ల పై అవగాహన సదస్సును ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాలలో వర్సిటీ ముందంజలో ఉందని విద్యార్థులకు కావాల్సిన అన్ని వసతులు ఉన్నాయని పేర్కొన్నారు.విద్య ఉపాధి అవకాశాలలో సముచిత స్థానం లో వర్సిటీ ఉందని ఆయన తెలిపారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో అధ్యాపకులు విలువలతో కూడిన విద్య, ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నారని వర్సిటీ అందిస్తున్న కోర్సులను ,విద్యా అవకాశాలను విద్యార్థినీ విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.ప్రతీ పేద ,మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని కోర్సుల ఫీజులు ఉన్నాయని ఆయన విద్యార్థులకు తెలిపారు.సమాజ అవసరాలకు తగినట్లుగా వర్సిటీలో పలు వినూత్న కోర్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యార్థుల ఆసక్తి మేరకు పలు డిప్లమో కోర్సులను,సర్టిఫికెట్ కోర్సులను విశ్వవిద్యాలయం అందిస్తోందని ఆయన వివరించారు. విద్యార్థులకు మంచి సదుపాయాలు,ఆరోగ్యకర రీతిలో కూడిన వసతి గృహాలు, వ్యాయామ శాలలు, పుస్తక పఠన శాలలు ఆహ్లాదకర రీతిలో ఉన్నాయని క్షుణ్ణంగా విశదీకరించారు.డిగ్రీ అనంతరం విద్యార్థినులు వర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆచార్య తులసీదాసు వర్సిటీ ప్రగతిని సోదాహరణం గా వివరించారు. ఆచార్య తులసీదాసు మాట్లాడుతూ వర్సిటీలో విద్యార్థుల భవిష్యత్తుకు తీసుకుంటున్న ప్రాణాళికలను వివరించారు.ఈ ఆ అగహనా సదస్సులో గుంటూరు ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక





**పల్నాడు జిల్లా:** పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపిఎస్ ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 73 ఫిర్యాదులు అందాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. నరసరావుపేట పెద్ద చెరువు లో నివాసం ఉంటున్న నడికుడి పాపారావు అను అతని సోదరుడు ప్రశాంత్ కుమార్ బీటెక్ పూర్తి చేసినట్లు, ఆ సమయంలో నరసరావుపేటకు చెందిన తుపాకుల హనుమంతరావు తో పరిచయం ఏర్పడినట్లు, హనుమంత రావు ప్రశాంత్ కుమార్ ను విదేశాలకు పంపిస్తాను అని అరండల్ పేట లోని ఇంగ్లీషు స్ప్రింగ్స్, స్టడీ ఇన్ ఐర్లాండ్ వద్దకు రమ్మని చెప్పి 15 లక్షల రూపాయలు దఫలవారీగా కట్టించుకొని, ఇప్పటికీ రెండు సంవత్సరాలు కాలం గడిచినను ఫిర్యాదు తమ్ముడు అయిన ప్రశాంత్ కుమార్ ను విదేశాల కు పంపించలేదని కట్టిన డబ్బులు ఇవ్వమని అడిగితే ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో, డబ్బులు అడిగితే నీ ప్రాణాలు తీస్తానని బెదిరిస్తున్నందుకుగాను తనకు న్యాయం చేయవలసిందిగా ఎస్పీ ని కలిసి ఫిర్యాది అయిన నడికుడి పాపారావు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన కోట సంధ్యారాణి అను ఆమెకు ప్రభుత్వం హాస్పిటల్ నందు స్టాఫ్ నర్స్ ఉద్యోగం ఇప్పిస్తానని విజయవాడకు చెందిన రెడ్డి గౌతమ్ మరియు పెద్దపులి శ్రీనివాసరెడ్డి వారిద్దరూ కలిసి 3,00,000/- లు ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా చెల్లించినట్లు, ఉద్యోగం గురించి అడగగా ఎటువంటి సమాధానం చెప్పకుండా దాటవేస్తు ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు గాను ఫిర్యాదు తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.దాచేపల్లి మండలం భట్రుపాలెం గ్రామానికి చెందిన బాణావతి దివ్యభారతి అనే ఆమెకు 4 సం, క్రితం ప్రేమ వివాహం చేసుకున్నట్లు, ఫిర్యాదు భర్త గుంటూరు కోర్టు నందు అటెండర్ గా పనిచేయుచున్నట్లు, వివాహం జరిగినప్పటి నుండి ఫిర్యాదు భర్త, అత్తమామలు, ఫిర్యాది పై దాడి చేస్తూ, దూషిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.చిలకలూరిపేటవడ్డెరపాలెంకు చెందిన అన్నపురెడ్డి సత్యవతి ఇంటి వద్ద నివాసం ఉంటున్న పల్లెపు లక్ష్మీ దుర్గ అని ఆమె మహిళ గుంటూరు జిల్లా కోర్టు నందు జడ్జి వద్ద పనిచేస్తున్నట్లు పరిచయం చేసుకుని, గుంటూరు జిల్లా కోర్టు నందు బెంచ్ గుమస్తా ఉద్యోగం ఖాళీగా ఉందని జడ్జి సిఫారసులతో ఉచితంగానే ఉద్యోగం పొందవచ్చు అని, అందుకు మీరు జడ్జి కి ఆర్థిక ఇబ్బందుల వలన సతమతమవు తున్నామని అందువలన ఉద్యోగం ఇప్పించవలసిందిగా ప్రార్థిస్తూ ఉత్తరం రాస్తే సరిపోతుంది అని నమ్మించి, ఫిర్యాదు చేత ఆ ఉద్యోగానికి దరఖాస్తు చేయించి ఆ లెటర్ మీద ఫిర్యాదు సంతకం తీసుకున్నట్లు, ఇంకొన్ని రోజులు గడిచాక నీ ఉద్యోగం జడ్జి ఒప్పుకోలేదు అని రెండు లక్షల రూపాయలు ఇస్తే గాని ఉద్యోగం రాదని చెప్పగా ఫిర్యాది తన తల్లిదండ్రులకు మరియు తన భర్తకు తెలియకుండా బంగారం బ్యాంకు నందు తనఖా పెట్టి 2,00,000/- రూపాయలు ఇచ్చినట్లు, ఆ విధంగా మరో రెండు దఫాలలో 2,60,000/- రూపాయలు ఇచ్చినట్లు, తరువాత ఫిర్యాదుకి వల్లెపు లక్ష్మీ దుర్గ మీద అనుమానం వచ్చి విచారించ గా ఆ పేరు గలవారు ఎవరు కూడా అక్కడ ఉద్యోగస్తులు లేరని తెలిసి మోసపోయాను అని ఫిర్యాది బాధపడుతూ ఉండగా అది గమనించిన తన భర్త అడుగగా జరిగిన విషయం తెలుపగా సదరు విషయమై ఈ రోజు ఎస్పీని కలవడం జరిగింది. రెంటచింతల మండలం పసర్లపాడు గ్రామానికి చెందిన పమ్మి. వెంకటరెడ్డి అను అతనికి రుద్రవరం గ్రామస్తుడు అయిన అన్నపురెడ్డి.అంజిరెడ్డి 100 ఎకరాల మొక్కజొన్న పంట వేస్తానని ఐదు లక్షల రూపాయలు తీసుకున్నట్లు, పంట వేయించకుండా ఇబ్బంది పెడుతున్నందుకు గాను డబ్బులు ఇవ్వమని అడిగినందుకు అసభ్యకరంగా మాట్లాడుతూ నీకు దిక్కున చోట చెప్పుకో అని బెదిరిస్తునందుకు గాను ఫిర్యాది తనకు న్యాయం చేయవలసిందిగాఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడమైనది. నరసరావుపేట ఇక్కుర్తి గ్రామానికి చెందిన కడియాల వెంకటేశ్వరరావు కు ఒక కుమార్తెలు ఒక కుమారుడు సంతానం కాక వారి వివాహంలో జరిపించి ఆస్తులను ఇద్దరికీ సమానంగా పంచినట్లు, ఐతే ఫిర్యాది తన కుమార్తె ఇంట్లో నివాసం ఉంటున్నట్లు ఏప్రిల్.25.వ తేదీన ఫిర్యాదు కుమారుడు ఆయన శాంతి రాజు మరియు అతని భార్య ఫిర్యాది ఇంట్లోకి వచ్చి ఫిర్యాదుని మరియు ఫిర్యాదు భార్యను దుర్భాషలాడుతూ ఇంటి నుండి గెంటి వేసి తాళం వేసి ఇబ్బందులకు గురి చేసినట్లు,కావున ఫిర్యాదు ఆస్తికోసం మరియు అప్పు చేసి అయినా డబ్బులు లేకపోతే ఫిర్యాదుని మరియు ఫిర్యాదు నిత్యం పోతాను భయభ్రాంతులకు విచ్చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న ఫిర్యాదు కుమారుడైన కడియాల శాంతి రాజు మీద చట్టపరంగా తగిన న్యాయం చేయవలసిందిగా ఎస్పీని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్‌సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి భోజనసదుపాయంఏర్పాటు చేసినారు

## నాటికలపై ప్రజలకు ఆసక్తి తగ్గలేదు.. లోపమే తప్పు....





**త్వరలో నంది పురస్కారాలు.. నాటకాలను నిర్వహిస్తాం....**
**ఆధునిక నాటకం కొత్త పుంతలు తొక్కుతుంది ..**
**రాష్ట్ర మంత్రి దుర్గేష్, ఎమ్మెల్యేలు అంజిబాబు, రామకృష్ణ రెడ్డి.....**
**రంగస్థల నటులు బాలాజీ నాయక్ కు మైనంపాటి శ్రీరంగ నాయకులు ఆత్మీయ చైతన్య పురస్కారం,సత్యనారాయణకు రాయప్రోలు చైతన్య పురస్కారం, కార్డియాలజిస్ట్ డా కృష్ణంరాజుకు ఆత్మీయ చైతన్య పురస్కారం....**

**భీమవరం :** భీమవరం డిఎన్నార్ కళాశాల గన్నాబత్తుల క్రీడా మైదానంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న చైతన్య భారతి 18వ జాతీయస్థాయి నాటికల పోటీలు ఆదివారంతో ముగిసాయి. రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు), అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, ప్రభుత్వ మాజీ విప్ రుద్రరాజు పద్మరాజు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.రాష్ట్ర మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నాటకాలపై ప్రేక్షకుల నుంచి ఆదరణ తగలేదని, ఎక్కడో లోపమే తప్పిందని, ఆధునిక నాటకం కొత్త పుంతలు తొక్కుతుందన్నారు. గత 5 ఏళ్లలో కళాకారులకు ఎటువంటి పురస్కారాలు లేవని, కళా వ్యవస్థను నాశనం చేశారని అన్నారు. కళాకారులు గొంతు ఎత్తాలని, నంది పురస్కారాలను నంది నాటకాలను నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రంలో సాంస్కృతిక రంగాన్ని అభివృద్ధి చేస్తామని, కళాకారులకు పూర్తి సహకారం అందిస్తామని, కళాకారుడు కోరుకునేది గౌరవం మాత్రమేనని అన్నారు. నేషనల్ స్కూల్ డ్రామాను రాజమండ్రిలో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరడం జరిగిందన్నారు. బాల చంద్రుని పాత్ర భీమవరంలో ప్రదర్శించానని, రెండేళ్లపాటు భీమవరంలోనే చదువుకున్నా నని అన్నారు.ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ నాటికలపైన సినీ రంగంపై ప్రజలకు ఆసక్తి తగ్గిపోయిందని, నాటక రంగం మరుగున పడిపోయిందని అన్నారు. నాటక రంగానికి ప్రభుత్వ రంగ సహకారం అందడంలో ఎటువంటి సందేశంలో లేదన్నారు. సమాజంలో మార్పులను తీసుకొచ్చావి కూడా నాటికలేనని, సమస్యలను వేలు ఎత్తి చూపేవి కూడా నాటికలేనని అన్నారు. కళా రంగాన్ని నిలబెట్టడానికి గత 17 ఏళ్లు నాటిక పోటీలను నిర్వహించడం అభినందనీ యమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.ఎమ్మెల్యే రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ నాటకాలకు ప్రేక్షకుల ఆదరణ సంఖ్య తగ్గిందని, కళాకారులకు తప్పనిసరిగా నిరుత్సాహం కలిగిస్తుందని అన్నారు. సౌకర్యాలు కల్పించిన నాటకాలు చూసేందుకు ప్రేక్షకులు రావడం లేదని, దీనికి పరిష్కారం కూడా చూపలేక పోతున్నామన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట: 28 ఏప్రిల్ :**వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో గోపాల్ రెడ్డితో కలిసి గోపాల్ నాయక్ ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ: రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మద్దతు ధరతోపాటు కింటాకు 500 బోనస్ కూడా అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీఈఓ చిట్టే రవి, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరే సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండలం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ,గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జొన్నతుల మహేందర్ రెడ్డి,మండల నాయకులు బొంత శ్రీనివాస్, చెవ్వ వెంకన్న, ఈర్య నాయక్, ముదురు కోళ్ల సాంబయ్య, పాలకవర్గ సిబ్బంది శ్రీనివాస్, సలీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్లు రిటైర్మెంట్ ఆత్మీయ వీడ్కోల సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో పి. సత్యనారాయణ

**సూపర్వైజర్లతో కలిసి అంగన్వాడి టీచర్లు వల్మాల,హేమలతాలను ఘనంగా సన్మానించి సత్కరించిన ఎంపీడీవో సత్యనారాయణ**



**సిర్పూర్ టౌన్: ఏప్రిల్ 28,**
– కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సెక్టార్ సూపర్వైజర్లు పద్మ కరుణ రెడ్డి,హసీనా శంక రమ్మ,సుధా,ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడి టీచర్లు మామిడిపల్లి వన్మాల, హేమలత, ఆయా రత్నమ్మ పదవి విరమణ ఆత్మీయ వీడ్కోల సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిర్పూర్ (టి) ఎంపీడీవో,పి. సత్యనా రాయణ అంగన్వాడి టీచర్లు మామిడిపెల్లి వన్మాల, మొతర్కర్ హేమలతలను అంగన్వాడి సూపర్వైజర్ లతో కలిసి స్వీట్లు తినిపించి శాలువా లతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం సిర్పూర్(టి) ఎంపీడీవో పి సత్యనారాయణ మాట్లా డుతూ!పదవి విర మణ అనేది సహజమని, అన్నారు. వీరు ఇప్పటి వరకు చేసిన సేవని కొని యాడుతూ ప్రశంసించారు, గత 61 సంవత్సరాలు చిల్డ్రన్ డిపార్ట్మెంట్లో అంగ న్వాడీ టీచర్లుగా,చలిచాల ని వేతనంతో నిస్వార్థం గా, జవాబుదారీతనంతో అంగన్వాడి పిల్లలకు,తల్లి దండ్రులకు,యుక్త వయసు బాలికలకు,గర్భిణీ స్త్రీలకు, అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు చేసి విధులు నిర్వహించారని అన్నారు.అదే అదిరిగా ప్రతి ఒక్క ప్రభుత్వ అధి కారి జవాబుదారీతనంతో నిస్వార్థంగా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలని అన్నారు. చిన్న స్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి ప్రభుత్వ అధికారులు, ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజలకు సేవలు చేసి జవాబుదారి తనంతో విధులు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సిర్పూర్(టి) ఎంపీడీఓ పి. సత్యనారాయణ,అంగ న్వాడి సూపర్వైజర్లు పద్మ, కరుణరెడ్డి,హసీనా,శంకరమ్మ, సుధా,మండల అంగ న్వాడీ టీచర్లు,ఆయలు వెలుగు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## సూర్యచంద్రుల కలయిక ఈ రాశుల దశ, దిశను మారుస్తోంది



జ్యోతిష్య శాస్త్రం ప్రకారం నవగ్రహాలకు అధిపతి సూర్యభగవానుడు. సూర్యుడు నిరంతరం తన రాశిని మారుస్తుంటాడు. ప్రతి 30 రోజులకు ఒకసారి రాశి సంచారం చేస్తుం టాడు. ఈనెల 27న సూర్యుడు మేషరాశిలో ఉండగా, చంద్రుడు కూడా అదే రాశిలోకి ప్రవేశించాడు. చాలాకాలం తర్వాత సూర్య, చంద్రుల కలయిక జరిగింది. ఇటువంటి అరుదైన పరిణామం కొన్ని రాశులకు మంచి ఆరోగ్యాన్ని కల్పించి ఆర్థికంగా మంచి స్థితికి తీసుకువస్తుంది. ఏయే రాశులకు సూర్యచంద్రుల కలయిక కలిసివస్తుందనే విషయాన్ని తెలుసుకుందాం. అందులో మీ రాశి ఉందో? లేదో? చూసుకోండి.మేషరాశిజిడబ్బుకు సంబంధించిన సమస్యలన్నీ తొలగిపోతాయి. ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడతారు. వ్యాపారస్తులకు చాలా మేలు కలుగుతుంది. ఆదాయం పెరిగి కొత్త వ్యాపారాల కోసం ఆలోచిస్తుంటారు. మానసికంగా ప్రశాంతంగా ఉంటారు. ఉద్యోగస్థులకు కూడా ఈ సమయం కలిసివస్తుంది. వేతనం పెరగడంతోపాటు పదోన్నతులుంటాయి. కోరుకున్నచోటకు ఉద్యోగంపై వెళ్లాలంటే మాత్రం శివాలయంలో నవగ్రహాలకు ప్రదక్షిణ చేయడంతోపాటు కొంచెం అధికంగా కష్టపడాలి.సమాజంలో మంచి హోదా లభించడంతోపాటు కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి. వ్యాపారస్తులకు కొత్త ప్రాజెక్టులు వస్తాయి. వీటివల్ల ఆర్థిక లాభాలున్నాయి. మానసిక సమస్యలవల్ల ఇబ్బందులు పడుతున్నవారికి వాటి నుంచి విముక్తి కలుగుతుంది. ప్రత్యర్థులపై విజయాలను అందుకుంటారు.కన్యా రాశివివిధ రకాల సమస్యలతో బాధపడుతున్నవారు వాటి నుంచి విముక్తి పొందుతారు. వ్యాపారస్తులకు భారీ ఒప్పందాలు కుదురుతాయి. వాటివల్ల ఆర్థిక లాభం కలుగుతుంది. పెళ్లి కానివారికి పెళ్లి కుదురుతుంది. విద్యార్థులకు కలిసివస్తుంది.

# గ్రామపంచాయతీ ఎదుట,నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆందోళన

**సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రంఅందజేత..**
**ఆదివాసీ గిరిజన మహిళలు**
**ఇందిరమ్మ పథకలా ఇందిరమ్మ కమిటీకార్యకర్తల పథకమా**
**రచ్చ కేక్కుతున్నఇందిరమ్మ ఇండ్ల లొల్లి**
**ఇండ్లు మంజూరు చేయాలనీ ఆదివాసీ గిరిజన మహిళలు**



**బెజ్జూర్:ఏప్రిల్ 28 :**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలకేంద్ర పరిధిలోని ఉట్స్ సారంగపల్లి (సలుగుపల్లి )ఆదివాసీ గిరిజన మహిళలు నిరుపేదలకుఇండ్లు మంజూరి చేయాలనీ,నిన్న జీపీ ఎదుటఆందోళన చేసిన సంగతి అధికారులకు తెలిసిందే.. 2వ రోజు జీపీ ముందు ఆందోళన చేసిన అధికారులు సమస్యను పరిస్కారం చేయకుండా జ రి లంచేసారు, గరీబ్బోళ్లకు ఇండ్లు ఇవ్వాలని,ఇందిరమ్మ కమిటీ అర్హులుగా ప్రకటించిన జాబితాను అనర్హులుగా గుర్తించి,కమిటీ ని రద్దు చేయాలనీ,ఇంటింటి సర్వే సరిగా చేయలేదని, గ్రామ సభలో అందరి పేర్లు చదివి విన్నవించగా మా పేర్లు లేవని, రి సర్వే చేయాలనీ, విధులలో నిర్లక్షం వహించిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని, వికలాంగులకు, వితంతువులకు, అనాదాలకు, ముందుఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఆదివారం జీపీ ఎదుట ధర్నా చేసిన విషయం తెలిసిందే, ఈ రోజు 2వ రోజు అధికారులు న్యాయం చేస్తారని ఒప్పందం మేరకు ఆందోళన కార్యక్రమం చేపట్టిన అధికారుల స్పందన లేదని, కార్యదర్శి వచ్చి కమిటీ, పై అధికారుల నిర్ణయమే తుది నిర్ణయం అని, నేను స్వయంగా సర్వే చేస్తే కచ్చితంగా నా దృష్టిలో పరిశీలించగా దాదాపు 20ఉన్నాయని నిరుపేదలకు న్యాయం చేయాలన్న నాకు అధికారం లేదని, కమిటీ వాళ్ళు ఇచ్చిన జాబితా స్పెషల్ ఆఫీసర్ పరిశీలిస్తారని ఇండ్లు ఎంపిక ఇచ్చే బాధ్యత లేదని పొంతనలేని సమాధానం చ్చినందుకు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అనంతరం ఎంపీడీఓ కు కార్యదర్శి చరవాణి ద్వారా ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడినారు నా ఆరోగ్యం బాగులేదని తెలుపగా అగ్రహించిన మహిళలు సమస్యలు పరిస్కారం చేయడం మీ వాళ్ళ కాదు రాజకీయ నాయకులకు పత్తాసు పలుకుతున్నందున జీపీ ముందు ఆందోళనచేస్తున్న మహిళలు పరిస్కారం చేయాలనీ కాగజ్ నగర్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి డిటి గణేష్ కు వినతి పత్రం అందజేశారు. వెంటనే అధికారిసానుకూలంగా స్పందించారు,విచారణకై ఎంపీడీఓ కు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ కమిటీని రద్దు చేస్తూ,, వారు ఎంపిక చేసిన అర్హులజాబితా, పై స్పెషల్ అధికారి సంతకం కూడా లేదని రద్దు చేయాలనీ, విధులు సక్రమంగా నిర్వహించని కార్యదర్శి పై చర్యలు చేపట్టి నిరుపేదలకు న్యాయం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలోఆత్రం స్వాతి, అనసూర్య, అమృత, లక్ష్మి, మదునక్క, సత్తాక్కా, సుశీల, జానకి, పద్మ, కళావతి, సువర్ణ యశోద, రెస్మా, రోజా శ్యామల, సుంద్రాబాయ్, తారబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా చూడాలి**
**మల్ రెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణలో**
**సినీనటుడు ఆర్.నారాయణమూర్తి, వక్తలు**



**నారాయణపేట:28 ఏప్రిల్ :**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలని సినీ నటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణమూర్తి, సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాగర్, భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డిలు పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం మల్ రెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా నాడు బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి, తాను రచించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా ఎనలేని కృషి చేశారని కొనియాడారు. హాలో అంబేద్కర్ చూపిన మార్గంలో యువతరం పయనించి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా కళాకారులు ఆటాపాట చేపట్టారు. జై భీమ్ నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. అనంతరం వక్తలు ప్రజలకు అభివాదం చేశారు. అంతకుముందు వక్తలను సభా నిర్వాహకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్.నారాయణమూర్తి పాటలు పాడుతూ ప్రజలను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటప్ప, చంద్రప్ప, ఓయూ విద్యార్థి శరత్, అధిక సంఖ్యలో గ్రామస్థులు, కవులు, కళాకారులు, భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లు రిటైర్మెంట్ ఆత్మీయ వీడ్కోల సభ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వానుల్లా ఖాన్, సోషల్ వర్కర్ ఇలియాజ్ అహ్మద్**
**అంగన్వాడి టీచర్లు వల్మాల,హేమలతకు ఘనంగా సన్మానం**





**సిర్పూర్ టౌన్: ఏప్రిల్ 28,**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సెక్టార్ సూపర్వైజర్లు పద్మ కరుణ రెడ్డి,హసీనా శంక రమ్మ,సుధా ఆధ్వర్యంలో జరిగిన అంగన్వాడి టీచర్లు మామిడిపల్లి వన్మాల, హేమలత,ఆయా రత్నమ్మ పదవి విరమణ ఆత్మీయ వీడ్కోల సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిర్పూర్ (టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్,సోషల్ వర్కర్ సామాజిక సేవకు లు ఇలియాజ్ అహ్మద్. అంగన్వాడిటీచర్లు వన్మాల హేమలతలను అంగన్వాడి సూపర్వైజర్ లతో కలిసి శాలువా లతో ఘనంగా సన్మానించిన అనంతరం సిర్పూర్(టి)ప్రెస్ అధ్యక్షు లు రిజ్వాన్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ..పదవి విర మణ అనేది సహజమని అన్నారు. వీరు ఇప్పటి వరకు చేసిన సేవని కొని యాడుతూ ప్రశంసించారు. గత 61 సంవత్సరాలు చిల్డ్రన్ డిపార్ట్మెంట్లో అంగ న్వాడీ టీచర్లుగా,చాలిచాల ని వేతనంతో నిస్వార్థంగా, అంగన్వాడి పిల్లలకు,తల్లి దండ్రులకు,యుక్త వయసు బాలికలకు,గర్భిణీ స్త్రీలకు, అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలు చేసి విధులు నిర్వహించారని అన్నారు.అదే విధంగా ప్రభుత్వంలో ఉన్న 33 శాఖలలో కూడా చిన్న స్థాయి ఉద్యోగి నుండి పై స్థాయి ప్రభుత్వ అధికా రులు,ప్రజలకు అందు బాటులో ఉండి ప్రజలకు సేవలు చేసి జవాబుదారి తనంతో విధులు నిర్వహిం చాలని అన్నారు.ఈ కార్య క్రమంలో సిర్పూర్ (టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్, సామాజిక సేవకులు(సోషల్ వర్కర్) ఇలియాజ్అహ్మద్,ఎంపీడీవో సత్యనా రాయణ, అంగ న్వాడి సూపర్వైజర్లు పద్మ, కరుణరెడ్డి, హసీనా,శంకరమ్మ, సుధా,మండల అంగ న్వాడీ టీచర్లు,ఆయలు వెలుగు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.


## మీ దేశ బడ్జెట్ మొత్తం మా సైనిక బడ్జెట్ తో సమానం కాదు ఓవైసీ



**హైదరాబాద్:ఏప్రిల్ 28, :**జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాద దాడి తర్వాత దాయాది దేశం పాకిస్తాన్ పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా మండిపడ్డారు.పాకిస్తాన్ సర్కార్, దాని నిఘా సంస్థ ఐ ఎస్ ఐ యొక్క అక్రమ సంతానమే ఉగ్రవా ద సంస్థ లష్కరే తోయిబా అని ఆరోపించారు. పాక్ ను ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ గ్రే లిస్ట్లో ఉంచేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఇక, భారత్ పై అణు బాంబులు వేస్తామని హెచ్చరించిన పాక్ మంత్రిపై ఒవైసీ విరుచ ుకుపడ్డారు. గుర్తుంచుకోండి, కేవలం అరగంట వెనుకబడి లేరు, భారతదేశం కంటే అర్ధ శతాబ్దం వెనుకబడి ఉన్నారు అని ఎద్దేవా చేశారు.మీ దేశ బడ్జెట్ మా సైనిక బడ్జెట్కు కూడా సమానం కాదని అన్నారు. హిందు– ముస్లింల మధ్య ఘర్షణలు సృష్టించడానికే పాకిస్తాన్, ఐఎస్ఐ, లష్కరే తోయిబా ప్రయ త్నిస్తున్నాయని ఆరోపించారు.కాగా, భారత్ లో రక్తం ప్రవహిస్తుంది, అని పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ పీపీపీ, చైర్మన్ బిలావల్ భుట్టో–జర్దారీ చేసిన రెచ్చగొట్టే వ్యాఖ్యలపై కూడా ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా మండిపడ్డారు.ముందు మీ తల్లిని ఉగ్రవాదులు చంపారు.. ఆ విషయం తెలుసుకుని మాటా్లడుతూ.. చిన్న పిల్లల్లాగా మాట్లాడ కూడదని సూచించారు. పాకిస్తాన్ పై మేము ఎలాంటి కుట్రలు చేయడం లేదు.. కానీ, వారు ఏదైనా చేస్తే, ప్రతిస్పందనకు సిద్ధంగా ఉండాలి అని హెచ్చరించారు.రక్తం ప్రవహిస్తే, అది మన వైపు కంటే వారి వైపు ఎక్కువగా ప్రవహించే ఛాన్స్ ఉందని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.

# గ్రహ దోషాలు, శని ప్రభావం తగ్గాలంటే

హిందూ సంప్రదాయంలో వివిధ రకాల చెట్లకు, కలపలకు విశేష ప్రాధాన్యత ఉంది. వాటిలో కరుంగళి చెట్టు కలప ఒకటి. ఈ కలపతో తయారుచేసే కరుంగళి మాలకు ఆధ్యాత్మిక, జ్యోతిష్య, ఆరోగ్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని భక్తులు బలంగా విశ్వసిస్తారు. సినీ, రాజకీయ, వ్యాపార వేత్తలు ఈ కరుంగళి మాల ధరిస్తున్నారు. అస్సలు ఈ కరుంగళి మాల అంటే ఏమిటి? దాని ప్రాముఖ్యత ఏమిటి? అది ఎలా పనిచేస్తుంది? అనే విషయాలను మనం ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..కరుంగళి అంటే ఏమిటి?కరుంగళి అనేది ఒక రకమైన గట్టి, నల్లటి కలప. దీనిని సంస్కృతంలో 'ఖదిరా' అని, ఆంగ్లంలో 'బ్లాక్ కటేచు' లేదా 'కాచు ట్రీ' అని పిలుస్తారు. ఈ చెట్టు సాధారణ ప్రాంతాలలో పెరుగుతుంది. దీని కలప చాలా దృఢంగా, మన్నికగా ఉంటుంది. పురాతన కాలం నుంచీ ఈ కలపను యజ్ఞ యాగాదులలో, దేవతా విగ్రహాల తయారీలో, ఆయుర్వేద వైద్యంలో ఉపయోగిస్తున్నారు. ఈ కలపలో సహజంగానే సానుకూల శక్తిని ఆకర్షించే గుణం ఉందని నమ్మకం.కరుంగళి చెట్టు కలపతో గింజల ఆకారంలో పూసలను తయారుచేసి, వాటిని దారంతో గుచ్చి కరుంగళి మాల తయారుచేస్తారు. ఈ మాలను ధరించడం వల్ల లేదా జపమాలగా ఉపయోగించడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని చెబుతారు:ఆధ్యాత్మిక శక్తి వృద్ధి: కరుంగళి మాల ధ్యానం, జపం చేసేవారికి ఏకాగ్రతను పెంచడంలో సహాయపడుతుంది. మంత్రోచ్ఛారణ చేసేటప్పుడు వెలువడే శక్తిని ఈ మాల గ్రహించి, నిల్వ ఉంచి, ఆ శక్తి ప్రసారాన్ని పెంచుతుందని నమ్ముతారు. దీనివల్ల ఆధ్యాత్మిక సాధనలో పురోగతి లభిస్తుంది.దృష్ట శక్తుల నుండి రక్షణ: కరుంగళి కలపకు దుష్ట శక్తులు, భూత, ప్రేత పిశాచాలు, దృష్టి దోషాలు, నకారాత్మక ప్రభావాల నుండి బలంగా విశ్వసిస్తారు.





న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జింఖానా మూవీ 3 రోజుల తెలుగు కలెక్షన్లు.. టాలీవుడ్ సినిమాలకు పెద్ద ఝలక్

ప్రేమలు ఫేమ్ నస్లేన్ ప్రధాన పాత్రలో నటించిన మలయాళ మూవీజింఖానా ఇప్పుడు తెలుగులో రచ్చ చేస్తుంది. ఈ మూవీ ఇప్పటికే మలయాళంలో విడుదలై అక్కడ పెద్ద హిట్ అయ్యింది. ఈ నేపథ్యంలో దీన్ని ఈ శుక్రవారం(ఏప్రిల్ 25న) తెలుగులో విడుదల చేశారు. ఇక్కడ పాజిటివ్ టాక్‌తో వెళ్తుంది. డీసెంట్ కలెక్షన్లని నమోదు చేయడం విశేషం. జింఖానా మూవీ తెలుగు మూడు రోజుల కలెక్షన్లు ఈ మూవీ మూడు రోజుల్లోనే 3.71కోట్లు వసూలు చేసింది. తెలుగులో ఈ మూవీకి ఈ స్థాయి కలెక్షన్లు రావడం గొప్ప విషయమనే చెప్పాలి. థియేటర్ల వద్ద దీనికి మంచి స్పందన లభిస్తుంది. ముమ్ముందుకు కూడా అదే జోరు కనిపించేలా ఉందని టీమ్ చెబుతుంది. అయితే ఈ మూవీ తెలుగు చిత్రాలకు పెద్ద షాకే ఇస్తుంది. వాటిని దాటి దీనికి కలెక్షన్లు రావడం విశేషం. ఈ శుక్రవారం విడుదలైన




చిత్రాల్లో ప్రియదర్శి సారంగపాణి జాతకం సంపూర్ణేష్ బాబు సోదర వంటి చిత్రాలున్నాయి. అలాగే చిన్నా చితకా చాలా మూవీస్ విడుదలయ్యాయి. వాటిలో ప్రియదర్శి సారంగపాణి జాతకం కామెడీ చిత్రంగా అలరిస్తుంది. మంచి కలెక్షన్లతోనే రన్ అవుతుంది. అయినప్పటికీ దీనికి జింఖానా మూవీ పోటీ ఇచ్చేలా కనిపిస్తుంది. 12వ తరగతిలో ఫెయిల్.. స్పోర్ట్స్ కోటాలో డిగ్రీ అడ్మిషన్‌నస్లేన్‌తోపాటు లక్ మన్ అవరన్, గణపతి ఎస్ పొడువల్, సందీప్ ప్రదీప్, అనఘు రవి వంటి వారు నటించిన జింఖానా మూవీకి ఖలీద్ రెహమాన్ దర్శకత్వం వహించారు. అలప్పుజాకి చెందిన ఆకతాయి కుర్రాళ్లలో ఒకరు తప్ప అంతా 12వ తరగతిలో ఫెయిల్ అవుతారు. డిగ్రీ చదవలేరు. దీంతో స్పోర్ట్స్ కోటాలో అడ్మిషన్ పొందేందుకు ప్రయత్నిస్తారు. అందుకు బాక్సింగ్ ఆటని ఎంచుకుంటారు. మరి అందులో ఎలా రాణించారనేది ఈ మూవీ కథ. ఆద్యంతం ఫన్నీగా ఈ మూవీని తెరకెక్కించారు. సెకండాఫ్‌లో కామెడీ వర్కౌట్ అయ్యింది. అదే ఆడియెన్స్ ని అలరిస్తుంది.

# బాక్సాఫీస్ వద్ద సూర్య నాని అదే రోజు రెట్రో హిట్ 3 తో పాటు రిలీజ్ అవుతున్న చిత్రాలు ఇవే

మే 1న థియేటర్లలో విడుదలయ్యే తమిళ సినిమాలు: ఏప్రిల్ నెల తమిళ సినిమాకి విజయవంతమైన నెలగా నిలిచింది. ఏప్రిల్‌లో అజిత్ నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ, సుందర్ సి. దర్శకత్వం వహించిన గ్యాంగ్‌స్టర్స్ వంటి రెండు విజయవంతమైన చిత్రాలు విడుదలై, బాక్సాఫీస్ వద్ద సందడి చేశాయి. ఈ నేపథ్యంలో, మే నెల ఆరంభం అట్టహాసంగా ప్రారంభం కానుంది. మే 1 ప్రభుత్వ సెలవుదినం కావడంతో, ఆ రోజు అనేక కొత్త చిత్రాలు విడుదల కానున్నాయి. ఈ సంకలనంలో ఏ సినిమాలు విడుదలవుతున్నాయో చూద్దాం.




సూర్య నటించిన రెట్రో సినిమా మే 1న విడుదల కానుంది. ఈ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో సూర్యకి జోడిగా పూజా హెగ్డే నటించింది. జోజు జార్జ్, జయరాం, ప్రకాష్ రాజ్, నాజర్, సింగంపులి వంటి పెద్ద తారాగణం నటించింది. ఈ చిత్రాన్ని సూర్య - జ్యోతికల 2 ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించింది. ఈ చిత్రానికి సంగీతం సంతోష్ నారాయణన్. ఇది సూర్యకి కంబ్యాక్ చిత్రంగా నిలుస్తుందని భావిస్తున్నారు.టూరిస్ట్ ఫ్యామిలీరెట్రో చిత్రానికి పోటీగా తమిళంలో విడుదలవుతున్న మరో చిత్రం టూరిస్ట్ ఫ్యామిలీ. ఈ చిత్రం కూడా మే 1న విడుదల కానుంది. ఈ చిత్రానికి నూతన దర్శకుడు అభిషణ్ జీవింద్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో శశికుమార్, సిమ్రన్ భార్యాభర్తలుగా నటించారు. యోగిబాబు, ఎం.ఎస్.భాస్కర్, రమేష్ తిలక్ కీలక పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి సంగీతం షాన్ రోల్డాన్.హిట్ 3మే 1న మరో పాన్ ఇండియా చిత్రం విడుదల కానుంది. ఆ చిత్రం పేరు హిట్ 3. ఈ చిత్రానికి శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో నేచురల్ స్టార్ నాని హీరోగా నటించారు. ఆయనకు జోడిగా కేజీఎఫ్ హీరోయిన్ శ్రీనిధి శెట్టి నటించింది. ఈ చిత్రంలో నటుడు కార్తి కూడా అతిథి పాత్రలో నటించారు. ఈ చిత్రం మే 1న తమిళం, తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కానుంది.అజిత్ సినిమాలు రీరిలీజ్ మే 1న నటుడు అజిత్ కుమార్ పుట్టినరోజు కావడంతో, ఆ రోజు అజిత్ నటించిన రెండు సినిమాలు రీ రిలీజ్ కానున్నాయి. 2014లో శిరుత్తై శివ దర్శకత్వంలో అజిత్ నటించిన వీరం చిత్రం ఒకటి. ఈ చిత్రంలో అజిత్‌కి జోడిగా తమన్నా నటించింది.

అదేవిధంగా, 2007లో విష్ణువర్ధన్ దర్శకత్వంలో అజిత్ నటించి బ్లాక్‌బస్టర్ హిట్ అయిన బిల్లా చిత్రం కూడా మే 1న పునఃవిడుదల కానుంది.


# సింగిల్ ట్రైలర్ రివ్యూ శ్రీవిష్ణు కామెడీ టైమింగ్ అదిరింది పావురాలు కుర్రు కుర్రు అని ఎందుకు అంటాయంటే

శ్రీవిష్ణు ప్రస్తుతం నిర్మాతలకు మినిమమ్ గ్యారెంటీ హీరోగా మారారు. శ్రీవిష్ణు కామెడీ జోనర్ లో వైవిధ్యమైన కథలు ఎంచుకుంటూ రాణిస్తున్నారు. ట్రెండీగా అనిపించే కాన్సెప్ట్ లతో శ్రీవిష్ణు ఫన్ మాయాజాలం సృష్టిస్తున్నాడు. శ్రీవిష్ణు చివరగా సామజవరగమన, స్వాగ్, ఓం భీం బుష్ లాంటి చిత్రాల్లో నటించాడు. సామజవరగమన సూపర్ హిట్ అయింది. స్వాగ్, ఓం భీం బుష్ పర్వాలేదనిపించాయి. ఈ సమ్మర్ లో నవ్వుల జల్లులు కురిపించేందుకు శ్రీవిష్ణు వచ్చేస్తున్నాడు. శ్రీ విష్ణు నటించిన లేటెస్ట్ మూవీ చసింగిల్ చిత్రం మే 9న గ్రాండ్ రిలీజ్ కి రెడీ అవుతోంది. కార్తీక్ రాజు దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. కేతిక శర్మ, ఇవన హీరోయిన్లుగా నటించారు. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటించారు. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ రిలీజ్ అయింది.



ట్రైలర్ చూస్తుంటే సినిమా మొత్తం కామెడీతో పొట్ట చెక్కలు కావడం ఖాయం అనిపిస్తోంది. ట్రైలర్ అదిరిపోయింది అనే చెప్పాలి. ట్రైలర్ లో శ్రీవిష్ణు, వెన్నెల కిషోర్ కామెడీ టైమింగ్ హైలైట్ గా నిలిచాయి. యువతకి నచ్చే కామెడీ పంచ్ డైలాగులు ట్రైలర్ లో బాగా పేలాయి. ఇద్దరు అమ్మాయిలతో ప్రేమ వ్యవహారం నడిపి ఆ తర్వాత చిక్కుల్లో పడ్డ కుర్రాడి కథలా చసింగిల్ చిత్రం అనిపిస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం చిత్రంలో హైలైట్ అయిన బుల్లిరాజు కూడా చసింగిల్ చిత్రంలో ఉన్నాడు. ట్రైలర్ లో కొన్ని సెకన్లు కనిపించాడు. ఈ చిత్రంలో కేతిక శర్మ పేరు పూర్వ. ఒక జ్యోతిష్యుడిని కలిశాను నాకు కాబోయే భార్య పేరు %ూ% తో స్టార్ట్ అవుతుంది అని చెప్పాడు అని శ్రీవిష్ణు కేతికతో అంటాడు. వెంటనే ఆమె తన పనిమనిషిని.. పార్వతి 2 కాఫీ తీసుకురా అని పిలవడం నవ్వులు పూయించే విధంగా ఉంది. ఒక మనిషి ఎంత రిచ్ అయినా హచ్ అనే తుమ్ముతాడు.. రిచ్ అని తుమ్మడు అంటూ వెన్నెల కిషోర్ చెప్పే డైలాగ్ కి పగలబడి నవ్వడం ఖాయం. పావురాలు కుర్రు కుర్రు అని ఎందుకు అంటాయో తెలుసా రా.. ఓ మగాడు ఆడదాన్ని ప్రేమించినప్పుడు ఆడి బతుకు మంచు కురిసి పోతుందని కుర్రు కుర్రు అని అంటాయి రా అంటూ శ్రీవిష్ణు చెప్పే కామెడీ డైలాగ్ నెక్స్ట్ లెవల్ లో ఉంది. ఓవరాల్ గా శ్రీవిష్ణు చసింగిల్ ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. యువతని ఆకర్షించే అంశాలు మెండుగా ఉన్నాయి.

# కొత్తగా వచ్చే లేడీ సింగర్లపై మ్యూజిక్ డైరెక్టర్ల వేధింపులు.. నిజాలు ఒప్పుకున్న కీరవాణి



సింగర్ ప్రవస్తి పాడుతా తీయగా షోపై చేసిన కామెంట్లు చిత్ర పరిశ్రమలో వివాదాస్పదమయ్యాయి. మ్యూజిక్ రంగంలో ఏం జరుగుతుందనే చర్చ మొదలైంది. నెటిజన్లు విభిన్నంగా స్పందించారు. కొందరు ఆమెని విమర్శించారు.మరికొందరు పాజిటివ్‌గా రియాక్ట్ అయ్యారు. సింగర్ సునీతపై బాగా ట్రోలింగ్ జరిగింది. కీరవాణిపై కూడా కొందరు విమర్శలు చేశారు. ఇదంతా పెద్ద ఇష్యూ అయ్యింది. దీన్నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారు. మరిచిపోతున్నారు. కానీ దాని తాలుకూ చర్చ అడపాదడపా నడుస్తూనే ఉంది. ఈ సందర్భంగా ఆస్కార్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి మ్యూజిక్ రంగంలో క్యాస్టింగ్ కౌచ్‌పై స్పందించారు. అన్ని రంగంలో ఉన్నట్టుగానే సినిమా రంగంలోనూ అది ఉందని, లేదని తాను చెప్పడం లేదన్నారు.సినిమా వాళ్లకి పేరుంటుంది, గ్లామరస్‌గా మెరుస్తుంటారు. ఈ రంగంలో జరిగిన తప్పులు బయటకు వచ్చినట్టుగా మిగిలిన రంగాల్లో జరిగే తప్పులు బయటకు రావు. క్యాస్టింగ్ కౌచ్ అనేది సమాజంలో ఉన్న చాలా రుగ్మతల్లో ఒక రుగ్మత ఇది కూడా. అది ఇండస్ట్రీలో కూడా ఉంది. దాన్ని ప్రత్యేకంగా చూడక్కర్లేదు.అయితే కొన్ని సినిమాల్లో మ్యూజిక్ డైరెక్టర్లు సింగర్ల విషయంలో ఇలా చేసిన సన్నివేశాలు పెట్టడం వల్ల ఇలాంటి టాక్ ఇంకా ఎక్కువగా వినిపిస్తుందన్నారు కీరవాణి. దొరికితే దొంగ, దొరక్కపోతే దొర అని అన్నారు. అయితే కేవలం దొరికితే దొంగ అనేదే కాదు, అలాంటి తప్పు చేయాలన్న ఆలోచన వచ్చినా కూడా అతను దొంగనే.

కానీ ఆ విషయాలు బయటకు రావు, నిజం చెప్పాలంటే అది కూడా తప్పే అని తెలిపారు కీరవాణి. ఈ లెక్కలు తీస్తే దేశంలో ఇలాంటి చెడు ఆలోచనలు లేని వాళ్లు ఒక పది మంది కూడా ఉంటారా? అని ప్రశ్నించారు. అన్ని రంగాల్లో ఉన్నట్టుగానే మ్యూజిక్ రంగంలోనూ ఉందనే విషయాన్ని ఆయన చెప్పకనే చెప్పేశారు. ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే షోలో వెల్లడించారు.. ఆర్ఆర్ఆర్ సినిమాతో నాటు నాటు పాటకిగానూ చంద్రబోస్‌తో కలిసి ఆస్కార్ అవార్డుని అందుకున్నారు కీరవాణి. ఇండియన్ సినిమాకి మొదటిసారి ఆస్కార్‌ని తీసుకొచ్చారు. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఆర్ఆర్ఆర్ఎన్టీఆర్, రామ్ చరణ్ హీరోలుగా నటించిన విషయం తెలిసిందే.

ఈ చిత్రం పెద్ద విజయం సాధించింది.

## తమన్నా ప్రైవేట్ పార్ట్స్‌పై అతను షాకింగ్ కామెంట్స్.. "ఏం లేదు లోపల అంత డొల్ల" అంటూ



హీరోయిన్ తమన్నా అందం రోజు రోజుకు పెరుగుతుందా అంటే అవుననే సమాధానం వస్తోంది. ఇటీవల ఫుల్ గ్లామర్ ట్రీట్‌తో ఈ పాల బుగ్గల సుందరి అదరగొడుతోంది. ఆమె తెలుగు సినిమాల్లో కనిపించి చాలాకాలం అయినప్పటికి తెలుగు స్టార్ హీరోయిన్స్ లిస్ట్‌లో తమన్నా పేరు ఇప్పటికి టాప్‌లోనే ఉంటోంది. తమన్నా క్రేజ్ ఏమాత్రం చెక్కు చెదరలేదు. ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు కావస్తోన్న తమన్నాలో ఎటువంటి మార్పు లేదు.తమిళ, తెలుగు, హిందీ భాషల్లో నటించిన తమన్నా ఫుల్ పాపులారిటీని సంపాదించుకుంది. ముఖ్యంగా తమన్నా తెలుగు సినిమాల ద్వారానే బాగా ఫేమస్ అయింది. తెలుగు స్టార్ హీరోల అందరితోనూ నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తమన్నా ప్రస్తుతం సినిమాల కన్నా వెబ్ సరీస్‌ల్లోనే ఎక్కువుగా నటిస్తోంది. తన తోటి హీరోయిన్లు కాజల్, నయనతార, రకుల్, సమంత వంటి వారంతా పెళ్లి చేసుకోగా, తమన్నా మాత్రం ఇంకా సినిమాల్లో నటిస్తునే ఉంది.ఆ మధ్య తమన్నాకు ఆఫర్లు తగ్గినప్పటికీ తిరిగి పుంజుకుని వరుస సినిమాల్లో నటిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ సినిమాలతో పాటు, వెబ్ సిరీస్‌ల్లో నటిస్తూ బిజీగా హీరోయిన్‌గా మారిపోయింది. తమన్నా ఇటీవల కొన్ని ఐటం సాంగ్స్ చేసింది. జైలర్, స్త్రీ2 వంటి సినిమాల్లో ఐటెమ్ సాంగ్స్‌లో తన డ్యాన్స్, ఫిజిక్‌తో కుర్రకారుకు చెమటలు పట్టించింది.తాజాగా రైడ్-2 సినిమాలో మరో ఐటమ్ సాంగ్‌తో అమ్మడు మెరిసింది. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగన్ హీరోగా నటిస్తున్నాడు. ఇటీవల ఈ సినిమాలోని ఐటం సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేశారు. ఈ సాంగ్‌లో తమన్నా తనదైనశైలిలో అందాలను ఆరబోసింది.

## నితిన్ సినిమాలో ఒకప్పుడు సైడ్ క్యారెక్టర్.. కట్ చేస్తే 100 కోట్ల హీరోగా ఎంట్రీ.. నితిన్ మాత్రం అక్కడే



బండ్లు ఓడలు కావడం, ఓడలు బండ్లు కావడం అంటే ఇదేనేమో. కెరీర్ స్టార్టింగ్‌లో నితిన్ వరుస హిట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. జయం, దిల్ వంటి హిట్లతో అప్పుడున్న హీరో లకు గట్టి పోటీనిచ్చారు. అయితే ఆ తర్వాత వరుస ఫ్లాపులతో సతమతం అయ్యాడు నితిన్. పదేళ్ల తర్వాత ఇష్క్ సినిమాతో కమ్ బ్యాక్ ఇచ్చాడు. టాప్ దర్శకులతో సినిమాలు చేసినప్పటికి సక్సెస్ కాలేకపోయిన హీరో ఎవరైనా ఉన్నారంటే అతి కచ్చితంగా నితిన్. కెరీర్ ప్రారంభం నుంచి టాప్ దర్శకులతో సినిమాలు చేశారాయన. తన మొదటి సినిమా జయం. ఆ సినిమాకు దర్శకుడు తేజ. అప్పట్లో ఆయన టాప్ దర్శకుడే.ఆ తర్వాత దర్శకేంద్రుడు రాఘవేంద్రరావుతో అల్లరి బుల్లోడు, ఎన్టీఆర్‌కు ఆది వంటి సూపర్ హిట్ అందించిన దర్శకుడుతో నితిన్ దిల్ సినిమా చేశాడు. దర్శకధీరుడు రాజమౌళితో సై, కృష్ణవంశీ దర్శకత్వంలో శ్రీ ఆంజనేయం, పూరీ జగన్నాధ్‌తో హార్ట్ ఎటాక్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో అఆ. ఇలా తెలుగు ఇండస్ట్రీలో టాప్ దర్శకులతో సినిమాలు చేసినప్పటికి నితిన్ కెరీర్ ముందుకు సాగడం లేదు.నితిన్ కెరీర్ ఒడిదుడుకుల్లో ఉందనే చెప్పాలి. ఒక హిట్ పడితే నాలుగు ఫ్లాపులు అన్నట్టుగా సాగుతోంది నితిన్ కెరీర్.జయం సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నితిన్ తొలి సినిమాతోనే సూపర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆ వెంటనే దిల్ సినిమాతో ఇండస్ట్రీని షేక్ చేశాడు. ఆ తరువాత నుంచి నితిన్ కెరీర్ గాడి తప్పింది. నాలుగు సినిమాలకు ఓ హిట్టు అన్న చందంగా మారింది. భీష్మ తర్వాత నితిన్ నటించిన రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌లుగా నిలిచాయి. నితిన్ చివరి సినిమా ఎక్స్ ట్రా ఆర్డినరీ మ్యాన్. అసలు ఈ సినిమా ఎప్పుడు వచ్చిందో కూడా తెలియని పరిస్థితి.అయితే నితిన్ సినిమాలో చిన్న క్యారెక్టర్‌లో నటించిన నటుడు మాత్రం ఇప్పుడు స్టార్ హీరోగా మారాడు.

## అవకాశం కోసం వెళ్తే..బట్టలిప్పి అవి చూపించమన్నాడు.. దర్శకుడిపై హీరోయిన్ షాకింగ్ కామెంట్స్



బాలీవుడ్ దర్శకుడు సాజిద్ ఖాన్‌పై బుల్లితెర నటి నవీనా బోలే సంచలన ఆరోపణలు చేశారు. 2004-05 సమయంలో ఒక ప్రాజెక్ట్ కోసం తనను పిలిచిన సాజిద్ ఖాన్ అసభ్యంగా ప్రవర్తించాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అప్పటికే పేరున్న దర్శకుడి నుంచి పిలుపు రావడంతో సంతోషంగా వెళ్లిన నవీనాకు అక్కడ ఎదురైన అనుభవం షాక్‌కు గురిచేసింది.

ప్రాజెక్ట్ గురించి మాట్లాడాలని పిలిచి, తన దుస్తులు తీసేసి పక్కన కూర్చోమని సాజిద్ ఖాన్ ఆదేశించాడని నవీనా బోలే తెలిపారు. దుస్తులు లేకుండా నా బాడీ ఎంత కంఫర్టబుల్‌గా ఉంటుందో చూడాలని అతను కోరాడు.దీంతో సాజిద్ ఖాన్ నిజ స్వరూపం ,మహిళల పట్ల అతని ప్రవర్తన ఎలా ఉంటుందో ఆమెకు అప్పుడే అర్థమైంది. ఈ సంఘటనతో తీవ్రంగా కలత చెందిన నవీనా వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోయి, అతని ఫోన్ నెంబర్‌ను బ్లాక్ చేసింది.తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఈ చేదు అనుభవాన్ని పంచుకున్న నవీనా, ఇండస్ట్రీలో పైకి కనిపించేంత మంచివారు కాదని కొందరు దర్శకులు ప్రవర్తిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోందని అన్నారు. ఎన్నో ఆశలతో ఇండస్ట్రీకి వచ్చే అమ్మాయిలు ఇలాంటి వారి వల్ల భయపడిపోతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.నవీనా బోలే చేసిన ఈ ఆరోపణలు బాలీవుడ్ ఇండస్ట్రీలో కలకలం రేపుతున్నాయి. గతంలో కూడా సాజిద్ ఖాన్‌పై పలువురు నటీమణులు లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈసారి నవీనా ధైర్యంగా తన అనుభవాన్ని బయటపెట్టడంతో ఈ విషయం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సాజిద్ ఖాన్ ఈ ఆరోపణలపై ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

## పబ్‌లో బీర్ తాగుతూ అడ్డంగా దొరికిపోయిన తెలుగు హీరోయిన్



సెలబ్రిటీలకు పబ్ కల్చర్ అనేది కామన్. అందులోనూ సినిమా స్టార్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సినిమా ఇండస్ట్రీలో చాలామంది నటీ, నటులకు డ్రగ్స్ అలవాటు ఉందనే విషయం పలు మార్లు రుజువైంది. ఇటీవల హీరోయిన్లు సైతం తాము మందు కొడతామని బహిరంగంగానే వెల్లడిస్తున్నారు. తాము డ్రింక్ చేస్తామని ఎటువంటి మొహమాటం లేకుండా చెప్పేస్తున్నారు.తాజాగా ఓ నటి కూతురు బీర్ గ్లాస్‌తో దర్శనం ఇచ్చింది.సురేఖ వాణి... పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు. ఇటీవల కాలంలో బాగా పాపులర్ అయిన సెలబ్రిటీల్లో నటి సురేఖ వాణి కూడా ఒకరు. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సినిమాల్లో నటించి సురేఖ వాణి మంచి గుర్తింపు తెచ్చుకున్నామె. అక్కగా, వదినగా, తల్లిగా తన నటనతో సురేఖ వాణి ప్రేక్షకులను అలరిస్తున్నారు. సురేఖ వాణి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారు. సినిమా విశేషాలతో పాటు, వ్యక్తిగత విషయాలను కూడా సురేఖ వాణి తన సోషల్ మీడియాలో షేర్ చేస్తోంది.కూతురు సుప్రితతో కలిసి సురేఖ వాణి చేసే హంగామా అంతా ఇంతా కాదు. అందం విషయంలో కూతురుతో పోటీ పడుతుందంటే ఆమె గ్లామర్‌ను ఏరకంగా మెయిన్‌టైన్ చేస్తుందో అర్థం చేసుకోవచ్చు. కూతురు సుప్రిత కూడా సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్‌ను సొంతం చేసుకుంది. తన హాట్ హాట్ ఫొటోలతో కుర్రకారు మతిపోగొడుతుంటుంది. కూతురు సుప్రిత కెరీర్‌ను సెట్ చేయడానికి సురేఖ వాణి గట్టిగానే కష్టపడుతుంది.

సుప్రిత ఓ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. బిగ్ బాస్ రన్నర్ అమర్ దీప్‌తో కలిసి ఓ సినిమా చేస్తుండగా, ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861